# అన్నమాచార్య అధ్యాత్మ సంకీర్తనల్లో తాత్త్విక గేయాలు - ఒక పరిశీలన

## A Critical Study of Philosophical Musical Compositions of Annamacharya


పరిశోధన

దేశిల్లు పద్మావతి, ఎం.ఎ.,

పర్యవేక్షణ

డా॥ పొన్నా లీలావతమ్మ
ఎం.ఎ.,పిహెచ్.డి.



1992 సంవత్సరంలో ఎం.ఫిల్., పట్టాకోసం
తెలుగు విశ్వవిద్యాలయానికి సమర్పించిన
లఘు సిద్ధాంత వ్యాసం

సాహిత్యపీఠం,
బొమ్మూరు,
రాజమండ్రి ప్రాంగణం.

# హామీ పత్రము

అన్నమాచార్యుని ఆధ్యాత్మ సంకీర్తనల్లో తాత్త్విక గేయాలు పరిశీలన అనే లఘు సిద్ధాంత వ్యాసాన్ని నేనే స్వయంగా వ్రాశానని, దీన్ని ఏ యితర పట్టం కోసం గాని, డిప్లమా కోసం గాని మరే యితర బిరుదు కోసం గాని యింతకు ముందు ఏ విశ్వ విద్యాలయానికీ, ఏ యితర సంస్థలకీ సమర్పించలేదని యిందుమూలంగా తెలియజేస్తున్నాను.

డి. పద్మావతి. ఎం.ఎ. 19/11/92

– డి. పద్మావతి, ఎం.ఎ.

పరిశోధకులు

# ధ్రువీకరణ పత్రము

అన్నమాచార్యుని అధ్యాత్మ సంకీర్తనల్లో తాత్త్విక గేయాలు ఒక పరిశీలన అనే లఘు సిద్ధాంత వ్యాసం నా పర్యవేక్షణలో జరిగిందని, దీన్ని ఏ యితర పట్టం కోసం గాని, డిప్లమా కోసం గాని మరే యితర బిరుదు కోసం గాని యింతకు ముందు ఏ విశ్వ విద్యాలయానికి, ఏ యితర సంస్థలకి సమర్పించబడ లేదని యిందుమూలంగా తెలియ జేస్తున్నాను.

19-

డా॥ పొన్నా లీలావతమ్మ,
ఎం.ఏ., పిహెచ్.డి.,

పర్యవేక్షకులు. Dr. P. [illegible]

Lecturer: Te[illegible]
BOMMURI
EAST GODAVAR[illegible]

## "కృతజ్ఞతాంజలి"

అన్నమాచార్యుని అధ్యాత్మ సంకీర్తనల్లో తాత్త్విక గేయాలు ఒక పరిశీలన అనే అంశంపైన ఎం.ఫిల్. పరిశోధన చేయడానికి నాకు అవకాశాన్ని ఇచ్చిన తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, ఆచార్య డా|| సి. నారాయణ రెడ్డి గారికి,

ఈ పరిశోధన కాలంలో తగిన ఆర్థిక సహాయాన్ని అందించి సహకరించిన తెలుగు విశ్వవిద్యాలయం రిజిష్ట్రార్ ఇన్చార్జి ఆచార్య బి. రామకృష్ణ రెడ్డి గారికి ఇతర అధికారులకు,

ఈ పరిశోధన చేయడానికి అవసరమైన పరిశోధన పద్ధతులను బోధించిన అధ్యాపకులు, సాహిత్య పీఠాధిపతి అయిన డా|| ఆర్వియస్ సుందరం గారికి,

పరిశోధనా కాలంలో తగిన సలహాలు, సూచనలు ఇవడమే కాకుండా సాహిత్య పీఠంలో ప్రవేశించడానికి అవకాశాన్ని కల్పించిన అప్పటి పీఠాధ్యక్షులు ప్రస్తుత భక్తిప్రద కవితా శాఖాధ్యక్షులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మంగారికి,

తగిన సలహాలను ఇస్తూ, పరిశోధన పద్ధతులను బోధించిన ఆచార్య ఆర్. తిరుమల రావు గారికి, అన్నమాచార్య అధ్యయన సంస్థ అధ్యక్షులు ఆచార్య సి. రమణయ్య గారికి,

నా కోరికను మన్నించి ఈ పరిశోధనాంశాన్ని సూచించి పర్యవేక్షక బాధ్యత వహించి తమ దగ్గరున్న అన్నమాచార్య సంకీర్తనల సంపుటాల్నిచ్చి ఎప్పటికప్పుడు సమయోచిత సలహాలనిస్తూ, తమ అత్యవసర పనులన్నింటినీ ప్రక్కన బెట్టి తమ అనారోగ్య పరిస్థితులను కూడా లెక్క చేయకుండా వ్రాసిన సిద్ధాంత ప్రతులలో ప్రతి అక్షరాన్ని గమనించి సరిదిద్దుతూ తమ అమూల్య కాలాన్ని విద్యార్థులమైన మాకోసం వినియోగించి నా సిద్ధాంత వ్యాస సమర్పణకు ఉత్తమ సంస్కృతిని, విశిష్ట వ్యక్తిత్వాన్ని అలవరుచు కోవాలంటూ సుభాషితాలు పలికి మా శ్రేయస్సే తమ శ్రేయస్సుగా భావించి తోడ్పడిన పర్యవేక్షకురాలు డా॥ పొన్నా లీలావతమ్మ గారికి,

ఈ పరిశోధనకు సంబంధించిన గ్రంథ సేకరణలో నాకు సంపూర్ణ సహకారాన్ని అందించిన తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయాధికారులకు, వారి సిబ్బందికి, అడిగిన వెంటనే నాకు తగిన సలహాలను, పుస్తకాలనిచ్చి సహకరించి ప్రోత్సహించిన గౌతమీ గ్రంథాలయం ఉద్యోగి సాహిత్య వేత్త సన్నిధానం నరసింహ శర్మగారికి,

పరిశోధన కాలంలో నాకు అవసరమైన సహాయ సహకారాలను అందించి తోడ్పడిన శ్రీ పి.వి.యస్. సాయిప్రసాద్ గారికి, చిన్ని గారికి, పద్మ, సుశీలకు, జాజి, జమాలకు ఇతర మిత్రులకు,

నా విద్యాభివృద్ధికి ఆదరాభిమానాలతో తమ పరిపూర్ణమైన సహాయ సహకారాలందియిన తల్లిదండ్రులకు, అన్నయ్యలకు ఇంకా ఎందరో మహానుభావులు అందరికీ,

సిద్ధాంత వ్యాస ప్రతిని టైప్ చేసిన శ్రీ మీర్ రాహత్ హుస్సేన్, ప్రిన్సిపాల్, ప్రిన్స్ టైపు ఇన్స్టిట్యూట్, శ్రీకాకుళం వారికి,

నా కృతజ్ఞతా సుమాంజలి

— డి. పద్మావతి.

## :: విషయ సూచిక ::


1. అన్నమాచార్యుని జీవిత చరిత్ర విశేషాలు 1-17

2. తత్త్వం దాని స్వరూప స్వభావాలు: 18-30

2.1| తత్త్వం నిర్వచనం. 19

2.2| తాత్త్విక గేయాల పుట్టుక. 20

2.3| తెలుగు సాహిత్యంలో తాత్త్విక గేయాలు. 20

2.4| తాత్త్విక గేయ లక్షణాలు. 23

2.5| తాత్త్విక గేయాలు - రకాలు: 25

2.5.1| ఆధ్యాత్మిక తత్త్వాలు. 25

2.5.2| యోగ తత్త్వాలు. 26

2.5.3| వైరాగ్య వచనాలు. 27

2.5.4| మార్మిక తత్త్వాలు. 28

2.5.5| కాలజ్ఞాన తత్త్వాలు. 29

2.5.6| సంస్కరణ తత్త్వాలు. 30

3. లోక వ్యవహారంలోని తాత్త్విక గేయాలు. 31-58

4. అన్నమాచార్యుని తాత్త్విక గేయాలు. 59-138

5. ఇతర వాగ్గేయకారుల తాత్విక గేయాలు : 139 - 169

5.1. భద్రాచల రామదాసు. 140

5.2. సారంగపాణి. 149

5.3. త్యాగరాజు. 160

# తొలిపలుకు

# తొలిపలుకు

తెలుగు పదకవితా రచనకు ఆద్యుడైన అన్నమాచార్యులు సంకీర్తనాచార్యుడుగా, పదకవితా పితామహుడుగా, ద్రావిడాగమ సార్వభౌముడుగా కీర్తి పొందాడు. ఈ పరమభక్తుడు గృహస్థ ధర్మాన్ని నిర్వహిస్తూనే ఇహలోక సౌఖ్యాలను తృణీకరించి తన జీవితాన్నంతటినీ తిరుమల వేంకటనాథునికి అంకితం గావించాడు. శ్రీనివాసుని కొనియాడుతూ ముప్ఫై రెండువేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలు రచించాడు. అన్నమాచార్యుని సంకీర్తన రచనలో అల్పాక్షరాలలో అనల్పార్థరచన గోచరిస్తుంది. అన్నమాచార్యుని సంకీర్తనలు పాడినా, విన్నా అమృతానందం కలుగుతుంది. అన్ని వయసుల వారికి అన్ని వర్గాల వారికి వారి వారి మనస్తత్వాలకు అనుగుణంగా విష్ణుతత్వాన్ని, మానవతా ప్రబోధాన్ని అర్థమయ్యేలా అన్నమయ్య సులభశైలిలో అనేక రకాలుగా సంకీర్తనలు రచించాడు. సంస్కృత పండితులను మెప్పించడానికి సంస్కృత భాషలో కూడా సంకీర్తనలు రచించాడు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి నిర్విరామ కృషివల్ల, శ్రద్ధా భక్తుల వల్ల అన్నమయ్య సంకీర్తనలు పరిశోధనల ద్వారా, సభా సమావేశాల ద్వారా, సంగీత కచేరీల ద్వారా, క్యాసెట్ల ద్వారా, రేడియో, టెలివిజన్ల ద్వారా బహుముఖాలుగా నలుదిశలా వ్యాప్తి చెందుతున్నాయి.

అన్నమాచార్యుని సంకీర్తనలపై వివిధ విశ్వవిద్యాలయాలలో, వివిధాంశాలలో అనేక పరిశోధనలు జరిగాయి. అన్నమయ్య సంకీర్తనలకు మొట్టమొదటగా విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యాబోధన, పరిశోధన అవకాశాన్ని కల్పించింది శ్రీ వేంకటేశ్వర విశ్వ

చార్యుల "బాలకృష్ణ సంకీర్తనలు సవిమర్శక పరిశీలన" అన ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసాన్ని 1981లో ఎం.శకుంతలగారు, 'అన్నమాచార్యుల పదకవితలో అలంకారములు పరిశీలన' అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని 1982లో కె. వాణిగారు, అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని 1984లో పొన్నా లీలావతమ్మగారు, 'అన్నమయ్య సంకీర్తనల్లో ఉత్సవ విశేషాలు' అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని 1985లో సి.గోవిందరాజు ఆచార్య కె. సర్వోత్తమరావుగారి పర్య వేక్షణలో వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తమ తమ సిద్ధాంత గ్రంథాలను సమర్పించారు. 'అన్నమాచార్యుని స్త్రీ సంబంధి పాటలు' అనే ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసాన్ని ఎన్.సుగుణ గారు 1984లో ఆచార్య కె. గోపాలకృష్ణారావు గారి పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వ విద్యాలయానికి, 'పదకవితా పితామహుని సంకీర్తనల్లో శృంగారం' అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని జి.రమేశ్‌కుమార్ 1984లో ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు గారి పర్యవేక్షణలో కృష్ణరాయ విశ్వవిద్యాలయానికి, అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు సాహిత్య దృక్పథం' అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని ఎస్.ఎస్. మోహన్‌నాయుడు 1933లో ఆచార్య శంకరాజు గారి పర్యవేక్షణలో మద్రాసు విశ్వవిద్యాలయానికి, 'అన్నమాచార్యుల సంకీర్తనల్లో వర్ణనలు అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని జి.సాయి శివరావు 1985లో ఆచార్య ఎస్. గంగప్పగారి పర్యవేక్షణలో నాగార్జున విశ్వవిద్యాల యానికి, 'అన్నమాచార్యుల కృతుల్లో భాషా విశ్లేషణ' అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని మడసాని మోహన్‌గారు 1986లో ఆచార్య అక్కిరెడ్డి ఉమాకాంతరావుగారి పర్య వేక్షణలో మద్రాసు విశ్వ విద్యాలయానికి సమర్పించారు. 'అన్నమయ్య అధ్యాత్మ సంకీ ర్తనల్లో ఆత్మనివేదన' అనే ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసాన్ని వి. విజయలక్ష్మి దేవిగారు

1988లో పొన్నా లీలావతమ్మగారి పర్యవేక్షణలో తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పీఠానికి సమర్పించారు. 'అన్నమయ్య సంకీర్తనలలో స్త్రీ ధర్మాలు' అనే అంశంపై డా॥ పొన్నా లీలావతమ్మగారు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పీఠంలో ప్రాజెక్టు వర్కు చేశారు. ఇంకా వివిధ విశ్వవిద్యాలయాలలో అన్నమయ్య సంకీర్తనలపై అనేక అంశాలలో పరిశోధనలు జరిగాయి జరుగుతున్నాయి.

భక్తి తన్మయత్వంతో వేలకొలది సంకీర్తనలు రచించి శ్రీవేంకటేశ్వరుని కొలిచిన పరమభక్త శిఖామణి తాళ్ళపాక అన్నమాచార్యులు. ఆయన జీవిత కాలంలో భారతీయ సాహిత్యాకాశమంతా విష్ణుభక్తి గీతాలతో మారు మ్రోగింది. అలాంటి వాగ్గేయకారుడైన అన్నమాచార్యుని సంకీర్తనలపై పరిశోధన చేయాలనిపించింది. నాకు వేంకటేశ్వర స్వామిపై భక్తి, సంగీతం పట్ల ఆసక్తి ఉన్నందువల్ల అన్నమాచార్యుల సంకీర్తనల పట్ల అభిరుచి కలిగింది.

నా కోరికను వ్యక్తం చేయగానే నాకు పర్యవేక్షకురాలిగా నిర్ణయించబడిన డా॥ పొన్నా లీలావతమ్మగారు సహృదయంతో సమ్మతించి అన్నమయ్య తాత్త్విక గేయాలపై ప్రత్యేకించి పరిశీలన చేయడానికి అవకాశముందని సూచించారు. వారి సిద్ధాంత గ్రంథమైన "అన్నమయ్య సంకీర్తనలలో జానపదగేయ ఫణితులు" అనే గ్రంథంలో ఒక భాగంగా అన్నమయ్య తాత్త్విక గేయాలను, లోకవ్యవహారంలోని తాత్త్విక గేయాలను, స్థూలంగా విశ్లేషించి వివరించి చూపారు. నేను అన్నమయ్య తాత్త్విక గేయాలన్నింటిని కుణ్ణంగా పరిశీలించి, సేకరించి విశ్లేషించి, వివరించడం జరిగింది. నా ఈ లఘు సిద్ధాంత వ్యాసాన్ని ఐదు ప్రకరణాలుగా విభజించాను. మొదటి

ప్రకరణం అన్నమాచార్యుని జీవిత చరిత్ర విశేషాలు, రెండవ ప్రకరణం తత్త్వం దాని స్వరూప స్వభావాలు, మూడవ ప్రకరణంలో లోకవ్యవహారంలోని తాత్త్విక గేయాలు, నాల్గవ ప్రకరణంలో అన్నమాచార్యుని తాత్త్విక గేయాలను, ఐదవ ప్రకరణంలో ఇతరవాగ్గేయకారుల తాత్త్విక గేయాలను పరిశీలించి ఈ సిద్ధాంత వ్యాసాన్ని వ్రాయడం జరిగింది.

# మొదటి ప్రకరణం

## అన్నమాచార్యుని జీవితచరిత్ర విశేషాలు

# అన్నమాచార్యుని జీవిత చరిత్ర విశేషాలు

మన ప్రాచీన కవులకు జీవితచరిత్రలు వ్రాసిపెట్టే అభ్యాసం అంతగా లేకున్నా ఉన్న కవి జీవిత గ్రంథాలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. అందుకే మన ప్రాచీన కవుల జీవితాలు ఊహాపోహల్లో ఉండి సత్యదూరమై నిలిచాయి. ఇలాంటి కాల పరిస్థితులలో చిన్నన్న రాసిన అన్నమాచార్యుల జీవిత చరిత్ర ఆధారంగా ఆయన జీవిత చరిత్రను గూర్చి నిర్దుష్టంగా తెలుస్తుంది.

తాళ్ళపాక అన్నమాచార్యులు క్రీ॥శ॥ 1408లో జన్మించి క్రీ॥శ॥ 1503లో పరమపదించినట్లు, రాగిరేకుల మీది వ్రాతల వలన తెలుస్తుంది. అన్నమాచార్యునకు పదహారవ యేటనే వేంకటేశ్వర స్వామి ప్రత్యక్షమై సంకీర్తనల రచనకు ఆదేశించి నట్లు తెలుస్తుంది. ఇంతకు మించి శాసనస్థమై ఉన్న ఆధారాలు అన్నమాచార్యుల జీవితానికి సంబంధించినవి తెలియవు. వీరి పుత్రపౌత్రాదుల ద్వారా కొంత తెలుసు కొనే అవకాశం ఉంది. అన్నమాచార్య చరిత్రను అన్నమాచార్యుల మనుమడైన చిన తిరువెంగళ నాథుడు రచించాడు. ఇతనికి చిన్నన్న అనే పేరు ప్రసిద్ధం. ఇతడు పెద తిరుమలాచార్యునకు నాల్గవ కుమారుడు. చిన్నన్న మహాకవిగా, గాయకుడుగా, సంకీర్తన రచయితగా, భక్తుడుగా, తర్వాతి వారిచే కీర్తింపబడ్డాడు.

ఈ వంశపు కవి కుటుంబానికి మూల పురుషుడు అన్నమాచార్యులు. ఆయన తరువాత కొడుకులు, మనుమళ్ళు కూడా కవులుగా, వాగ్గేయకారులుగా వెలశారు. ఇది అపూర్వం. పండిత పుత్రన్యాయం ఇక్కడ వెలిసిందని చెప్పవచ్చు.

చిన్నన్న స్వయంగా తాతగారి చరిత్రను ద్విపదలో రచించాడు. దగ్గర కాలంలో తన వంశపురుషులను గూర్చి విని ఉండడం చేత ఇతనికి తాతగారి చరిత్ర అసందిగ్ధంగానైనా తెలిసిందని నమ్మవచ్చు. తనవారే తన కథను వ్రాయగలిగిన చరిత్ర ప్రశస్తి కలవాడు, అన్నమయ్య. చిన్నన్న దీనిని కావ్యశైలిలోనే రచించాడు.

"చిన్నన్న ద్విపద కెఱుఁగును
పన్నుగ  పెద తిరుమలయ్య పదమున కెఱుఁగున్
మిన్నంది మొఱసె నరసిం
గన్న కవిత్వంబు పద్యగద్య శ్రేణిన్" (1)

అన్న తెనాలి రామలింగని చాటువే సాక్ష్యం.

## అ వ తా రి క

శ్రీ అలమేలు మంగ, వేంకటేశ్వరుల కృపచే, నరహరి సంకీర్తన నవనిధులిచ్చేయని కీర్తించిన అన్నమాచార్యుని ఉన్నత చరిత్రను తన తండ్రి తిరుమలాచార్యుని గురువును కొలిచి "జలజాత వాసిని చన్నుబాల పుష్టితో నా నేర్పు పరిపాటిగా చెప్పెదను" అని అలమేలు మంగా సమేతుడైన శ్రీ వేంకటేశ్వరుని కొలిచి, ప్రార్థించి రచించాడు.

---

పొత్తపినాడు:

ఎల్లప్పుడు అందమైన అప్పుడే విరిసిన పువ్వులతో విరాజిల్లు తోటలతో, కలువలు నిండిన కొలనులతో, పూపొదలతో బాటసారులకు ఆనందం కలుగజేసే విధంగా, కణుపు కణుపునకు తియ్యని రసాన్నిచ్చే చెఱకు తోటలతోను, మంచి మామిడి చెట్లు, మూడు కాలాలలోను పండు పంట పొలాలతోను, కొబ్బరి, అరటి చెట్లతో సమస్త సంపదలతో నిండిన పొత్తపినాడు అనే ప్రాంతానికి సమీపంలో తాళ్ళపాక గ్రామం ఉండేది.

తాళ్ళపాక:

తాళ్ళపాక గ్రామం మధ్యలో కేశవుడు అనే పేరుతో హరి వెలసి జనులను రక్షిస్తూ ఉంటాడు. అచటి ప్రజలు ఆ స్వామిని నిత్యం సేవిస్తూ ఉంటారు. అఖిల దేవతలకు ఆ గ్రామం ఆటపట్టు. గొప్ప మునులకు నివాసం. హరి అచట నివసిస్తాడని వారి విశ్వాసం. ఆ గ్రామంలో సమస్త వేదాంగ పారంగతులు, తపోధనులు అయిన వారు హరిని సేవిస్తూ, హరి ప్రసాదాన్ని ఆహారంగా తీసుకొంటూ ఉంటారు. ఆ ప్రజలలో చెడు తలపులు అనేవి కలలో కూడా కలగవు.

అన్నమాచార్యుల పూర్వీకులు:

అట్టి మహా మహిమాలుండే తాళ్ళపాక గ్రామంలో ఒక బ్రాహ్మణుడు నందవరీక వంశంలో పుట్టిన భరద్వాజస గోత్రుడు, శివభక్తుడు, ఆశ్వలాయన

పౌత్రుడు అయిన నారాయణునికి విష్ణుభక్తి, తత్పరుడైన విట్ఠలుడు జన్మించాడు. ఇతనికి నారాయణుడు, ఈ నారాయణునికి విట్ఠలుడు, ఇతనికి నారాయణుడు జన్మించారు. ఈ నారాయణునికి నారాయణసూరి అనే పేరుగల కుమారుడు జన్మించాడు.

నారాయణ సూరి:

నారాయణ సూరి సకల విద్యా దురంధరుడు. ఇతనికి లక్కమాంబకు వివాహం జరిగినది. ఎంత కాలానికీ వారికి సంతానం కలగక పోవడం చేత ఏ దేవుని వేడుకోవాలి అని విచారించి తమ కోరికలు తీర్చగలవాడు ఆ వేంకట పతియే అని, ఆ స్వామి సన్నిధికి చేరి భక్తితో గరుడస్తంభానికి నమస్కరించి స్వామిని సంతానం కోసం ప్రార్థించగా ఆ వేంకటేశ్వరుడు తాను ధరించే "బిరుదు గజ్జియలు, వఙ్రపుడి కఠారము" కలలో కనిపించి వారికి ఇచ్చాడు. వారు తమ తపస్సు ఫలించిందని సంతోషించి తాళ్ళపాక చేరుకున్నారు.

అన్నమయ్య జననం:

ఆ వేంకటేశ్వరుని వరం చేత దివ్య తేజస్సుతో బుద్ధిమంతుడు, చక్కని స్వరూపం కలవాడు అయిన బాలుడు ఒక శుభలగ్నంలో మూడు గ్రహాలు ఉచ్చ దశలో ఉండగా, విశాఖనక్షత్రంలో జన్మించాడు. నారాయణసూరి కుమారునకు వేదోక్తంగా జాతక కర్మలు ఆచరించి జాతకం ప్రకారం అన్నమయ్య అని పేరు పెట్టాడు. శ్రీహరి నందకాంశతో జన్మించడం వల్ల అతనిలో సుజ్ఞాన సంపదలు చోటుచేసుకున్నాయి.

అన్నమయ్య బాల్యం - విద్యాభ్యాసం:

శ్రీనివాసునిపై భక్తి కలిగిన అన్నమయ్యకు ఐదు సంవత్సరాలు నిండాయి. ఉపనయ సంస్కారం పొందిన అన్నమయ్యకు శాస్త్రాధ్యయనం ఇంటివద్దనే సాగింది. అన్నమయ్యకు వేంకటేశ్వర స్వామి వరం చేత సమస్త విద్యలు అతని నాలుకపై నాట్యమాడ సాగాయి. ఆ చిన్న వయసులోనే అన్నమయ్య ఆడిన మాట అమృత కావ్యంగా, పాడిన పాట పరమగానంగా సాగుతుండేది. తన కవిత్వానికి, గానానికి వేంకటేశ్వరుడే మూలకారకుడని, ఆ వేంకటేశ్వరుని పైనే సంకీర్తనలు అనేక విధాలుగా రచించాడు.

అన్నమయ్య తిరుమల యాత్ర:

అన్నమయ్య ఇంటిలో ఏపని చెప్పినా చేసేవాడు. తల్లి, తండ్రి, అన్న వదిన కొన్ని పనులు చేసేవారు. ఇతనిని పిలిచి పశువులకు కసువు తెమ్మని పొలానికి పంపగా అన్నమయ్య వాడి కొడవలి తీసుకొని బయలుదేరాడు. అందంగా పచ్చని రంగులో లేతగా ఉన్న పచ్చికను చూసి పిడికెడు గడ్డికోసి, ఆ తర్వాత ఇంకా కోయబోయి చిటికెన వేలు కోసుకున్నాడు. నెత్తురు కారుట చూచి బాధతో హరి, శ్రీహరీ! అంటూ బంధుత్వ విరక్తి కలిగిన వాడై హరియే అన్నింటికి మూలమని పెద్దల వల్ల తెలిసికొని కూడా ఇలా చేయడం తగదని మనస్సులో తలచి కొడవలిని నేలమీద విసిరేసి

"ఎన్నటి చుట్టంబు లిదువంటి వార
లెన్నటి బంధుండ నేను వారలకు
నన్నట్టి వెట్టి నాకేల కావించ

భావింప నాలోన బాయకెల్లపుడు" {1}

అని తలంచి తల్లి, తండ్రి, గురువు, దైవం అన్నీ ఆ శేషాద్రినాథుడే అని అతనిని సేవించి జీవించడానికి నిశ్చయించుకొని నాలుగువైపులా చూస్తుండగా గోవింద! గోవింద! అంటూ ఆ తిరుమలప్పని మొక్కుతూ సాగిపోవు భక్త బృందం కనబడగా అన్నమయ్య ఆ భక్త బృందంలో చేరివెళ్ళసాగాడు.

ముక్తిని కలిగించే వేంకటగిరి వద్దనున్న పల్లెలో గొల్లలపాలిట శక్తి కలదని అందరూ చెప్పగా ఆ గ్రామ దేవతను దర్శించి నమస్కారం చేశాడు. అక్కడ నుండి అలిపిరి చేరుకున్నాడు. తలేరు గుండును దర్శించాడు. కర్పూరపు వాసనలతో విలసిల్లు కాలువను దాటాడు. ఆ కొండలదారి వెంబడి వ్యాపించిన చెట్లు, ప్రదేశాలు, వాగులు చూసుకొంటూ మధ్యాహ్న సమయం వరకు నడిచాడు. అలవాటు లేకపోవడం వల్ల ఆకలి, అలసట అతని శక్తిని హరించివేశాయి. అన్నమయ్య మోకాళ్ళ పర్వతానికి చేరాడు. అక్కడ వెదురు బొంగులలో దూరిన గాలి వేణునాదంలా వినిపించింది. కృష్ణుడే తనకు జోల పాడినట్లున్న ఆ చల్లని గాలికి వెదురు పొదకింద కూర్చున్న అన్నమయ్యకు అలసటచే తెలివి తప్పి కాలికి వేసుకొన్న చెప్పుల తోనే ఒక రాతిపై పడుకొన్నాడు.

<u>అన్నమయ్యకు, అలమేల్మంగ ప్రత్యక్షం కావడం:</u>

అతని ఆకలిని ఎవరూ గమనించక పోయినా ఆ జగన్మాత అయిన అలమేలు మంగ తెలుసుకొని ప్రేమమీరగా అన్నమయ్యవద్దకు వచ్చి సేదదీర్చి అతని

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

{1} తాళ్ళపాక చిన్నన్న, అన్నమాచార్య చరిత్రము పుట- 12.

చెప్పులను విడువమని చెప్పింది. అంతట సాల గ్రామంతో నిండిన పర్వతంలో తులసీ మాలలచే అలంకరింపబడిన, వేణువు, బాణం, శంఖం, చక్రం ధరించిన హరిరూపం దశావతారాలు అన్నీ ఒకే చోట ఉన్నట్లుగా కనిపించాయి. అన్నమయ్య ఆ జననికి నమస్కారం చేయగా ఆదేవి శౌరి, తాను కలసి ఆరగించిన ప్రసాదాన్నాలు తెచ్చి ప్రేమతో తినిపించింది. ఆ ప్రసాదం మహిమచే పరమ సారస్వత పారీణు డవుతూ సరస కవిత్వ వాచా ప్రౌఢితో ఆ అలమేలు మంగమ్మ ఆశువుగా ఒక శతకాన్ని చెప్పాడు.

<u>అన్నమయ్య కొండమ్మ దివ్య స్థలాలను దర్శించడం:</u>

తరువాత అన్నమయ్య కొండమ్మకి చేరి అక్కడ పవిత్రమైన కోనేటిలో స్నానం చేసి, ఆ తీర్థ విభుని సేవించాడు. తరువాత స్వామి పుష్కరిణి తిలకించాడు. తరువాత ఆది వరాహస్వామిని సేవించాడు. పిదప వేంకటేశ్వరుని కోవెల పెద్దగోపురానికి ప్రదక్షిణాలు చేశాడు. ఎల్లప్పుడు ఫలాలతోను, పుష్పాలతోను నిండనిచ్చే చింత చెట్టుకు ప్రదక్షిణ చేసి నమస్కరించాడు. గరుడస్తంభానికి నమస్కరించాడు. సంపంగి మానులతో చుట్టబడిన ప్రాకారానికి విరజా నదికి నమస్కరించాడు. స్వామిని దర్శించి స్వామికి నైవేద్యం పెట్టేందుకు బంగారు గోపురం ఆవరణలోకి ప్రవేశించాడు. స్వామి సన్నిధికి వెళ్ళి, శ్రీనివాసునకు నమస్కరించి చెంత కనిపించే భాష్యకారులను స్తుతించి, నరసింహుని సేవించి, జనార్ధనుని ప్రార్థించి, అలివేలు మంగకు అభి వందనాలు తెలిపాడు. సమీపంలో ఉన్న యాగశాలను కీర్తించి, కళ్యాణ మండపానికి నమస్కరించాడు.

" - - - వేంకట శైల భర్తకును
గుట్టున మది మెుక్కకోరో కానుకలు
పెట్టరో, దండముల్ పెట్టరో, యిపుడె
కోరిన కోర్కె చేకూరు నటంచు - - -" (1)

అని పలుకు చిలక పలుకులు విన్నాడు. బంగారు ఆభరణాలు, వస్త్రాలు విలువగల వస్తువులను దాచిన భండారాన్ని చూశాడు. బంగారు గాదె సమీపించి తన పంచకొంగున కట్టిన కాసును సమర్పించాడు.

<u>అన్నమయ్య స్వామిని దర్శించడం:</u>

అన్నమయ్య బంగారు వాకిలిని చేరి శ్రీ వేంకటేశ్వరుని దివ్య మంగళ విగ్రహ స్వరూపాన్ని దర్శించాడు. శ్రీ వేంకటేశ్వరుని కీర్తిస్తూ,

"కంటి నఖిలాండ కర్త నె నధికు
గంటి నాయఘము నిక్కము వేడుకొంటి
పావనంబైన పాప వినాశనమ్ము
కోవిదుల్ కొనియాడు కోనేరుగంటి
నావంటి దీను విన్నప మిద్ధరించు
శ్రీ వేంకటేశ్వరు సేవించగంటి" (2)

అని అనేక విధాలుగా కీర్తించాడు. ఆస్వామి యెదుట ఆశువుగా కీర్తిస్తున్న అన్నమయ్యను చూసి అచ్చట ఉన్న అర్చకులు మెచ్చుకొని తీర్థ ప్రసాదాలను యిచ్చి శఠగోపం పెట్టి దీవించారు. ఆ తరువాత ఒక మండపాన్ని చేరి ఆరాత్రికి అచట నిదుర పోయాడు.

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) తాళ్ళపాక చిన్నన్న, అన్నమాచార్య చరిత్రము - పుట - 21. (2) అదే పుట-23.

ఆ మరుసటి దినం ఏకాదశి పర్వదినం. అన్నమయ్య హరినామస్మరణ చేసి బాలుడైనా నిష్ఠపూనాడు. తరువాత "కుమార ధారను" దర్శించాడు. అవార తీర్థాన్ని సేవించాడు. అంజనాదేవి తపస్సు చేసి ఆంజనేయుని కన్న ప్రదేశాన్ని, ఆకాశ గంగను, పాపవినాశం, పాండవ తీర్థం మొదలైన ప్రదేశాలను దర్శించాడు.

<u>అన్నమయ్య స్వామిపై శతకం చెప్పడం:</u>

అన్నమయ్య అచటి కోనేటిలో స్నానం చేసి బట్టలు ఆరేలోగా వేంకటపతిపై ఒక శతకాన్ని చెప్పాడు. పన్నెండు నామాలు బాగా పఠించి, నిర్మల మనస్సుతో ఆ వేంకటేశ్వరుని సేవియుటకు ద్వారం దగ్గరకు చేరగా స్వామి బంగారు వాకిళ్ళు మూసి, తాళాలు వేసి ఉండగా అన్నమయ్య మరల స్వామిపై ఒక శతకాన్ని చెప్పాడు. అన్నమయ్య స్వామిని శతకంతో స్తుతించిన వెంటనే తాళాలు వీడి తలుపులు అప్రయత్నంగా తెరుచుకున్నాయి. అది చూసి అర్చకులు ఆశ్చర్యాన్ని పొందారు. ఆ బాలుని మహిమను మెచ్చుకున్నారు. అన్నమయ్యను స్వామి సన్నిధికి తీసుకొని వెళ్ళారు. గరుడ సేవకులూ, సుగ్రీవుడు, హనుమంతుడు, అంగదాదులు, సీతా రామ లక్ష్మణులను, పంచ అస్త్రాలు, శంఖ చక్రాలు ధరించిన శ్రీ వేంకటేశ్వరుని సేవించాడు. భక్తితో చేతులు జోడించి నిలిచాడు. అంగరంగ వైభవంతో ఉన్న స్వామిని చూసి అన్నమయ్య ఆనందంతో వెంటనే శతకాన్ని తిరిగి వినిపించాడు. అపుడు ఆస్వామి కంఠంలో అమరి ఉన్న ముత్యాల దండ స్వామి పాదాలపై పడింది. అదిచూసి అర్చకులు ఆశ్చర్యపడి సంతోషంతో అతనిని శఠగోపాన్ని ఇచ్చి, చందనం, తీర్థప్రసాదాలు యిచ్చి అతడు ఆస్వామి వరం వల్ల పుట్టిన వాడని తలచారు.

అన్నమయ్యకు వైష్ణవ యతిచే పంచసంస్కారాలు:

తిరుమలలో హరినారాయణ చిత్కృష్ణైన, ఘన ఏష్టుడు అనే పేరుగల మునికి స్వామి కలలో కనిపించి "తాళ్ళపాక అన్నమయ్య" అనే పేరుగల నా భక్తుడు, నల్లని రూపుగల చిన్నవాడు, నానామ స్మరణమే ఎల్లప్పుడు చేసేవాడు, ముద్దుగా ఉండేవాడు రేపు నీ దగ్గరకు రాగలడు. ఆలసించక అతనిని నేవు, పంచ ముద్రలను ధరింపచేయమని ముద్రలను ఇచ్చాడు. వెంటనే ఆ ముని మేల్కొని ఆ శ్రీపతి స్వామి భక్తవాత్సల్యాలను పొగడి ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురు చూడసాగాడు.

సూర్యోదయం కాగానే నిత్యకర్మలు నెరవేర్చుకొని చేతిలో శంఖ చక్రముద్రలను పట్టుకొని ఎదురు చూడసాగాడు. యజ్ఞశాల ఎదుట నిలచి భక్తితో హరిని స్మరిస్తున్న బాలుని రూపు చూచి గుర్తించి స్వామి చెప్పిన బాలుడు ఇతడే అని తలచి దగ్గరకు వెళ్ళి నీపేరేమని అడిగాడు. ఆ బాలుడు తనపేరు 'అన్నమయ్య' అని చెప్పి వేంకటేశ్వరుని రూపంలో ఉన్న ఆ మునికి సాష్టాంగ దండప్రణామాలు చేశాడు. ముని అతనిని ప్రేమగా దగ్గరకు తీసుకొని తనచేత ముద్రాధారణ చేసుకోవాలని చెప్పాడు. అన్నమయ్య తాను తరించిన వాడనయ్యానని సంతోషించాడు. వేద మార్గానుసారంగా ముని అన్నమయ్యకు ముద్రాధారణ చేశాడు. ఈ రీతిగా పంచ సంస్కారాలు నిర్వహించాడు. నాటినుండి అన్నమయ్య అచటనే ఉండి సర్వవిద్యలను నేర్చుకొన్నాడు. అప్పటి నుండి అన్నమయ్య అన్నమాచార్యుడుగా పిలవ బడ్డాడు.

అన్నమయ్య తాళ్ళపాక పయనం:

అన్నమయ్య తల్లి లక్కమాంబ అతనిని వెతుకుతూ వచ్చింది. అన్నమయ్యకు స్వామి కలలో కనపడి

"జనని వాక్యము ద్రోయ జనదు కుమార
పోయి రమ్మని - - - - - - - -" §1§

పలికిన మాటలకు మేలుకొని ఆస్వామిని స్తుతించి తల్లితో తన గ్రామానికి చేరుకున్నాడు.

అన్నమయ్య వివాహం:

అన్నమయ్యకు స్వామి అనుగ్రహంతో వివాహం జరిగింది. అతనికి కన్యను ఇవ్వనన్నవారి స్వామి కలలో కనబడి చెప్పగా వారు తమ అపచారానికి బాధపడి "తిరుమలమ్మ, అక్కలమ్మ" అనే ఇద్దరు కన్యలనిచ్చి వేదోక్త ప్రకారం వివాహం జరిపించారు.

పరమేశ్వరుడైన అహోబిల నృసింహ స్వామి తానే స్వయంగా త్రిదండాన్ని, నారసింహ చక్రాది మంత్రాలను ప్రసాదించగా స్వీకరించిన సర్వతంత్ర స్వతంత్రుడు, వేదాంత దేశికుడు, వేంకటేశ్వరుని దివ్య సంప్రదాయంతో వర్ధిల్లే శఠగోపముని వద్ద పఠనం చేసి

" - - - యుభంగ విస్ఫూర్తి
హరిపూజ హరిసేవ, హరి కీర్తనము
హరి మననము ధ్యాన మనిశంబు దీనకు
ఘన తర సకల భోగంబులు గా గ
మనుము - - - - - - - - -" §1§

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

§1§ తాళ్ళపాక చిన్నన్న, అన్నమాచార్య చరిత్రము, పుట - 30.

వాల్మీకి రామాయణాన్ని రాగయుక్తంగా మిక్కిలి ప్రీతితో గంధర్వ విద్యను బాగా చదివి పాటలుగా పాడసాగాడు. ఆపాటలు వినిన వారు ఇతడు తుంబురుడో, నారదుడో లేక గంధర్వుడో అని అన్నమయ్యను అందరూ పొగడసాగారు.

సాళ్వ నరసింగరాయలు అన్నమాచార్యుని దర్శించడం:

ఆ వార్తవిని అన్నమయ్యను చూచి తరించాలని మనసులో అధిక కుతూహలం కలవాడైన టంగుటూరు అధిపతి అయిన సాళ్వ నరసింహరాయుడు సపరివారంతో గొప్ప గొప్ప కానుకలతో వచ్చి తాళ్ళపాకలో అన్నమయ్యను చేరి కానుకలు సమర్పించి నమస్కరించి

"శ్రీ కృష్ణుని మున్ననఁ గ్రీడి భూచక్ర
మేక చక్రంబుగా నేలిన పగిది
నాలాగు మీ సహాయము నాకుఁ గలుగ
నే నాఁడు ధరయెల్ల నేక చక్రముగ" [1]

అని నా విన్నపం ఆలకించి దయతో మా ఊరికి వచ్చి మాకు గురువుగా ఉండి మా పూజలు గ్రహించి మమ్ము రక్షించమని వేడుకోగా అందుకు అన్నమయ్య విష్ణు భక్తుని సహవాసం తప్పుకాదని తలచి అతను ఏర్పాటు చేసిన పల్లకి ఎక్కి, ఆరాజు సేవకుల్తో వెంటరాగా టంగుటూరు చేరాడు. అక్కడ కేశవమూర్తి ఆలయాన్ని దర్శించి, ఆ కోవెల సమీపంలో తనకు ఏర్పాటు చేయబడిన పెద్దనగరిలో ప్రవేశించాడు.

నరసింగరాయలు విజయాలందుకోవడం:

ఆనాటినుండి నరసింగరాయలు అన్నమయ్యకు గౌరవం, అభిమానం చూపుతూ తన సంపదలన్నీ అన్నమయ్యవే అన్నట్లు భావించాడు. ఏపనిచేసినా అన్నమయ్యతో

---

[1] తాళ్ళపాక చిన్నన్న, అన్నమాచార్య చరిత్రము, పుట-31.

చెప్పేవాడు. అన్నమయ్యనే గురువుగా, స్నేహితునిగా సమస్తం అతనే అని తలచి అతని దీవెనలు అందుకుంటూ శత్రురాజులను ఓడించి విజయాలు సాధించాడు. తన రాజధానిని టంగుటూరు నుండి పెనుగొండకు మార్చాడు. అన్నమాచార్యుని పెనుగొండకు రప్పించి ఎదురేగి నమస్కరించి అనేక కానుకలు ఇచ్చి పూజలు చేశాడు. ఆ శ్రీనివాసునిపై రచించిన కీర్తనలను తనకు వినిపించమని కోరాడు. వినేవారందరు పరవశులు కాగా కవులు పొగిడేవిధంగా అన్నమయ్య మంచి సంకీర్తనను గానం చేశాడు. అన్నమయ్య పాడిన పాటలోని శృంగార భావం కాళిదాసు మొదలైన కవులలో ఇంతకు ముందు చూడలేదని, వినలేదని అందరూ మెచ్చుకోగా రాజు సంతోషంతో అనేక కానుకలను సమర్పించాడు. అతనిని తన రాజధానికి దగ్గరనే ఒక నగరిలో నివసించమని కోరాడు. రాజు ప్రతిదినం వేంకటాద్రీశుని మీద అన్నమయ్యపాడే పాటలను వినేవాడు.

<u>అన్నమయ్య సంకీర్తనలు మరల పాడటం:</u>

ఒకనాడు రాజు అన్నమయ్యను ఆస్థానానికి పిలిచి అతనిని నమస్కరించి బంగారు ఆసనమ్మీ కూర్చుండబెట్టి వేంకటపతిమీ సరికొత్తదైన శృంగార పదాన్ని పాడమని అన్నమయ్యను కోరాడు. అప్పుడు అన్నమయ్య --

"చెలులార వేంకట శిఖర నాయకుని
కలికికిఁ గడగంట గనుపట్టు నెఱుపు
చెలువ మేగతి నుండె జెప్పరే - - - -" §1§

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

§1§ తాళ్ళపాక చిన్నన్న, అన్నమాచార్య చరిత్రము - పుట -36-

అనే శృంగార పదం పాడగా రాజు మెచ్చి పలుమార్లు పాడించుకొని ఇది కవిత్వం అని మెచ్చి

"అనుపమంబైన ద్రోణాచార్య మహిమ
గనియు ద్రౌపది తండ్రి గర్వించె నటుల" (1)

అన్నమాచార్యుని మహిమను తెలిసి కూడా నరసింగరాయడు గర్వాంధుడై

"పదరక వేంకట పతి మీద నుడువు
పదముల రీతి నాపై నొక్క పదము
చెప్పుమా --- --- " (2)

అని అడుగగానే అన్నమయ్య రెండు చెవులను మూసుకొని 'హరి హరి' అంటూ

"హరి ముకుందుని గొని యాడు నాజిహ్వ
నిను గొని యాడంగ నేరదింతైన" (3)

అని రాజాజ్ఞను తిరస్కరించాడు.

<u>రాయలు అన్నమాచార్యుని బంధించడం:</u>

హరిని తప్ప ఇతరులను పొగడనని, నీవంటి వానితో స్నేహం నామనస్సు అంగీకరించడం లేదని, ఆ వేంకటేశుని సేవించడానికి వెళ్ళుతానని చెప్పి తిరిగిపోతున్న అన్నమయ్యను రాజు భటులతో బంధింపచేసి ఎవరు ఎంత వేడినా వినక కోపంతో రంకెలు వేస్తూ, "మూరు రాయరగండ" అనే సంకెలవేసి చెరసాలలో పెట్టించాడు. అప్పుడు అన్నమయ్య ప్రహ్లాదుడు విష్ణుమూర్తిని తలచి రాక్షస బాధలు పోగొట్టు

---

(1) తాళ్ళపాక చిన్నన్న, అన్నమాచార్య చరిత్రము - పుట-36.
(2) అదే పుట- 36. (3) అదే పుట -37.

కున్న విధంగా శేషశైల నాథుని హృదయంలో నిలిపి

"సంకెల లిడు వేళ జంపెడు వేళ
నంకిలి ఋణదాత లాఁగెడు వేళ
వదలక శ్రీ వేంకటేశ్వరుని నామంబె
విదిలింపఁగతిగాని వెఱొండులేదు" §1§

అనే సంకీర్తనం పాడి స్వామిని శరణు వేడగా వెంటనే ఫుల్లుమని సంకెళ్ళు తెగిపోగా అక్కడివారు గుండె ఝల్లనగా చూచి ఆశ్చర్యపడి ఆ విషయాన్ని రాజునకు వినిపించగా రాజు పగబట్టిన బెబ్బులి వలెవచ్చి వారల దగ్గరుండి సంకెళ్ళు వేయించగా అన్నమయ్య వారల సంకీర్తన పాడగనే కాలి సంకెలలు ఊడిపడ్డాయి.

రాయల పశ్చాత్తాపం:

సంకెలలు ఊడిపడటం చూసిన రాజు భయంతో అన్నమయ్య పాదాలకు మొక్కి, కన్నీరు కారుచుండగా గద్గద కంఠంతో దైన్యం ఉట్టిపడేలా --

"నపరాధి నపరాధి నన్నమాచార్య
కృపఁజూడు నను నీవు కృప శరణ్య" §2§

అంటూ రాజు పాథేయపడగా పట్టమహిషితో సహా అన్నమయ్య పాదాలను కడిగి బంగారు పూలతో పూజించి విలువైన బహుమతులను ఇచ్చి బంగారు పల్లకి నెక్కించి పల్లకి కొమ్మును తన భుజంపై పెట్టుకొని మోశాడు.

---

§1§ తాళ్ళపాక చిన్నన్న, అన్నమాచార్య చరిత్రము, పుట- 38.
§2§ అదే పుట - 39.

<u>అన్నమాచార్యుడు రాజును అనుగ్రహించుట:</u>

అన్నమయ్య రాజు పశ్చాత్తాపానికి సంతోషించి అతనిపై దయకలిగి హరి భక్తులను పరులుగా భావించవద్దని కృతయుగంలో హరిధ్యాన నిష్ఠచేతను, త్రేతా యుగంలో క్రతువుల వల్లను ద్వాపర యుగంలో అర్చనలవలన ప్రజలకు ఏయే సత్ఫలితాలనిచ్చాడో వాటిని ఈ కలియుగంలో కీర్తనలకే కరుణిస్తాడని" కనుక వేంకటపతిపైన, అతని భక్తులపైన భక్తి కలిగి జీవించమని హితోపదేశం చేసి తాను అక్కడ ఉండటం తగదని తలచి వేంకటేశ్వరుని సన్నిధికి చేరుకొని శృంగార మంజరిని రచించి ఆస్వామికే అర్పించాడు.

<u>అన్నమయ్య మహిమలు:</u>

పెద్దలు చెప్పగా తెలిసిన అన్నమయ్య మహిమలు కొన్ని ఉన్నాయి. వాటిలో పుల్ల మామిడి చెట్టు పండ్లను తీపిగా మారునట్లు చేయడం, విప్రుని వివాహానికి ధనం సమకూరేటట్లు చేయడం మొదలైనవి మహిమలుగా చెప్పబడుతున్నాయి.

<u>అన్నమయ్య రచనలు:</u>

అన్నమయ్య సారస నేత్రునిపై యోగ మార్గంలో కొన్ని, శృంగార రస రీతిలో కొన్ని, వైరాగ్య రీతిలో కొన్ని, తాళయుతమై పరమ మంత్రాలైన ముప్పై రెండువేల సంకీర్తనలు రచించాడు. ప్రతిమల ద్విపద ప్రబంధ రూపంలో రామాయణం, దివ్యభాషలో వేంకటాద్రి మహాత్మ్యం, శృంగార మంజరి, పన్నెండు శతకాలు, సకల భాషలలో చాలా ప్రబంధాలు రచించాడు. వీటిలో కొన్ని మాత్రమే లభ్యమవుతున్నాయి.

<u>అన్నమాచార్య అవతార పరిసమాప్తి:</u>

అన్నమాచార్యుడు బాగా వృద్ధుడయ్యాడు. అతని హృదయంలో సంకీర్తన ఘోషలు వినిపిస్తున్నాయి.... నారాయణతే నమో నమో", అదివో అల్లదివో హరివాసము, తందనాన ఆహి తందనాన పురె తందనాన", కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు", బ్రహ్మకడిగిన పాదము, ఏమొకో చిగురుటధరమున, నానాటి బదుకు నాటకము, విన్నపాలు వినవలె, ఎక్కడి మానుష జన్మంబెత్తిన ఫలమేమున్నది, జో అచ్యుతానంద జో జో ముకుందా", ఆచార్యుల హృదయం పొంగి పొరలింది.

అన్నమాచార్యులు క్రీ॥శ॥ 1503లో నిర్యాణం చెందారు. అది దుందుభి సంవత్సరం, ఫాల్గుణ బహుళ ద్వాదశి అప్పటికి అతనికి తొంభై ఐదు ఏండ్లు. మెల్లగా పెద తిరుమలయ్యను దగ్గరకు పిలిచాడు. రహస్యంగా ఇలా అన్నాడు. తిమ్మప్పా నేటితో నా సంకీర్తన సమాప్తమౌతుంది. ఇక దినానికి ఒక సంకీర్తన తక్కువ కాకుండా శ్రీనివాసునికి అర్పించే బాధ్యత నీది అని పెదతిరుమలయ్యకు చిరుతలందించాడు. తిరుమలయ్య కళ్ళలో నీళ్ళు నిండాయి. అన్నమాచార్యుడు కుమారుని తల నిమురుతూ ఏదో అస్పష్టంగా పలికాడు. అది వేంకటేశ మంత్రం కాబోలు! గంభీరంగా అడుగులు వేసుకుంటూ అన్నమయ్య తిరుమల మందిరంలో కలిసిపోయాడు. ఏదో ఒక తేజస్సు తండ్రి శరీరం నుండి వెలువడి వేంకటేశ్వరునిలో లీనం కావడం పెదతిరుమలయ్య మనో నేత్రానికి గోచరించింది.

<u>బిరుదులు:</u> అన్నమయ్యకు పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు, పంచమాగమ సార్వభౌముడు, ద్రావిడాగమ సార్వభౌముడు అని సమకాలీనులు బిరుదులు ఇచ్చారు.

# రెండవ ప్రకరణం

# తత్త్వం దాని స్వరూప స్వభావాలు

# తత్త్వం దాని స్వరూప స్వభావాలు

మోక్షసాధన మార్గాలయిన భక్తి, జ్ఞాన, కర్మలలో జ్ఞాన మార్గం చాలా కష్టమయింది. జ్ఞానం అంటే సంపూర్ణమయిన ఆధ్యాత్మిక అనుభవం. స్వయంగా శ్రీ కృష్ణ భగవానుడే భగవద్గీతలో

"నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే
తత్స్వయం యోగ సంసిద్ధః కాలే నాత్మని విన్దతి
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరస్సం యతేన్ద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తి మచిరే ణాధిగచ్ఛతి" (1)

అని చెప్పాడు - శంకరాచార్యుల వంటి ప్రముఖులైన తత్త్వ వేదాంత జ్ఞానులు ఈ మార్గాన్ని అనుసరించి ముక్తి పొందారు. శిష్టులయిన వారు వేదాలను ఉపనిషత్తులను చాలా పవిత్రంగా భావించారు. అందువల్ల సంస్కృతం నుండి ఇతర భాషలలోకి అనువాదాలు చేయడానికి సాహసించలేదు. కాని మౌఖిక ప్రచారంతో కొనసాగడం వల్ల జానపదులు అందున్న విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకున్నారు. నిర్భయంగా తమకు నచ్చిన గేయ రీతులను పాడుకోసాగారు.

"భారత దేశానికి తక్కిన ప్రపంచం కన్నా గొప్ప విశిష్టత కలగడానికి కారణం ఈ జ్ఞానం వల్లనే అని చెప్పాలి. ఎందరో మహాపురుషులు ఈ మార్గాన్ని అనుసరించి మోక్షాన్ని సాధించి ప్రపంచానికి ఈ మార్గం గురించి చాటారు. ప్రపంచంలో అన్ని మతాల వారికి ఏదో ఒక వేదాంతం ఉంది. కాని మన

---

(1) భగవద్గీత.

వేదాంతంలో ఉన్న యోగవిద్య మొదలైనవి మనకు ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి. కనుక పాశ్చాత్యులు మనదేశాన్ని వేదాంతులుండు దేశం అని పిలిచారు. ఆయా దేశాలలో వేదాంత వాక్యాలను ఏ పండితుడో, మహానుభావుడో నూటికి ఒకడు పలుకును. కాని మన దేశంలో పదహారేళ్ళు దాటిన ప్రతి బాలుడు ఏదో ఒక ప్రవచనం చేస్తాడు. మన పురాణాలలో గర్భస్థ శిశువులు కూడా జ్ఞానావృతం పొందిన కథలు ఉన్నాయి."(1)

2.1 తత్వ నిర్వచనం:- తత్వ నిర్వచనాన్ని గూర్చి బిరుదు రాజు రామరాజుగారు "తత్వ విషయము లుండుటచే గాబోలు నట్టి గేయములకు తత్వములను పేరు వచ్చినది. ఇట్టి తత్వములధికముగా నద్వైత వేదాంత మయములు"(2) అని అభిప్రాయ పడ్డారు.

ఆర్వియస్ సుందరంగారు "వేదాంత గేయాలకే తత్వాలని పేరు"(3) అని చెప్పారు.

ఈ తత్వాలనే వైరాగ్య గీతాలని పిలువవచ్చు. సాధారణంగా వీటిలో జీవితం మీద విరక్తి, భవిష్యత్తు మీద నిరుత్సాహం, సంసారం అంటే వెగటు ఆత్మ ప్రబోధ ఆత్మ నివేదన మొదలయిన విషయాలు కనబడతాయి"(4)

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) బి. రామరాజు, తెలుగు జానపద సాహిత్యము, పుట - 409.
(2) ఆదే పుట - 410.
(3) ఆర్వియస్ సుందరం, ఆంధ్రుల జానపద విజ్ఞానం.
(4) పి. లీలావతమ్మ, అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ ఫణితులు, పుట-51

## 2.2. తాత్త్విక గేయాల పుట్టుక:

ఆదిమ మానవుడు తన మనోభావాలను ఎదుటి వారికి చెప్పడం ఎప్పుడైతే నేర్చుకున్నాడో అప్పుడే భాష, భాషతోపాటు కవిత్వం పుట్టింది. ప్రాచీన మానవుడి పరిమిత బుద్ధికి ప్రకృతి తత్త్వం అంతుబట్టలేదు. అతడు ప్రకృతి విచిత్రాలకు ముగ్ధుడయ్యాడు. ప్రకృతి బీభత్సాన్ని చూసి భయ విహ్వలుడయ్యాడు. ప్రకృతిలో జరిగే చావు, పుట్టుకలను, ఆకాశం, సూర్యచంద్రులు, సముద్రాలు, నదులు, అగ్ని మొదలయిన వాటిని అతీత శక్తులుగా భావించి ఆరాధించడం మొదలు పెట్టారు. వాటిని సంతృప్తిపరచడానికి కర్మకాండలు నిర్వహించేవారు. అప్పుడు గీతం ప్రధాన స్థానం ఆక్రమించేది. ఆగీతాలనుండే తాత్త్విక గేయాలు కూడా వచ్చాయి. "మానవాతీత శక్తులను భావోద్వేగాన్ని బహిర్గతం చేసేందుకు ప్రాచీన మానవులు గీతాన్నాశ్రయించేవారు"(1) అన్న ఆర్జీయస్ సుందరంగారి మాటలు ఈ విషయానికి బలాన్ని చేకూరుస్తాయి.

గేయాలలో మొదట పుట్టింది తాత్త్విక గేయమా? లేక శ్రామిక గేయమా? అని ప్రశ్నించుకుంటే మానవుడు ఎప్పుడైతే తిండికోసం అన్వేషణ ప్రారంభించాడో అప్పటినుండే ప్రకృతి సంబంధ విషయాల గురించి ఆలోచనలు, అతీత శక్తులపై నమ్మకము పుట్టి ఉంటుంది. కనుక తాత్త్విక గేయాలు, పనిపాటలు ఒకేసారి పుట్టి ఉంటాయని చెప్పవచ్చు.

## 2.3. తెలుగు సాహిత్యంలో తాత్త్విక గేయాలు:

ఏ సాహిత్యంలో నయినా పద్యం కన్నా పదమే ముందు పుడుతుందనేది

---

(1) జానపద సాహిత్య స్వరూపం, పుట -11.

సత్యం. "మన జానపదుల చేత పాడబడిన పాత పాటలు ఎన్నో ఉన్నాయి. నన్నయ మొదటి తెలుగుకవి కాదు. భారతమే ఆది ఆంధ్ర కావ్యం కాదు. అంతకు ముందే ప్రజలలో కావ్యాత్మ ఉందని వారిలో భావావేశం పొంగి పొరలి పాటల రూపంలో ప్రాణ ప్రతిష్ఠ పొందిందని" [1] చెప్పిన నాయని కృష్ణ కుమారి గారి మాటలను బట్టి జానపదులే తెలుగు సాహిత్యానికి మొదటి కవులని చెప్పవచ్చు.

ఇప్పుడు మనకు లభిస్తున్న ఆది కావ్యం నన్నయ భారతం. అంతకు ముందు వాఙ్మయం ఉన్నా అలభ్యం. వాస్తవానికి వేద సూక్తులే మొదటి పదాలుగా చెబుతారు. ఇతర భాషల్లో లాగే తెలుగులో కూడా గేయ సాహిత్యం పూర్వకాలం నుండి అభివృద్ధి చెందిందనడానికి శిష్టకవులు పేర్కొన్న సమకాలిక గేయాలే సాక్ష్యం.

నన్నయ్యకు ముందు తెలుగు శాసనాల్లో దేశి కవితా రీతులు కనిపిస్తున్నాయి. నన్నెచోడుడు ఊయల పాటలను, గౌడు గీతాలు, అంక మాలికలు అనే గేయాలను అలతులను పేర్కొన్నాడు. శైవ మత ప్రచారం కోసం దేశికవితా రీతులను స్వీక రించిన ప్రజాకవి పాల్కురికి సోమనాథుడు. తన కాలంలో ప్రజలు పాడుకొన్న పాటలను పండితారాధ్య చరిత్ర పర్వత ప్రకరణంలో పేర్కొన్నాడు. వీటిలో

"మదినుబ్బి సంసార మాయా స్తవంబు పదంబులు" [2]

మొదలయినవి వైరాగ్య గీతాల వంటివి ఉన్నాయి.

---

[1] ఎడ్ల బాలకృష్ణారెడ్డి, జానపద పారమార్థిక గేయ సాహిత్యం, పుట- 7.
[2] పాల్కురికి సోమనాథుడు, పండితారాధ్య చరిత్ర.

తరువాత భక్త కవి కృష్ణమాచార్యులు సింహాచలన్నరసింహ మూర్తిని స్తుతిస్తూ రాసిన సింహగిరి వచనాలు పేర్కొన దగ్గవి. పోతన గోవింద మంది పాటలు, బాలునంకించి పాడు పాటలు పేర్కొన్నాడు.

మనకు ఈనాడు లభించే అతి ప్రాచీన గేయాల్లో ఏగంటి లక్ష్మయ్య వచనాలు చాలా ప్రచారంలో ఉన్నాయి. తెలుగులో సంకీర్తనలు అనబడే భక్తి, వేదాంత, వైరాగ్య కీర్తనలు తాళ్ళపాక అన్నమాచార్యులు రచించారు. ఈయన ముప్పైరెండు వేల పదాలు రాసినట్లు ప్రతీతి. వీటిలో శృంగార పరమైన కీర్తనలు తప్ప మిగిలిన వన్నీ ఆధ్యాత్మిక సంకీర్తనలే. తాళ్ళపాక అన్నమాచార్య సంతతికి చెందిన చిన తిరుమలాచార్యులు రచించిన ఆధ్యాత్మిక సంకీర్తనలు తత్త్వ సంబంధమైనవే.

తత్త్వ కర్తలలో ఏగంటి వారి తరువాత చెప్పుకోదగ్గ ప్రముఖుడు పోతులూరి వీరబ్రహ్మం. యోగంతో బ్రహ్మాన్ని చేరవచ్చుని యోగతత్త్వాన్ని ప్రచారం చేసి మూఢాచారాలను దుయ్య బట్టాడు. ఇతని కాలజ్ఞాన తత్త్వాలకు బహుళ ప్రచారం లభించింది. ఈయనకు సమకాలికుడు పుదోట లింగమూర్తి. ప్రసిద్ధ తత్త్వకర్త. వీర బ్రహ్మంగారి శిష్యుడు దూదేకుల సిద్ధయ్య. వీరబ్రహ్మంగారి మనుమరాలు ఈశ్వరమ్మ తత్త్వాలు కూడా ప్రజల్లో వ్యాప్తి చెందాయి.

వేమన పద్యాలు కాకుండా గేయాలు రచించి ఉంటే ఆయనవే నిజమైన తాత్త్విక గేయాలు. వేమన యోగసంబంధ తత్త్వాలు రాసినట్లు ప్రతీతి. క్రీ॥ శ॥ 17 శతాబ్ది మధ్యభాగంలో కంచెర్ల గోపన్న అనే భద్రాచల రామదాసు రచించిన శ్రీరామ భక్తిని వెల్లడించే కీర్తనల్లో కొన్ని తత్త్వ సంబంధమైన గేయాలు ఉన్నాయి.

తరువాత త్యాగయ్య రచించిన దివ్యనామ సంకీర్తనలు సంగీత ప్రధానమైనవి. బ్రహ్మ స్వరూపాన్ని నాద బ్రహ్మగా ఉపాసించి శ్రీరామపరంగా రచించిన సంకీర్తనలు కొన్ని, భక్తి ప్రధానమైనవి కొన్ని తత్త్వ సంబంధమైనవి ఉన్నాయి. వేణుగోపాల నామాంకితంగా రచించిన సారంగపాణి పదాలలో కూడా కొన్ని తాత్త్విక గేయాలు ఉన్నాయి.

"19వ శతాబ్దంలో ఎడ్లరామదాసు ఆయన శిష్య బృందం రచించిన తత్త్వాలు, నిట్టల ప్రకాశదాసు తత్త్వకీర్తనలు తేలికగా ఉండి వినగానే విశిష్టార్థాన్ని తెలియ జేస్తాయి" (1) తెలుగు శతక వాఙ్మయంలోని నారాయణ శతకము, దీనికి కర్త ఎవరో తెలియదు, రామ రామ శతకం దీనిని శ్రీ వెంకట నరసింహ కవి రచించాడు. ఈ గేయాలు కూడా తాత్త్విక గేయాలలోనే వస్తాయి.

## 2.4. తాత్త్విక గేయ లక్షణాలు:

తాత్త్విక గేయాలు మానవుని మనస్తత్త్వాన్ని, ఆధ్యాత్మిక జీవన విధానాన్ని, ఆయా దేశాలలో ఉండే మత పరిణామాలను, ఆచార వ్యవహారాలను, ఇహలోక మానవునికి ఉండే ఆలోచనలను తెలియజేస్తాయి.

జానపద గేయాలకు ప్రత్యేకంగా కర్త ఉండడు. కానీ తాత్త్విక గేయాలకు ఒక ప్రత్యేక కర్త ఉంటాడు.

తాత్త్విక గేయాలను అందరూ సృష్టించ లేరు. సుఖదుఃఖాలను అనుభవించి, సంసారంలోని కష్టనష్టాలను అనుభూతితో తెలుసుకొని జిజ్ఞాసతో పరబ్రహ్మానికి

---

(1) ఎ. బాలకృష్ణారెడ్డి, జానపద పారమార్థిక గేయసాహిత్యం, పుట -10.

సంబంధించిన విషయాలను దర్శించగలిగిన వ్యక్తి మాత్రమే తత్వాన్ని లయబద్ధంగా వెల్లడి చేయగలడు.

తాత్త్విక గేయాలను గానం చేసేవారికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. పాప భీతి, పరలోకంపై విశ్వాసం, కర్మ కాండల వల్ల ఇహలోక సౌఖ్యం, పరలోక మోక్షం కలుగుతుందనే భావన కలవారు, మానవాతీత శక్తులపై భయభక్తులు కలవారు, బాల్యంలో వైధవ్యం పొందిన వారు ఎక్కువగా తత్వగేయాలను పాడు కొంటూ ఉంటారు. తాత్త్విక గేయాలు శ్రమనుంచి పుట్టినవి కావు. బుద్ధికి ఊహ, ఆధ్యాత్మిక ఆలోచనలకు సంబంధించినవి.

తాత్త్విక గేయాలకు ప్రత్యేక కర్త ఉండడానికి కారణం వేదాలలోను, ఉప నిషత్తులలోను, పురాణాలలోను ఉండే విషయాలను సంస్కృత పరిజ్ఞానం లేని సామాన్య జనానికి తెలిపేందుకు ప్రజల భాషలో కొందరు వేదాంత తత్వకీర్తనలు రచించగా, యోగసిద్ధి పొందిన బ్రహ్మ జ్ఞానులు కొందరు తాము మనోనేత్రంతో దర్శించిన విషయాలను మర్మాలు స్థాపించి ప్రజలు పాడుకొనే రీతిలో రచించారు. కనుక తాత్త్విక గేయాలకు ప్రత్యేక కవి ఉంటాడనే చెప్పవచ్చు.

తాత్త్విక గేయాల్లో కొన్నింటికి గేయం చివర గురువు పేరు గాని లేదా కర్తపేరుగాని జోడించి ఉంటాయి.

తాత్త్విక గేయాలు అనుభవంగల జానపదుల సృష్టి కనుక చాలా తత్వ కీర్తనలకు రాగ తాళాలు నిర్దేశింపబడి ఉన్నాయి.

తాత్త్విక గేయాలు అనేక రకాలుగా కనిపిస్తాయి. ఆధ్యాత్మిక తత్వాలు,

యోగతత్వాలు, వైరాగ్యవచనాలు, మార్మిక తత్వాలు, కాలజ్ఞాన తత్వాలు, వేదాంత ప్రభోధాత్మక తత్వాలు, సంస్కరణ తత్వాలు, కర్మ యోగ తత్వాలు ఇలా చాలా రకాలుగా కనిపిస్తాయి.

## 2.5.1 ఆధ్యాత్మిక తత్వాలు:

ఆత్మ జ్ఞానానికి సంబంధించినవి ఆధ్యాత్మిక తత్వాలు. జ్ఞాన మార్గం పరమాత్మ తత్వాన్ని తెలుపుతుంది. "జ్ఞానం అంటే తత్వ జ్ఞానం". పరమాత్మ యొక్క నిజస్వరూపాన్ని గ్రహించే జ్ఞానం. జీవుడు స్వానుభవంతో నేనే ఆత్మనని చాటి చెప్పగల జ్ఞానం. "అద్వైతుల దృష్టిలో ఆత్మ సాక్షాత్కారమే జ్ఞానం"[1]. కస్మిన్ విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాన భవతి" అని ముండకోపనిషత్తు. ఆత్మ ఒక్కటే నిత్యం-దేహం అనిత్యం. ఆత్మ నిత్యమనే నిత్యానిత్య వివేకమే జ్ఞానం. వేదాంత తత్వం తెలిపిన వాళ్ళు జ్ఞానం వలనే మోక్షం లభిస్తుందని చెబుతారు. ఆత్మ జ్ఞానానిక తత్వం అని పేరు.

"జ్ఞానము చేత నజ్ఞానము ద్రోసి
తాన్నే వెలుంగు తత్వమును గనవలెరా"[2]

అని చెప్పడం వల్ల జ్ఞానంచే తత్వార్థాన్ని తెలుసుకోవాలి, అని తెలుస్తుంది.

"తత్వ విచారణ యనగా జీవేశ్వర జగద్విచారణ"[3]

అంటే జీవుడే దేవుడనే జ్ఞానం తత్వార్థం వల్ల తెలుస్తుంది.

---

[1] ఎ. బాలకృష్ణారెడ్డి, జానపద పారమార్థిక గేయసాహిత్యం పుట -179.
[2] బి. పరబ్రహ్మకవి, పరిపూర్ణతత్వములు, పుట- 1.
[3] ఎ. రఘుమారెడ్డి, పల్లెపదాలు ప్రజాజీవనము, పుట- 185.

"జానపదులకు తత్త్వం అంటే ఏమిటో తెలియక పోయినా ఈ తాత్త్విక గేయాలకు బీజములు వారిలోనే కలవు" (1)

వేదాల, ఉపనిషత్తుల సారాన్ని శిష్యుల నోట విని వాటిని గేయరూపంగా అల్లుకొని పాడుకొంటున్నారు.

ఈవిధంగా ఆధ్యాత్మిక తత్త్వాలు ఆత్మనిత్యం అని శరీరం అనిత్యం అని చెబుతూ అనేక రకాలుగా కనిపిస్తాయి.

## 2.5.2. యోగ తత్త్వాలు:

"జీవాత్మను పరమాత్మతో అనుసంధించే సాధనం యోగం. యుజ్యతే అనేన ఇతి యోగః" అని యుజ్ధాతు నిష్పన్నమైన యోగ శబ్దానికి వ్యుత్పత్తి. మానవుడు పరమాత్మను చేరడానికి చేపట్టిన యుక్తిని యోగం అనవచ్చు.

విషయాదులందు మనస్సు లేని వారికి, సంతృప్తి గలవారికి సంతోష చిత్తునకు, ఆత్మనిష్ఠునకు, ఆత్మయందు అభిరుచిగలవారికి, ఆత్మ తృప్తిగలవారికి సులభంగా యోగం సిద్ధిస్తుందని యోగులు చెబుతారు.

యోగంలో పంచముద్రలు, సప్తచక్రాలను వివరిస్తూ, అనేక తత్త్వకీర్తనలు ఉన్నాయి. యోగ ప్రక్రియలోని భేదాన్ని బట్టి, తత్త్వాన్ని బట్టి నాలుగు రకాలుగా కనిపిస్తాయి. (1) రాజయోగం, (2) హఠయోగం, (3) సాంఖ్యయోగం, (4) కుండలిని యోగం వీటిలో ముఖ్యమయింది రాజయోగం.

"మంత్ర తంత్రములు లేక జీవేశ్వరుల రూపముల నెఱింగి జీవుడు పరమాత్మయందు జేరునట్లు మానసిక ధ్యానము చేయువచ్చు. ఇదియు జీవేశ్వరులను

---

(1) ఎ.రఘుమారెడ్డి, పల్లెపదాలు ప్రజాజీవనము పుట -186.

చేర్చు రాజయోగం"[1] తన్ను తాను తెలుసుకొనుటకు చక్కని సాధనం రాజయోగం.

ఈవిధంగా యోగాన్ని తెలియజేస్తూ, అనేక తత్వాలు ఉన్నాయి.

2.5.3. <u>వైరాగ్యవచనాలు:</u>

"వి రాగము యొక్క భావము వైరాగ్యము. రాగమనగా ఒకదానియందు కోరిక కలిగి ఉండుట. విరాగమనగా ఆసక్తి లేకుండుట. కనిపించే ప్రాపంచిక వస్తువులన్నీ అనిత్యాలని తలచి వాటిమీగల రాగాన్ని విడిచిపెట్టుటే వైరాగ్యం"[2]

ప్రకృతిలో కనిపించే వస్తువులన్నీ మాయ అని తెలియడం చేత, దేహం అనిత్యం అని తెలియడం చేత, సంసారం, ఇహపరమైన కోరికలు బంధ హేతువులని గ్రహించడం చేత, పురాణ శ్రవణం, పుత్ర, ధనాది నాశనం చేత వైరాగ్యం జనిస్తుంది. వైరాగ్యం కలగనిదే భక్తిగాని, జ్ఞానం గాని కలగదు. వైరాగ్యం పుట్టనిదే మోక్షం సిద్ధించదు. వైరాగ్యం పురాణవైరాగ్యం. ప్రసూతి వైరాగ్యం, శ్మశాన వైరాగ్యం అని సందర్భానుసారంగా అనేక రకాలుగా ఉన్నప్పటికి ముఖ్యంగా పేర్కొన దగ్గవి, దేహ వైరాగ్యం, సంసార వైరాగ్యం, వాంఛా విరక్తి అనేవి. ఈ విధంగా విరక్తిన కలిగించే వైరాగ్యవచనాలు ఎన్నో ఉన్నాయి.

ఉదాహరణకు భక్త రామదాసు రచించిన

"భళిరా వైరాగ్యమెంతో బాగైయున్నది
చంచలమైన మనసు నిశ్చలమై యున్నది"[3]

---

[1] బ్రహ్మ విద్యా దర్పణము, పుట - 369.
[2] ఎ. భాస్కరరెడ్డి, జానపద పారమార్థిక గేయ సాహిత్యము, పుట-237.
[3] పురిపండా అప్పలస్వామి (సంపా) రామదాసు కీర్తనలు.

త్యాగయ్య, సారంగపాణి మొదలయిన కవులు ఈ వైరాగ్య వచనాలు రచించారు.

## 2.5.4 మార్మిక తత్వాలు:

మార్మిక తత్వాలలో భావం స్పష్టంగా ఉండదు. అస్పష్టతతో ఏదో ఒక అవ్యక్తార్థం ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ "గీతములందు భావములు అంటీ అంటక చిక్కీ చిక్కక, దక్కీ దక్కక మనతో దాగుడు మూతలాడు చుండును"(1) ఆంగ్లంలో ఇలాంటి మార్మిక కవిత్వానికి "మిస్టిక్ పోయిట్రీ" అని పేరు. విమర్శకులు మిస్టిసిజమ్ మత, వేదాంతపరంగా పుడుతుందని అన్నారు. పరమాత్మ దివ్యతత్వాన్ని దర్శించడమే మర్మకవుల ధ్యేయమన్నారు.

మిస్టిక్ పోయిట్రీ గురించి చెబుతూ డా|| సి. నారాయణరెడ్డిగారు తమ సిద్ధాంత వ్యాసంలో మిస్టిక్ పోయిట్రీ అనగా ప్రధానముగా మత భక్తి, కవిత్వము వంటిదే, దానిలో మర్మత ఉండవచ్చు, ఉండకపోవచ్చు, మర్మత యున్నది భావ వ్యక్తీకరణకు సంబంధించిన గుణము మాత్రమే"(2) అని అన్నారు.

మార్మిక కవిత్వం వేదాలు, ఉపనిషత్తులలో కూడా ఉంది. వేదాంత విషయాలను గురుముఖంగానే నేర్చుకోవాలనే ఉద్దేశంతో వేదాంత విషయాలను నిగూఢంగా చెప్పినట్లు ఊహించవచ్చు. ఏగంటివారు, పోతులూరి వీరబ్రహ్మం, పూదోట లింగమూర్తి, ఎడ్ల రామదాసు మొదలైనవారు ఇటువంటి తత్వాలను వ్యాప్తి చేశారు. ఈ మార్మిక తత్వాలను బిచ్చగాళ్ళ నుండి తలనెరసిన తాతయ్యల దాకా పాడుకొంటారు.

---

(1) దువ్వూరి రామిరెడ్డి, కవికోకిల గ్రంథావళి-4 వ్యాసములు, పుట -74.
(2) ఆధునికాంధ్రకవిత్వము -సంప్రదాయములు -ప్రయోగములు, పుట-433.

2.5.5 కాలజ్ఞాన తత్త్వాలు:

కాలజ్ఞానం అంటే భవిష్యత్ జ్ఞానం. యోగవిద్య ద్వారా యోగులు భూత, భవిష్యత్తులు తెలుసుకొనేవారు. "కాల స్వరూపుడైన శ్రీ మన్నారాయణుని తత్త్వ జ్ఞానమే కాలజ్ఞానమని శ్రీ పూదోట మఠాధిపతులైన శ్రీ ఆనంద నాద స్వాములవారి అభిప్రాయం"[1]

"కాలమనగా భూతమును భవిష్యత్తుగా చెప్పుట. జరిగిన దానిని జరుగబోవు నదిగా చెప్పి తన కాలమును తాని వెనుక కేడ్చుకొనుట"[2] అని రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు వ్యాఖ్యానం చెప్పారు.

కాలజ్ఞాన తత్త్వాలన్నీ భవిష్యత్తులో జరగబోయే విషయాలను ఊహించిన గాన యోగ్యమైన గేయాలే.

నేడు లభిస్తున్న కాలజ్ఞాన తత్త్వాలలో వీరబ్రహ్మంగారి కాలజ్ఞాన తత్త్వాలకే అధిక ప్రచారం ఉంది. కాలమహిమ వల్ల ఒక్కో ప్రాంతంలో ఒక్కో విశేషం జరుగుతుందని, సంసారంలోను, సంఘంలోను అనేక మార్పులు జరుగుతాయని, వర్ణ సంకర మేర్పడి జనులు నైతికంగా దిగజారుతారని, క్షామం వస్తుందని చెబుతూ ఇన్ని జరిగినా భక్తులకు మాత్రం భయం లేదని అన్నీ జరిగిన తరువాత బ్రహ్మంగారు ధర్మాన్ని స్థాపించడానికి వీర వసంతరాయలుగా అవతరిస్తాడని చెప్పే తత్త్వ గేయాలు అనేకం ప్రచారంలో ఉన్నాయి.

---

[1] బి.రామరాజు, తెలుగు జానపద గేయ సాహిత్యము, పుట -426.
[2] బి. రజనీకాంతరావు, ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము, పుట -416.

2.5.6. <u>సంస్కరణ తత్వాలు:</u>

సంస్కరణ అంటే సంఘంలో ఉన్న అవకతవకలను సరిదిద్దడం. మూఢ విశ్వాసాలను, విగ్రహారాధన, కుల మత తత్వం, కర్మకాండలు మొదలైనవి మూఢ నమ్మకాలని చెబుతూ ఆత్మ జ్ఞానమే శ్రేష్ఠమని వాటి చెప్పే సంస్కరణ తత్వాలు అనేకం ఉన్నాయి. పోతులూరి వీరబ్రహ్మం, వేమన, సిద్దప్ప మొదలైన వారు ఈ సంస్కరణ తత్వాలను రచించారు.

ఈ విధంగా తాత్విక గేయాలు జీవనదుల వలె ప్రవహిస్తునే ఉన్నాయి ఈనాటికీ వీధులలో తత్వాలను పాడుతూ పొట్టపోషించుకునే వారు తెలుగుదేశంలో ఎందరో ఉన్నారు.

# లోక వ్యవహారంలోని తాత్త్విక గేయాలు

వేదాంతం, తత్త్వ ప్రబోధ పూరితం అయిన పాటలు లోక వ్యవహారంలో చాలా ఉన్నాయి. తెలుగునాట ఎందరో యోగి పుంగవులు జన్మించి ఎన్నో తత్త్వాలను ప్రబోధించారు. అవి చాలా ప్రచారం పొందాయి. వాగ్రూపంలో ఉన్న ఈ జానపద తత్త్వాలు ఆబాలగోపాలానికి ఇంపు గొల్పుతాయి.

"లోక వ్యవహారంలో ఉన్న ఈ తత్త్వాలలో కాలాన్ని బట్టి ఏగంటి వారి రచనలు ప్రాచీనమైనవిగా చెప్పవచ్చు. వస్తు గౌరవాన్ని బట్టి పరశురామపంతుల లింగమూర్తిగారి "సీత పాట" చాలా ఉత్కృష్టమయింది. నారాయణ శతకము, సీతారామాంజనేయ సంవాదము, రామ రామ శతకము, ఆత్మ బోధామృత తత్త్వాలు, తారకామృత సారము మొదలైనవి ముద్రిత గ్రంథాలుగా లభిస్తున్నాయి. ఇవికాక వాగ్రూపంలో వాడబడుతున్న తత్త్వాలు అనేకం వ్యవహారంలో ఉన్నాయి.

<u>ఏగంటివారి తత్త్వాలు:</u>

ఏగంటివారి తుమ్మెద పదాలు చాలా ప్రసిద్ధిపొందాయి. ఇవి చాలా ప్రాచీనమైనవి. ఈ పదాలలో పారమార్థిక విషయాలు మనోహరంగా వర్ణించబడ్డాయి. ఇవి ఏగంటి గ్రామంలో వెలసిన నంజేశ్వరునికి అంకితమివ్వబడ్డాయి.

శివ శివ యనవేలు తుమ్మెదా
శివుడంటి వినవేలు తుమ్మెదా
శ్రీ కంఠుడను పూవు తుమ్మెదా
మూడు లోకమ్ములాయెను తుమ్మెదా

సాకారమై యుండు తుమ్మెదా
పరమాకాంతమున జూడు తుమ్మెదా
ఆరు రేకులపూవు తుమ్మెదా
అది నేరుపే వాసనల తుమ్మెదా
వేరు సేయక నీవు తుమ్మెదా
శివు జేరి భజియింపవే తుమ్మెదా
అష్టదళముల మీద తుమ్మెదా
నీవంటి చరియించవే తుమ్మెదా"[11]

దీనిలో కొంత మర్మ కవిత్వముంది. శివుని మనస్సులో నిలిపి కొలవమని, అతన్ని శరణు వేడితే మేలు జరుగుతుందని, మనస్సును వివిధ వాసనలకు లోను కాకుండా ఆ శివుని చేరి కొలవమని ఈ తత్వంలో తెలియజేశాడు.

యాగంటి లింగా! అనే సంబోధనతో కూడిన ఏలపాట:

సూర్య సోమా వహ్ని నడుమా
శౌర్య మానే చిలుకా గంటి
సూర్య దీప్తికాయుచుండగా యాగంటి లింగా
చూడ చూడ శృర్య మౌగానా 'సూ'

ఇంటి గుండా చూచుచుండా
కంటి నుదయాగిరి వికోదను
సావు జేసె సంజ్ఞ తెలిసితె - ఓ - యాగంటి లింగా
సారమైన పుట్ట జేరునా 'సూ'

పాము పేరూ చెప్పు విషమూ
ఆధా కాదా కక్కగదరా
చీమ దొనుపోతు కడుపూన - ఓ - యాగంటి లింగా
దివసమున మింగి యుంటిరా 'సూ'

---

11. బి.రామరాజు. తెలుగు జానపద గేయసాహిత్యము. పుట -416.

ఆకాశాన కూసే కోడి
చీకటిలో పొద్దుం పొడిచే
- - - - ఓ యాగంటి లింగా
ఏకమ్మ వెన్నెల గాసేరా 'సూ'

కానరాని యడవిలోన
వానలేని వడుగు నుండే
వానలేని వడుగు మీదటా - ఓ - యాగంటి లింగా
వ్వారరాని అగ్ని పుట్టేరా 'సూ'

ఆకులేని అడవిలోన
తోకలేని మృగము బుట్టె
తోకలేని మృగమూ కడుపునా - ఓ - యాగంటి లింగా
ఈకలేని పక్షి బుట్టేరా 'సూ'

పుయ్యాలె మేన భూతి
వెయ్యాలె రుద్రాక్షలు
చెయ్యాలె శివుని పూజలు - ఓ - యాగంటి లింగా
కొయ్యా వాలె కర్మ బంధములూ [1] 'సూ'

ఇట్టి మర్మకవిత్వానికి పూర్తిగా అర్థం తెలియదు. ఈ విధంగా ఏగంటి వారు రచించిన తత్త్వగేయాలు కొన్ని ప్రచారంలో ఉన్నాయి.

వేమన యోగి తత్త్వంగా శ్రీవావిలాల సోమయాజులు గారు సేకరించిన తత్త్వాన్ని బి. రామరాజుగారు పొందుపరిచారు.

"జాతర జాతర సుమ్మీ
జాతర తేతుడు వేమన సుమ్మీ
వేదా తేతుడు వేమన సుమ్మీ

---

[1] బి. రామరాజు, తెలుగు జానపదగేయ సాహిత్యము, పుట -416.

వేమన చెప్పిన వేదము సుమ్మీ
వేద శాస్త్రములు వాదులు సుమ్మీ
వాదుల నోళ్ళకు బూదిదు సుమ్మీ
కన్నవారు మరి చెప్పరు సుమ్మీ
చెప్పిన నెవ్వరు చేయరు సుమ్మీ
చేసిన వారే సిద్ధులు సుమ్మీ" (1)

ఈ గేయంలో తన కాలంలో ఉన్న మతాచారాలను ఖండించిన విధము తెలుస్తుంది. వేమన మహాయోగి, ఆతడు వేదాలకు అతీతుడు. వేదాలు అసత్యమని అలాంటి వేదాలను గురించి చెప్పేవాళ్ళ నోళ్ళను మూయించమని వేమన ఈ గేయంలో తెలియజేశాడు.

'నారాయణా' అనే మకుటంతో సరళ శైలిలో అద్వైతామృతాన్ని ఆ బాల గోపాలానికి అందియే స్త్రీల పాట నారాయణ శతకం. నారాయణ శతకం పద్య కావ్యం కాదు. కానీ ఇది నారాయణా అనే మకుటంతో సాగుతుంది.

"శ్రీరామ హృదయేశ్వర భక్తజన
చిత్త జల రుహ భాస్కరా
కారుణ్య రత్నాకరా, నీవే గతి కావవే నారాయణా "శ్రీ రామ"

పాప కర్మముల జేసి నరక
కూపముల బడజాల నికను
నీపాద భక్తి యొసగి యొక్కదరి
జూపవే నారాయణా "శ్రీరామ"

---

(1) బి. రామరాజు, తెలుగుజానపదగేయ సాహిత్యము, పుట - 420.

దాన ధర్మముల జేయ నేరను
దాసులను బొగడనేర
నానేరముల దలపక దయచేసి
నన్నేలు నారాయణా "శ్రీరామ"

వేగి లేచినది మొదలు సంసార
సాగరంబున నీదుచు
మీగుణము నొకవేళను దలపగనె
మేలనుచు నారాయణా "శ్రీరామ"

ఎంత పాపాత్ముడైన మిమ్ముదలచి
కృతకృత్యుడౌను పుడమి
నింత పరుసము సోకిన లోహంబో
హేమమౌ నారాయణా [1] "శ్రీరామ"

నన్ను నీవే రక్షించు అని ఆ నారాయణుని స్తుతిస్తూ, ఇకనుండి పాపాలు చేయనని నీపట్ల భక్తిని కలిగించుమని, దానధర్మములు చేయక నీదాసులను పొగడక ఉన్నాను. నా నేరాలను మన్నించి నన్ను రక్షించు నారాయణా. లేచింది మొదలు ఈ సంసార సాగరంలో పడి ఈదడంతోనే సరిపోతుంది. నిన్ను గురించి తలచిన చాలు మేలు జరుగుతుందని తెలిసి ఈ మాయలో పడిపోతున్నానని ఎంత పాపాత్ముడైనా పరుషవేదిని తాకిన లోహం బంగారం అయినట్లు, నిన్ను తలచి మోక్షం పొందు తున్నాడు. ఈ గేయంలో తెలియజేసిన కవి పేరు మాత్రం తెలియదు. ఇంకను ఈ గేయంలో ఈశ్వర నిరూపణము, ప్రపంచ నిరూపణము, జీవాత్మ నిరూపణము

---

[1] బి.రామరాజు, తెలుగు జానపదగేయ సాహిత్యము, పుట - 420.

మొదలుకొని సాంఖ్య, తారక, అమనస్కముల గురించి చక్కగా తెలియజేశాడు. ఆత్మను గురించి వర్ణిస్తూ —

"అనల తప్తంబుగాదు జలమున మునిగి తడి జెందబోదు
అనిల శుష్కంబుగాదు నిరుపమంబని తెలుపు నారాయణా"[1]

అని చిన్న మాటలలో తెలియజేశాడు. చివరికి తనకి తత్వ రహస్యం తనకేమి తెలియదని చెప్పి తప్పించుకున్నాడు.

నారాయణ శతకమునకు అనుకరణము "రామ రామ శతకము". దీనిని వేంకట నరసింహాకవి రచించినట్లు తెలుస్తుంది. రెండింటిలోను వస్తువు ఒకటే అయినా రామ రామ శతకంలో పిండోత్పత్తి క్రమం వర్ణించ బడింది.

శ్రీలక్ష్మి ప్రాణ లోలా - మౌనిజన చిత్త తామరస ఖేలా
పాలాక్ష వినుతశీలా దయజూడు పరమేశ రామరామ "శ్రీ"

నిక్కమని సంసారము మదినమ్మి నీ స్మరణ జేయలేక
అక్కటా యముని కిపుడు పిట్టవలె జిక్కితిని రామరామ "శ్రీ"

తల్లిదండ్రాదులనియు మరి యన్నదమ్ములని నమ్ముకొనుచు
నెల్లకాలంబు మదిని నీ భక్తి నేమరితి రామరామ "శ్రీ"

మోసపోతిని గదయ్య, యికముందు దోచదే మందునయ్య
నీచాత్ముడను గావున లోన్మతి నాసలకు రామరామ"[2] "శ్రీ"

ఈ గేయంలో ఈ సంసారం నిత్యం అని నమ్మినే స్మరణ చేయక ఇప్పుడు యముని బారి పడ్డాను. తల్లిదండ్రులు, అన్నదమ్ములు అని వాళ్ళని నమ్ముకొని కాలమంతా

---

(1) బి. రామరాజు, తెలుగు జానపద గేయ సాహిత్యము, పుట-420.
(2) అదే పుట -422.

గడిచిపోయింది. నీ భక్తిని మరచిపోయాను. లేనిపోని ఆశలకు లోనై మోస పోయాను. నన్ను రక్షించి కాపాడు రామా! అంటూ కవి ఆత్మ నివేదన చేస్తు న్నాడు.

ఇలాంటివి సుదీర్ఘమయిన గేయాలు, శ్రీరామ నామ మహాత్మ్యము, నమ శ్శివాయ గేయామృతము, శ్రీరామగీత, వేదాంత కుమ్మెల కథ, వసిష్ఠవాక్యములు మొదలైనవి ఉన్నాయి.

వేమన తరువాత తెలుగుదేశంలో ప్రసిద్ధి పొందిన తత్త్వగేయకారుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి. ఈయన రాసిన కాలజ్ఞాన తత్త్వాలు జానపదులలో ఎక్కువ ప్రచారం పొందాయి. ఈయన విగ్రహారాధనను, జాతరలను, జాతి మత భేదాలను ఖండించాడు. వేమన యోగివలె ఇతడు కూడా అద్వైత వేదాంతార్థాలనే బోధించాడు.

"చెప్పలేదంటనక పొయ్యేరు
నరులార గురుని చేరి మొక్కితె బతుక నేర్చేరు "చె"

చెప్పలేదంటనక పొయ్యేరు
తప్పుదిదిగో గురుని వాక్యము
తప్పు తోవల బోవు వారిని చప్పరించి మింగుశక్తుల "చె"

తాకు తప్పులు తలచకున్నారు
తార్కాణమైతే యెక్కువతో తెలియనేర్చారు
బోక తోడుక తల్లిపిల్లలు జోడు బాడి యడవులందు
కాకిశోకము చేత ప్రజలు కాయగసరులు నమిలి చత్తురు "చె"
కకవేసియు ప్రాణ విడిచేరు

రాకాసి మూకలు కాకబట్టి కలవరించేరు
ఆకాశమే యొజ్జనౌను, ఆరుమతములు ఒక్కటౌను
లోకమందు జనులు అందరు, నీరు నిప్పున మునిగి పోదురు "చె"

అగలు విడిచి పొగలు దాటేరు
అదిగాక పట్టపగలు చుక్కలు చూచి భ్రమసేరు
భుగులు భుగులు ధ్వనులు వింటను పుట్టి యేగిన విస్మటౌను
దిగులు పడుచు ప్రజలశ చాల దిక్కులేని పక్షులౌదురు "చె"

పాతకూలు పడటగశిసేరు, పుణ్యాత్ములైన సాధకులు సంతరించేరు,
భూమి మీద ధూముధామలు పుట్టివెరిగి విస్మటౌను
రామరామ యనని వారలు, రాలిపోదురు తెలిసికొండి "చె"

కీడులైనను కూడవందూరు, ఒక గూడినప్పుడు యేడ
జాచిన వాడుకొందూరు
యేడు దీవులు యేక చక్రము నేలునూ బ్రహ్మాండమంతయు"[1] "చె"

"సద్గురుని చేరి దివ్యస్ఫూర్తిని పొంది లక్ష్యసాధనలో నానావిధ సాక్షాత్కారాలను పరిపూర్ణంగా తెలుసుకొని అలా చేయనిచో ఘోర దుఃఖముల పాలవు తారని లోకులకు హెచ్చరించుటే ఈ తత్త్వం లోని ఆశయం అని శ్రీ ఆనంద నాదస్వామి యభిప్రాయం[2]"

బ్రహ్మంగారి గోవింద పదమొకటిః

నడివీధినా ముందు నాటింతురా కొల్మి
నడి మండలామందు బాదింతురా సంధి

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) బి.రామరాజు, తెలుగుజానపదగేయ సాహిత్యము, పుట -428.
(2) అదే పుట -429.

బుద్ధి తెలియనట్టి కుక్కలను బట్టి

బంధించి బాకుల కుమ్మింతురా, శివ గోవింద గోవిందా!" (1)

ఈవిధమైన రచనలు వీరబ్రహ్మంగారివి. పదిపన్నెండువరకు ఉన్నాయి. ఈయన గేయాలలో ఎక్కువగా వార్మిక కవిత్వం ఉంటుంది.

బ్రహ్మంగారి శిష్యులలో ప్రసిద్ధిపొందిన వారు దూదేకుల సిద్ధయ్య. తన కులాన్ని గూర్చి ఎవరన్నా అడిగారో లేక నిందియారో తెలియదు కాని అతడు చెప్పిన తత్త్వం

ఏకులమని నను వివరమడిగితే
ఏమని తెల్పుదు లోకులకు
లోకులకు పలు గాకులకూ
దుర్మార్గులకూ యీ దుష్టులకూ "ఏ"

ఫాల భాగమున యీలలు బాడుము
భావముగన్నది నాకులము
మూలమున బుట్టిన దీకులము
ముట్టంటున బెరిగిన దీకులము
ముట్టులో శివుడు ముట్టులో బ్రహ్మం
ముగ్గురు మూర్తుల మూలము దెలిసింది కులము" (2) "ఏ"

ఈ గేయంలో సిద్ధయ్య తన పుట్టి గురించి, కులం గురించి తెలియజేస్తూ, కులాన్ని

---

(1) బి. రామరాజు, తెలుగు జానపద గేయ సాహిత్యము, పుట -429.
(2) అదే పుట -430.

నిరసిస్తూ, అందరూ పుట్టింది మట్టిలోనుంచే అని చెప్పి చక్కగా వివరించారు.

కాలజ్ఞాన తత్వాల వంటివే 'ఆత్మ బోధామృత తత్వములు' అనే పేరుతో ఒక సంకలనం ఉంది. దానిలో ప్రసిద్ధి పొందిన గేయం ఎడ్ల రామదాసుగారి "ఏమి జన్మంబేమి జీవనము" బిచ్చమెత్తుతూ తిరిగే సన్యాసులందరు ఈ గేయం పాడుతుంటారు. దీనిలో పిండోత్పత్తి క్రమం, నరజన్మ, సంసార మందలి దుఃఖం, విషయ లౌల్యము మున్నగు విషయాలు వర్ణించబడ్డాయి.

"ఏమి జన్మంబేమి జీవనము
ఈ మాయా కాయం బేమి జన్మం బేమి జీవనము 'ఏమి'
ఏమి జన్మంబేమి జీవన మేమి
శాశ్వతమేమి సౌఖ్యము
యేమి నా ప్రారబ్ధకర్మము స్వామినన్నిటు జేసి మరచెను 'ఏమి'
దండిగా భూమండలమ్మున ఒండొరుల గూడంగ శుక్లము
మెండుగా శోణితమ్ముపై బడ, అండమై గర్భమున నుండియు
పిండరూపము దాల్చుచుండు గదా అందులో శ్రమతలి
దండికైనను తెలియబడదు గదా - ఈ పిండకోశము
నిండుదినములు గండమే గదా
కొండగుహలో నుండు పగిదిని గుండె లదరుచు
దండమిడుకొని నిండు తొమ్మిది నెలలు
జాచుక యుండలేనని జననమైతి" [1] 'ఏమి'

---

(1) బి. రామరాజు, తెలుగు జానపదగేయ సాహిత్యము, పుట-432.

ఈ జన్మం, ఈ జీవితం ఏదీ శాశ్వతం కాదు. తొమ్మిది నెలలు మాతృ గర్భంలో పిండంగా ఉండి ఇక ఉండలేక ఈ నరజన్మమెత్తి, ఇన్ని కష్టాలు పడుతున్నాను. ఆస్వామి నన్ను మరిచాడు, అని ఎడ్మరామదాసు ఈ జన్మను నిరశిస్తూ, రాశాడు.

ఇలాంటిదే నారాయణ హరిదాసు రచించిన గేయం

జను లెనుబది నాల్గు లక్షలు చావు పుట్టుక లిక్కడా

యెవరు చేసిన వారి కర్మము లనుభవించే దక్కడా

తల్లిదండ్రులు అన్నదమ్ములు సతులు సుతులు ఇక్కడా

వెళ్ళిపోయెటప్పుడెవ్వరు రారు మనతో అక్కడా

పంచభూతము వలననే ప్రపంచమెన్నది యిక్కడా

అంచితంబుగ నామరూపము లేని స్థలముందక్కడా"[1]

అంటూ సాగే ఈ గేయంలో ఈ చావుపుట్టుకలు జరిగేది ఈ భూమిమీన. ఎవరు చేసిన పాపకర్మలు అనుభవించేది నరకంలో. తల్లిదండ్రులు, సతులు, సుతులు మొదల్గైన సంసార బంధాలన్నీ ఇక్కడ మరణించాక, మన వెంట ఎవరూ రారు. ఇవన్నీ తెలుసుకొని ఆ దేవుని స్మరించి మోక్షం పొందమని తెలియజేస్తున్నాడు.

<u>మరికొన్ని తత్త్వ గేయాలు:</u>

"మానాన్నాళ్ళ మమ్మటకు

మరిసేవు తూళ్ళేవు

మముందు గతి కానవే - చిలుకా - రామచిలుకా! "మా"

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) బి. రామరాజు, తెలుగు జానపద గేయ సాహిత్యము, పుట - 432.

ఏనాడో ఏతీరో

ఎవరు చెప్పగలరు?

ముందు గతి కానవే - చిలుకా - రామచిలుకా "మా"

ఊరికే ఉత్తరాన

ఊడలా చెట్లలోనా

ఉండాది నీయిల్లు - చిలుకా - రామచిలుకా "మా"

యీ యిల్లు యీ దొడ్డి

యిల్లాలు పిల్లలూ

ఏది శాశ్వత మమ్మ చిలుకా - రామచిలుకా "మా"

శత్రుల పుత్రులూ

రూపోళ్ళ చుట్టాలు

భార్య వెదకరా లంకె - చిలుకా - రామచిలుకా "మా"

నీ మేలు నీ మంచి

నీ వరము కానుకో

నీకు ఎవ్వరు లేరు చిలుకా - రామచిలుకా "మా"

యిల్లు యిల్లన్నావు

యిల్లు నాదన్నావు

యిందిలో ఏముంది చిలుకా - రామచిలుకా "మా"

కట్టులే సుట్టాలు

బట్టలే బంధువులు

మై బట్టరాముడే చిలుకా - రామచిలుకా" (1) "మూ"

ఈ గేయంలో మనస్సును చిలుకా అని సంబోధిస్తూ మాన్నాళ్ళండి పోయేదానికి మురిసి పోవద్దు. ఈ ఇల్లు పిల్లలు ఏదీ శాశ్వతం కాదు. శత్రువులే పుత్రులు. అప్పులిచ్చేవాళ్ళే చుట్టాలు. భార్య మెడకు లంకె. వీరిని విడిచి నీ మంచి చూసుకో. ముందు జన్మలేకుండా ఉండేందుకు ఈ ఇంటినీ, బంధాలను విడిచి ఆరాముణ్ణి ప్రార్థించి ముక్తి పొందమని తెలియజేశాడు కవి.

మరో చిలుక పదము.

మూణ్నాళ్ళ బులుపులకు

మురిసేవు భ్రమసేవు

ముందుగతి కానవే - చిలుకా

ఆరు పటములలోన

హంస మేడల్లోన

ఆటలాడే రామ - చిలుకా!

ఆటలేలా మనకు

పాటలేలా మనకు

మాట దెల్పు రామ - చిలుకా !

తొమ్మిది వాకిళ్ళ

ఈ తోలు కోటకు

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) ఎల్లోరా (గొడపర్తి భాస్కర్) మధుర కవితలు, పుట -494.

దిమ్మ దిరుగు రావు - చిలుకా !

తలుపు తీస్తే పిల్లి

హాయిగ వొస్తున్నాది

తప్పించుకో రావు -చిలుకా! (1)

ఈ గేయంలో మూడు నాళ్ళ ముచ్చట ఈ జన్మ. దీన్ని చూసి మురిసి పోవద్దు. ఈ కొద్ది రోజులుండి పోయే జన్మకు ఆటలు, పాటలు ఎందుకు. తొమ్మిది రంధ్రాలతో ఉన్న ఈ తోలు కోట తలుపు తీస్తే చాలు ప్రాణం ఎగిరి పోతుంది. దాని నుండి తప్పించుకో లేవు అని ఈ గేయంలో మార్మిక తత్వాన్ని బోధించాడు.

ఇంకను కొన్ని — (1) వెలిగి చెప్పెద బుద్ధి

చేకొని విను నేడు

చింత విడానుండు చిలుకా[2].

(2) చిలుకను పెంచాను

యెద ముద్దాడేను

కనుసైగ లేదయ్యె చిలుకా [3]

(3) చిలుకా పలుక దాయె

ఎవరు ఏమన్నారె నిన్ను

గూటిలోనా రావు చిలుకా

గురుని పాదం చెందెరా [4] ' చిలుకా'

(4) కొరింత పొదలోని కోరె మామిడి పండు

కోకిలా పాలయె చిలుకా [5]

---

(1) ఎల్లోరా మధుర కవితలు, పుట -528.
(2) " " పుట -497.
(3) " " పుట -514

(5) ఏదారి వచ్చితివో ఆదారినే పోవ
ఇక జన్మము లేదు చిలుకా [1]

(6) కాళ్ళను వేళ్ళను కనుపాప మొదలుగా
కర్మజేశె నిన్ను చిలుకా [2]

ఈ గేయాలలో చిలుకా అని జీవాత్మను సంబోధిస్తూ, ఈ శరీరం మాయ అని దీనిపై మోహం పెంచుకొని మోసపోవద్దని మార్మికంగా తెలియజేశారు. ఇలాంటి చిలుక పాటలు చాలా ఉన్నాయి.

మానవ శరీరాన్ని పడవతో పోలుస్తూ రాసిన ఈ గేయంలో

"పడవెళ్ళి పోతున్నది
ఓ భక్తులార!
పడవెళ్ళి పోతున్నది!!
భాసురమగు సంసార
భవ జలధిలో నుండి "పడ"
దీనిలో గొప్ప ప్రభువుండె గానరేమి
పంచ భూతములందు పంచివేసినా పడవ
గాంచగ నెన్నెదు గదులతో కూడున్న "పడ"
పాల్తెయ్యి పెరుగులతో మేత మేక మెరుగులతో
వాలాయముగా నెన్నో వస్తులూ కల్గియుండ.

---

(1) ఎల్లోరా మధుర కవితలు, పుట - 326.
(2) ,, ,, పుట -

కాలామను కింకరులు కనిపెట్టి ఈడ్చుచుండు "పడ"

చంద్ర సూర్యులాదిగా ఇంద్రాదు లెక్కరిగా

ముందుగా గణపతి ముక్కోటి దేవతలు

ఎందరో ఎక్కినారు ఇది ఏమి చోద్యమో "పడ"

చుక్కాని బ్రహ్మదండే, పడవకూ విద్య టక్కు

స్తంభముగా నుండే, గుణమ్మనను మైమాను గట్టి

తెరచాప గుడ్డ పెక్కు, కర్మమై మాను పెనుగాలి వీచుచుండ "పడ"

సత్యమై నట్టి జ్యోతి సొంపుగా వెల్గుచుండ

అబ్బబ్బ తేద్చుకోన ఔరౌరా! యనుచుండె "పడ"

మోహ జలధిలో నడుపుచూ ములిగి

పోకుండా బాహుబలముతో నూచుమా

ఆహా! విజ్ఞాన విరతి యని కళాసులు కూడ

సాహసమున హరిని పాడి

సోహమును గెయి వేయు (1) "పడ"

పయేంద్రియాలతో నిర్మాణమైన పడవ అనే ఈ శరీరానికి చుక్కాని బ్రహ్మ. ఎందరో దేవతలు ఎక్కారు. మనిషి చేసే కర్మలకు ప్రతిధ్వనిగా తెరచాప ఆడుతుంది. సత్యమనే జ్యోతి వెలుగుతుంటే పడవ పయనిస్తుంది. కాలమనే కింకరులు పడవను లాగుతున్నారు. మోహసముద్రంలో పడి ములిగి పోకుండా బాహు బలముతో

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) ఎల్లోరా, మధుర కవితలు, పుట -507

కలాసులు హరిని స్తుతిస్తున్నారు. అని ఈ గేయంలో చెప్పబడింది.

బ్రహ్మ మంటే ఏమిటో తెలుపమని ఈ గేయంలో తెలియజేస్తున్నాడు కవి.

"బ్రహ్మమేదో తెలుపరయా
బ్రహ్మజ్ఞులారా
భ్రాంతి లేకా జీవునికి
కర్మ రహితమైన మోక్ష
గతిని పొందుటందు కిప్పుడు "బ్రహ్మ"

యజ్ఞ కర్మములంట
యోగ యోగములు సమముగ జేసి
భావము నెరిగి నందుకు "బ్రహ్మ"

రేపు మాపు సంధ్య వార్చి
రచియించే ఓంకార మందూ
ఆహాంశ మెరగి నందుకు "బ్రహ్మ"
పొద్దెరిగి పొద్దున్న
లేచి పొద్దు చెప్పి
పంచాంగము న్యాయము
వే రెరిగినందుకు [1] "బ్రహ్మ"

ఈ గేయంలో కర్మ రహితమైన మోక్షాన్ని పొందడానికి ఏది అవసరమో జీవునికి తెలుపమని చెబుతూ యజ్ఞాలు, యోగాలు చేసి భావాన్ని గూర్చి తెలుసుకున్నారు. సంధ్యలు వార్చి, ఓంకారంలో ఉన్న విశిష్టతను తెలుసుకున్నారు. పంచాంగం గురించి తెలుసుకున్నారు. కనుక జీవునికి దేహం పట్ల భ్రాంతి

---

(1) ఎల్లోరా, మధుర కవితలు, పుట -512.

కలుగకుండా మోక్షాన్ని పొందే బ్రహ్మ పదాన్ని గూర్చి తెలుపమని ఈ గేయంలో చెప్పబడింది.

దేహం మాయ అని చెబుతూ —

మాయా కాయమురా
మమతలలో
పడి చెడితివి గదరా "మా"
అడియాసలతో పడుటే గాని
కట్టుకు పోయే దేమిటిరా జీవా "మా"
కట్టె బొగ్గులలో కాలేటప్పుడు
గవ్వ రాదురా నీ వెంబడి నీ
ఏటికి నీ యారాటంబింకా "మా"
ఎప్పుడో ఏమో ఎరుగుమురా
త్వరపడరా కడతేరెడు
గతి కనుగొనరా జీవా [1] "మా"

అనిత్యమైన ఈ శరీరం మాయలో పడి చెడితివి. అడియాస పడడమే గాని పొందే మేలు లేదు. ఈ శరీరం కట్టెలలో కాల్చాక మనవెంట చిల్లిగవ్వ కూడా రాదు. అలాంటి దానికోసం ఆరాటం ఎందుకు? ఈ శరీర బంధాల నుండి విముక్తి పొందడమెప్పుడో? త్వరపడి మోక్షం పొందడానికి మార్గం తెలుసుకోమని కవి ఈ గేయంలో హెచ్చరిక చేస్తున్నాడు.

---

1) ఎతోన్రా, మధుర కవితలు, పుట -513.

జవసత్వాలు ఉడిగి పోక ముందే మోక్షమార్గాన్ని తెలుసుకొని మేలుకొమ్మని జీవునికి హెచ్చరిక చేస్తున్న గేయం.

చేతిలో బెల్లం
వున్నంత సేపే
కాకి బలగమంతా
ఆ సేతిలో బెల్లం !
అయిపోగానే
ఎవరూ రారు వెంటా! "సేతి"
ఒంట్లో సత్తువ వున్నంతసేపే
ఉంది నీకు జంటా!
ఆ ఒంట్లో సత్తువ సన్నగిల్లితే
ఎవరు రారు వెంట "సేతి"
పెమిదలో నూనె వున్నంత సేపే
దివ్వె వెలుగు లంతా!
ఆ పెమిదలో నూనె అయిపోగానే
దీపమారు నంటా "సేతి"
ధన ధాన్యాలూ
భోగ భాగ్యములు
క్షణిక సుఖములంటు

నెరోన్ చేపలు నెట్టి పోగానే
కొంగలోల కంటా ! "సతి"

చేతిలో డబ్బు ఉన్నంత వరకే చుట్టాలు ఉంటారు. బంధువులు ఉంటారు. అది లేకపోతే ఎవరు రారు. ఒంట్లో శక్తి ఉన్నంతవరకే ఎవరైనా తోడు వస్తారు. అది కాస్త నశిస్తే ఎవరూ రారు. ప్రమిదలో నూనె ఉన్నంతసేపే దీపం వెలుగుతుంది. అది అయిపోతే ఆరిపోతుంది. ఈ ధనధాన్యాలు, భోగ భాగ్యాలు క్షణికమైనవి. చెరువులో చేపలు అయిపోతే కొంగలు కూడా వాలవు. అలాంటిదే ఈ జన్మ. దీనిపై మోహాన్ని విడిచి మోక్షం పొందడానికి మార్గం తెలుసుకోమని చెబుతున్నాడు.

బ్రతికుండగా చేసే పనులకు తరువాత శిక్ష అనుభవించవలసిందే నువ్వే అని చెబుతూ!

తెలిసి తెలియక నేవు
చెడిపోకే మనసా
నీ తలపు రావమని షైనా
నిలుపవే మనసా!
అరువారిని కూడి
కులకాకే మనసా
నీవారూ మూడై పోకు

---

ఎల్లోరా, మధుర కవితలు, పుట -518.

ఆ ర్యురోగ్య మనసా !

సిరి సంపదలు చూసి

మురియకే మనసా!

ఇది తెరచాటు బొమ్మలాట

తెరువాలె ఓ మనసా!

ఆలే బిడ్డల చూసి

అతి మోహ పడకే

నీ కన్నె జన్మములు

వారేదే ఓ మనసా!

వర్భావాలపేక్ష

పడబోకే ఓ మనసా!

నీ పరలోకా యమ బాధా

పడతేలే ఓ మనసా!

ఉన్నవారిని చూసి

ఉబ్బకే ఓ మనసా!

పరతత్త్వ మార్గంబా

గనగాన వే ఓ మనసా! [1]

తెలిసుండీ తప్పులు చేసి పరలోకంలో బాధలు పడవద్దు. మంచి మార్గం కనుగొని మోహాన్ని విడిచి బ్రతుకు. అని రూపచీ విషయాన్ని నేడే జీవనికి నూరిపోస్తుంది. ఈ తత్త్వం.

---

(1) ఎల్లోరా, మధుర కవితలు, పుట -519.

"నిచ్చ నిచ్చగాల మెల్ల బుచ్చక

సచ్చి దానందమైన శివుదలచవె మనసా"(8)

ఈ గేయంలో కూడా మనసును హెచ్చరిస్తూ, శివుని తెలుసుకొని బ్రతకమని తెలియజేస్తున్నాడు కవి.

చిల్లర దేవుళ్ళని నమ్మితే మనస్సు చెడిపోతుందని ఈ క్రింది తత్వంలో తెలియజేస్తున్నాడు కవి.

చిల్లర రాళ్ళకు

మొక్కుచు నుంటే

చిత్తము చెడిపోను ఒరే ఒరే!

చిత్తము నందున

చిన్మయ రూపుని

చూచుచు నుండుట సరేసరే!

ఒక్క పొద్దులని

యుండుచునుంటే

ఒకరుగ చెడుదువు ఒరే ఒరే!

ఏకమైన రూ

వైష్ణవ మూర్తిని

చూచుచునుండుట సరే సరే!

బాధ గురువుల

---

(8) పి. లీలావతమ్మ, అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు, పుట-55.

పంచను చేరితె
భావము చెడునుర ఒరే ఒరే!
భావ మందున
బ్రహ్మ శాంతిన
చూచుచునుండుట సరేసరే!
భూములు ఆడవులు
తిరుగుచు నుంటే
బుద్ధులు చెడెనుర ఒరే ఒరే!
బుద్ధిలో వుండే
పున్నమ చంద్రుని
చూచుచు నుండుట సరేసరే[1]!

మనస్సులో ఒక్క చిన్మయరూపుడయిన ఆ హరిని తలచమని చెబుతూ ఒక్కడిగా ఉంటే చెడిపోతావు. అందరితో కలసి ఉండి ఆ వైభవ మూర్తిని చూడమని నీళ్ళలో మునిగి గొణిగితే నిలకడరాదని నిశ్చలంగా ఉండి ఆ నిర్మల జ్యోతిని చూడమని బాధలు పెట్టే గురువుల వద్ద చేరితే మనసు చెడుతుంది. మనసులో బ్రహ్మను చూడగలిగితే మంచిది. అడవులు, ఊర్లు పట్టుకొని తిరిగితే బుద్ధి చెడుతుంది. బుద్ధిలో ఆదేవుని చూడగలిగితే మంచిది అని ఏది మంచో జీవులకు ఈ తత్త్వంలో కవి ఉద్బోధిస్తున్నాడు.

---

(1) ఎల్లోరా, మధుర కవితలు, పుట -530.

జ్ఞానం ఎలా పొందాలో తెలియచేస్తున్నాడు ఈ తత్త్వంలో

నూరిపోసే మందు కాదు

నూరు వరహాలిస్తే రాదు

కరుణాగురుని కరుణ చేతను

భాడియలో కడతేరే మందు "నా"

కన లేరు, కొనలేరు, తినలేరు

యీ మందు కనుగొని తిన్నవారికి

గడియలో కడతేరే మందు "నా"

అక్కలా చెల్లెండ్లు గురువును

అందరూ భావించు

మందు పెక్కుగలదు

తిన్నవారికి తక్కువేమీ

లేదు మందు "నా"

జ్ఞాన ముక్తి విరాగములను

పానము సరియియు మందు

తాను నేనని వాద భేదము

కలడం బండియె మందు [1] "నా"

జ్ఞానం కలిగించడానికి మందు ఉంది. అది నూరి పోసేది కాదు. నూరు వరహాలిచ్చినా రాదు. గురువు కరుణతో పొందగలం. దీనిని చూడలేము,

---

(1) ఎల్లోరా, మధుర కవితలు, పుట -532.

నలేము, తినలేము. దీనిని తెలుసుకొనే వారికి ఘడియలో మోక్షం వస్తుంది. ానం, ముక్తి, వైరాగ్యాలలో సమానమైన భావాన్ని కలిగియే మందు. తాను నేను నే భేదం ఆ మందుకు లేదు. అని కవి తన తత్త్వంలో తెలియజేస్తున్నాడు.

చందమామ అనే సంబోధనతో ఉన్న తత్త్వం.

చందమామ చందమామ చందమామ

ఈ సంధి తెలిపే జ్ఞానులెవరే ..

జంట నాగస్వరము లాది ..

పాముని పాదు పెకలించాలి ..

తొమ్మిది వాకిళ్ళ మూసి ..

పాముని పట్టవలెను ..

కాయమనే పుట్టలోను ..

మాయగాని మెలగి యుండు ..

భక్తియనే కట్టుకట్టి ..

యుక్తి చేత పట్టవలెను ..

దేహి దేహముల సందు ..

తెలియకుండ చుట్టుకుంది ..

అజప మంత్ర ధ్యానము చేత ..

అఖండ కళలతో వెలుగుచుండు ..

పాము పట్టె యోగి ఎవరె                    చందమామ

అతని పేరె సిద్ధ గురుడె [1]                    ,,

ఈ తత్త్వంలో మార్మికత ఉంది. ప్రాణాన్ని పాముతో పోల్చి శరీరాన్ని పుట్ట లోను పోల్చి ఆ శరీరం అనే పుట్టలో ఉన్న పాము అనే ప్రాణాన్ని బయటికి తీసుకురావడానికి దానికి మోక్షం కలిగించడానికి ఒక్క సిద్ధ గురునికే సాధ్యం అవుతుంది అని కవి తెలియచెప్పాడు.

ఈ శరీరం ఒట్టి మాయ అని ఈ తత్త్వంలో చెబుతున్నాడు.

ఒట్టిదే మాయా శరీరం

గుట్టు తెలుసుకోనరయా

బట్ట బయల్మైనట్టి శాశ్వత

బ్రహ్మమును గనుగొనరయా                    "ఒట్టి"

ఉన్నదేదో లేనిదేదో

ఊహ తెలుసుకోనరయా

కన్నతల్లి తండ్రిగురువుల

కరుణ చూడరమయా!                    "ఒట్టి"

ఎన్ని విద్యలు ఎన్ని పూజలు

ఎన్ని నేర్చిన నేమరయా

కల్ల సంసారంబు లంబడి

---

(1) ఎల్లోరా, మధుర కవితలు, పుట - 533.

కాసు వీసము రాదయు "ఒట్టి"
ఎల్ల బాంధవులన్నదమ్ములు
ఎందరుండిన నేమి రాయ
తల్లిపోయినాడు ఎవ్వరు
తనకు సాయము రారయా! "ఒట్టి"
వేరు లేని చెట్టుకి ఒక
పేరు లేని పండయా
పండు గన్నా వారికిది
పేము దేరె పోనవా ! [1] "ఒట్టి"

ఏది శాశ్వతం ఏది అశాశ్వతమో తెలుసుకొండి. తల్లి, తండ్రి, గురువులను ఆదరణతో చూడండి. ఎన్ని విద్యలు నేర్చి ఎంత జ్ఞానాన్ని సంపాదించినా సంసారం అనే భ్రాంతిలో పడితే పొందేది ఏమీ లేదు. ఎంతమంది అన్నదమ్ములు, బంధువులు ఉన్నా తల్లిదండ్రులు పోయేక ఎవరూ నిన్ను చూడరు. ఇది తెలుసుకొని ఈ మాయా శరీరాన్ని విడిచి శాశ్వతమైన ఆ బ్రహ్మ జ్ఞానాన్ని పొందమని ఉపదేశిస్తున్నాడు.

ఈ విధంగా తెలుగుదేశంలో ఎందరో యోగి పుంగవులు జన్మించి ఎన్నో తత్వాలను ప్రబోధించారు. "మన తెలుగుదేశంలో పరికించి చూస్తే గ్రామానికో సిద్ధపు, నగరానికో బ్రహ్మం ఉన్నారనిపిస్తుంది. పేరుతో కొందరు, అజ్ఞాతంగా

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) ఎల్లోరా, మధుర కవితలు, పుట -520.

కొందరు, ఎదుటి వ్యక్తి మీద, కాకి మీద, చిలుక మీద, చెట్టుమీద, కమెండ్ల మీద ఎన్నోరకాలుగా రచనలు చేసినట్టు కనిపిస్తున్నాయి." [1]

ఈ తత్వాలను చదివినా విన్నా మనకు కూడా వయసు మళ్ళిన తరువాత జీవితం మీద విరక్తి కలిగి ఆ దివ్య ప్రబోధం వలన మనకి తెలియకుండానే మనలోకి వేదాంతం ఒక్కసారిగా వెల్లువలా వెల్లుబికి వస్తుందని చెప్పవచ్చు.

---

(1) ఎల్లోరా మధుర కవితలు పుట -493.

# అన్నమాచార్యుని తాత్త్విక గేయాలు

తెలుగు సాహిత్యంలో పదకవితకు ఒక ప్రత్యేక స్థానముంది. పద్య కవిత పండితులకు పరిమితం. పదకవిత పామర జనులను ఉత్తేజ పరుస్తుంది. ఇలాంటి పదకవితకు పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు. "తాళ్ళపాక వారి పదకవిత తెలుగు తల్లికెనలేని మణి భూషణ నికరం"[1]. సంకీర్తనా చార్యుడుగా, హరికీర్తనా చార్యుడుగా, పదకవితా పితామహుడుగా కీర్తింపబడిన అన్నమాచార్యులు ముప్పై రెండు వేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలు రచించాడు. ఈ అధ్యాత్మ సంకీర్తనల్లో తాత్త్విక గేయాలు ఒక భాగం.

అన్నమయ్య పుట్టుకతో స్మార్త బ్రాహ్మణుడు. గురువు నేర్పిన సంస్కారం వల్ల వైష్ణవుడయ్యాడు. ఇతనికి భక్తి పుట్టుకతో అలవడింది. దానికి ఒక పద్ధతి నేర్పింది విశిష్టాద్వైతం. దీక్ష పొందిందే తడవుగా "మతి రామానుజ మతమె నాకును చతురత మెరసిన సంధ్య"[2]. అని తనకు గల ధర్మం, కర్మం అన్నీ దానిలోనే ఉన్నాయని నమ్మిన భక్తుడు అన్నమయ్య.

మతాలు ఎన్నో పుడుతున్నాయి, పోతున్నాయి. కాని శ్రుతి, స్మృతి ప్రమాణంగా నిలిచిన మతాలు మూడే. ద్వైతం, అద్వైతం, విశిష్టాద్వైతం. జీవాత్మ పరమాత్మలు శాశ్వతంగా వేరు వేరని చెప్పింది ద్వైతం. జీవాత్మ పరమాత్మకు దశాభేదమే కాని వస్తువు ఒకటే అనేది అద్వైతం. జీవాత్మ పరమాత్మలు ఒక్కటే

---

(1) ఎస్. గంగప్ప, తెలుగులో పదకవిత, పుట -32.
(2) ఎమ్. సంగమేశం, అన్నమాచార్య సాహితీ కౌముది.

అయినా వాటి సంబంధం శరీర శరీరి భావము కూడినది. శరీరి ప్రధానం. శరీరం అప్రధానం. శరీరం శరీరిని ఆశ్రయించి ఉంటుంది; అని చెప్పేది విశిష్టాద్వైతం. ఇదే అన్నమయ్య మతము.

ఈ మతాన్ని అనుసరించి జీవుడు దేహం ఇంద్రియాల కంటే విశిష్టమైనది. అది జ్ఞానాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది. ఈశ్వరుని నియమానికి లొంగినవాడు జీవుడు. ఆతడు శేషి, జీవుడు శేషం. మరణించాక ఈశ్వరుని చేరి జీవుడు సుఖిస్తాడు. కాని దీనికి అడ్డు సంసారం. అది మాయ. ఈ మాయకే ప్రకృతి అని కూడా పేరు. ఈశ్వరుని సృష్టి కనుక ప్రకృతి మాయ అయినా నిత్యం. ఈశ్వరుడు పురుషుడు, ప్రకృతి స్త్రీ. దీనిలో జీవునికి గల మమకారమే ఈ బంధానికి కారణం. ఈ మాయలో జీవుడు చావు, పుట్టుకలను ఆరోపించుకొని పడరాని పాట్లు పడి కర్మవల్ల బాధపడుతూ ఉంటాడు. ఆ రెండింటి అర్థాలను చక్కగా తెలుసుకొని అన్నమాచార్యులు సంకీర్తనలను రచించాడు. జన్మము దానికి సంబంధించిన రోగ, నరక, పునర్జన్మలు, జ్ఞానము దానిని పొందడానికి తగిన జ్ఞాన-ధ్యాన భక్తి, యోగ సంకీర్తనాది క్రమము ఇవన్నీ అన్నమయ్య సంకీర్తనలలో విపులంగా చర్చించబడ్డాయి.

<u>తత్త్వ గేయాలు:</u>

ఈ తత్త్వాలనే వైరాగ్య పదాలని కూడా పిలుస్తారు. ఇవి తుమ్మెదా, జీవా, చిలుకా, మనసా, హంసా, కర్మమా, చదువు, సంసారమా, సుండే, తగులు మొదలయిన వేదాంత సంబంధి పదాలతో సాగుతాయి.

51) <u>జీవాత్మకాలు</u>:- వేదాంతంలో పరమాత్మ చర్చ తరువాత ప్రాధాన్యం వహించేది జీవాత్మ చర్చ. అన్నమాచార్యులు విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించాడు. కనుక ఆ మతం ప్రకారం జీవాత్మ, పరమాత్మ ఒక్కటే అయినా శరీర, శరీరి భావంతో కూడి ఉంటుంది. శరీరి ప్రధానం, శరీరం అప్రధానం. అన్నమయ్య ఈ మతం ప్రకారమే తన సంకీర్తనలలో జీవాత్మను జీవా, జీవుడా, జీవులు అని సంబోధిస్తూ వ్రాశాడు.

నాట.

ఎవ్వరెవ్వరి వాడో యీ జీవుఁడు చూడ
నెవ్వరికి నేమౌనో యీ జీవుడు "ఎ"

ఎందరికి గొడుకుగాఁడే జీవుడు వెనక
కెందరికి దో బుట్టుఁడే జీవుఁడు.
యెందరిని భ్రమయించఁడే జీవుడు దుఃఖ
మెందరికి గావించఁడే జీవుడు "ఎ"

యెక్కడెక్కడ దిరుగఁడే జీవుడు వెనక
కెక్కడో తన జన్మమీ జీవుడు
యెక్కడి చుట్టము దనకు నీ జీవుడు యెప్పు
డెక్కడికి నేఁగునో యీ జీవుడు "ఎ"

ఎన్నఁడును జేటు లేనీ జీవుఁడు వెనక
కెన్ని దేహములు మోవఁడే జీవుడు
యెన్నఁగల తిరు వేంకటేశు మాయల దగిలి
యెన్ని పదవుల బొందడే జీవుడు "ఎ" (1-97)

అన్నమాచార్యుల తత్త్వ చింతనకి తార్కాణం ఈ సంకీర్తన. ఈ జీవుడు ఎవరివాడో? ఎవరికి ఏమౌతాడో? ప్రాణం ఉన్నంత వరకు అందరికి అన్నీ అయినా జీవుడు మరణించాక ఎవరికీ ఏమీ కాడు. ముందు జన్మలలో ఎందరికో కొడుకు అయ్యాడు. ఇంకెందరికో తోడపుట్టిన వాడు అయ్యాడు. ఎందరినో తన బాంధవ్యంతో భ్రమింపచేశాడు. విగత జీవుడై ఈ జీవుడు తన వారందరికీ దుఃఖం కలిగించాడు. ఈ జీవుడు తన ఉనికికి ఆధారం దొరక్క ఆత్మ రూపంలో అనేకలోకాలలో వెతుకుతూ తిరిగాడు. తన జన్మ ఎక్కడో తెలియని వాడు. తనకు తెలియకుండానే ఎన్నో జన్మలెత్తాడు. తను ధరించిన దేహానికి కూడా ఏమీ కాడు ఈ జీవుడు. దేహం శిథిలమై నశించగానే జీవుడు మాయువలన మళ్ళీ జన్మనెత్తుతాడు. పరమాత్మ అయిన వేంకటేశ్వరుని దయువుంటే ఈ జీవుడు అమరత్వాన్ని పొందగలడని అన్నమాచార్యులు ఈ సంకీర్తనలో తెలియజేశాడు.

దేవ గాంధారి.

మేలు లేదు తీలు లేదు మించే నిదె హరిమాయ
కాలమందే హరి గంటి కైవల్య మొకటే "ప"

సురలును జీవులే నసురలును జీవులే
ధరనిందు బ్రకృతి భేదమే కాని
సురలకు స్వర్గ మసురులకు నరకము
పరగ నీ రెంటి గతి పాపపుణ్యములే "మేలు"

పొలతులు జీవులే పురుషులు జీవులే
తలఁప భావ భేదములే కాని
బలిమి స్వతంత్రము బరతంత్ర మొకరికి
యెలమి నిందులో జెల్లు హీనాధికములే "పొలు"

రాజులును జీవులే రాసి బంట్లు జీవులే
పూజతో సంపద చెల్లు దొకటే వేరు
సాజపు శ్రీవేంకటేశు శరణమొక్కటే గతి
బాపు గర్మ మెండొకటి బంధమోక్షములు "పొలు"

2-78

ఈ సంకీర్తనలో మంచి చెడు అనేవి ఆ విష్ణుని మాయలు. ఆ మాయను సరైన కాలంలో తెలుసుకో గలిగితే కైవల్యాన్ని పొందవచ్చుని, దేవతలు జీవులే నరులు జీవులే. వారు ఉండే ప్రదేశాలే వేరు. ఈ భేదం వలన దేవతలకు స్వర్గం, నరులకు నరకం ఎందుకు? ఎవరు చేసిన పాప పుణ్యాల వలన వారికి అది ప్రాప్తిస్తుందని, స్త్రీలు జీవులే పురుషులు జీవులే. శరీర భేదం వలన పురుషులకు స్వాతంత్ర్యం ఉండి స్త్రీలను హీనంగా చూడడం ఎందుకు? రాజులూ జీవులే వారిని కొలిచే బంట్లు జీవులే సంపద ఒక్కటే ఇద్దరికీ భేదమని జీవులందరూ ఒక్కటే అయి నప్పుడు ఈ భేదాలు ఎందుకని జీవులు కర్మ నుండి, బంధాల నుండి మోక్షం పొందడానికి శ్రీ వేంకటేశ్వరుని శరణు వేడడమే గతి అని అన్నమాచార్యులు తెలియజేశాడు.

దేసాళం.

జీవునికి నిటు బుద్ధి చెప్పవయ్యా హరి నీవు
కావకపోరాదు మాకు గల యంతర్యామివి "ప"

షెప్పె వెదురుకట్ల బంచదార వుండగాను
చేపట్టి యడిగి తెచ్చి చే దు తిన్నట్లు
వ్రాపల్కైన చేతిలోనే పుణ్యములు వుండ గాను
పాపములు చలిరుంటా బట్ల బోయ్యా జీవుడు "జీవ"

యింటిలోనే నవరత్నా లెన్నియైనా నుండ గాను
కంటగించి గాజు బూస గట్టుకొన్నట్లు
వెంటనే హరి నామాలు వేయి వేల్నె వుండగా
జంట నితర మంత్రాలు జపియించే జీవుడు "జీవ"

చేసుకొన్న యిల్లాలు చేరువనే వుండగాను
వేసరక వెలయాలి వెతికినట్లు
యేసుల శ్రీ వెంకటేశ మేదాస్యమే వుండగా
వాసి బరుల గొలువనే వడి గోర జీవుడు "జీవ"

(2-103)

ఈ కీర్తనలో జీవునికి మంచి బుద్ధిని కలిగించమని ఎప్పటికైనా నీవే కదా మాకు గతి అని ప్రార్థిస్తూ, ఎదురుగా తీయని పంచదార ఉండగా కావాలని అడిగి తెచ్చుకొని చేదు తిన్నట్లు, పుణ్యం చేసుకోవడానికి అవకాశం ఉండగా పాపాలను

మూటగట్టుకోవాలని చూస్తాడు ఈ జీవుడు. ఇంట్లో నవరత్నాలు ఉండగా గాజు పూసలకు పాకులాడినట్లు, ఆ హరిని స్తుతించడానికి వేయి వేల నామాలు ఉండగా వేరే ఏవో ఇతర మంత్రాలను వల్లిస్తాడు, జీవుడు. కట్టుకున్న భార్య ఇంటిలో ఉండగా వెలయాలి కోసం వెతికినట్లు, కొలవడానికి వేంకటేశ్వరుడు ఉండగా ఇతరులను కొలవాలని అనుకుంటాడు జీవుడు. అని అన్నమాచార్యులు జీవుని తత్వాన్ని వివరించాడు.

దేసాక్షి

మాపుగే మరణములు రేపులే పుట్టువులు
చాపలాలు మాని విష్ణు శరణను మనసా "మా"
చాలునంటే ఇందుకంటే చాలును జన్మమునకు
చాలకున్న లోకమెల్ల చాలదు
వలిన యా యాస వెట్టివాని చేతిరాయి
చాలు నింక హరి నిజ్జె శరణను జీవుడా "మాపు"
పాటకున్న పశువాలై బడగలదు మనసు
పాటితే జవ్వనమున బట్టరాదు
మీటిన నేరు కొద్ది దామెర యింతె యింతి చూడ
జాజ విడిచి దేవుని శరణను జీవుడా "మాపు"
సేయకున్న గర్వము శ్రీపతి సేవనే మండు

సేయ బోతే గాలమెల్లా నేనా నేన

వోయయ్య యిది యెల్లా వుమి నా కేవపుతాలు

బాయుల శ్రీవేంకటేశు శరణను జీవుడా "మాపు"

{2-157}

ఈ సంకీర్తనలో రేపు పుట్టి మాపటికి నశించే ఈ జన్మపు చపలత్వాన్ని విడిచిపెట్టి ఆ విష్ణు మూర్తిని శరణు వేడు మనసా! అని చెబుతూ ఎంతో కొంత చాలు అనుకుంటే సరిపోతుంది. చాలదు అనుకుంటే లోకమంతా ఇచ్చినా చాలదు. ఈ ఆశ పిచ్చివాడి చేతిలోని రాయి లాంటిది. అది ఎవరికి తగులుతుందో తెలియదు. అందుకని అలాంటి వెర్రి ఆశను విడిచి హరిని శరణు కోరుము జీవుడా! అని చెబుతూ ఈ మనస్సు కోరికల వైపు పరుగులు తీయకుండా చూడు లేకపోతే దానిని ఆపలేము. గట్టును దాటిన ప్రవాహాన్ని ఆపడం ఎలా సాధ్యం కాదో అలాగే ఈ మనస్సును కట్టి వేయడం సాధ్యం కాదు. కనుక ఆ హరిని శరణు వేడు జీవుడా! కర్మలు చేయకుండా ఉంటే శ్రీపతిని సేవియు. అలా చేయకపోతే ఈ కాలమంతా వృథా అవుతుంది. కనుక ఆ వేంకటేశ్వరుని శరణు వేడి మోక్షాన్ని పొందమని జీవునికి ఉద్బోధిస్తున్నాడు అన్నమాచార్యులు.

ముఖారి.

సులభపు మార్గములు చూపిరానే మున్నడగాను

బలు ప్రయాసపు కర్మ బద్ధులైరి జీవులు "ప"

శ్రీపతి భక్తియను నేటి చింతామణి వుండ గాను
యేపున మోస పొయ్యేరు యేలో జీవులు
దేపట్టి నామాంకితపు సిద్ధర సముగలిగి
కోపుల నుడిగి పనిగొనరేలో జీవులు "సుల"
అక్కడనే శరణా గతినే వోడవుండగాను
యెక్కి భవవార్ధి దా టరేలో జీవులు
తక్కర దాస్యమనేటి ధనము దమకుండఁగా
లెక్కించి కూడపెట్టుకోలేరు యేలో జీవులు "సుల"
అట్టి శ్రీ వేంకటేశు డంతరాత్మై వుండ గాను
పట్టి కొలువరేలో షెపై జీవులు
పట్టపు హరి దాసులు ప్రత్యక్షమై వుండ గాను
యిట్టె వారి కృప చేరుటెన్న డో యీ జీవులు "సుల"

{ 3-279 }

ఈ సంకీర్తనలో మోక్షాన్ని పొందడానికి సులభ మార్గాలు ఉండగా ప్రయాసపడి కర్మ బద్ధులు అవుతున్నారు జీవులు. శ్రీపతి భక్తి అనే చింతామణి ఉన్నా దానిగురించి తెలుసుకోలేక పోతున్నారు., ఈ జీవులు. తెలుసుకొని ఆ నామాన్ని స్మరించి ముక్తిని పొందరెందుకో ఈ జీవులు! శ్రీ వేంకటేశ్వరుని శరణాగతి అనే ఓడ ఉంది దానిలో ఎక్కి ఈ మనస్సు అనే సముద్రాన్ని దాటరెందుకో ఈ జీవులు! ఆ భగవంతుని సేవించడం అనే సంపద ఉండగా దానిని తెలుసుకొని

ముక్తి అనే ధనాన్ని ఎందుకు కూడబెట్టుకోలేరు ఈ జీవులు. శ్రీ వేంకటేశ్వరుడు అంతరాత్మలో ఉండగా తెలుసుకొని కొలవరెందుకు? ఈ జీవులు. హరిదాసులను నమ్మి ఆ దేవుని కరుణను పొందే దెప్పుడో? అని అన్నమాచార్యులు జీవులను హెచ్చరిస్తూ, వారికోసం ఆవేదన చెందుతున్నాడు.

ఏమి తెలిసె గాని యీ జీవుడు
నేమమున్న నెరవిద్య నేరడాయ "ప"

(1-123)

ఈ తత్త్వంలో జీవుడు కపటాలే నేర్చుకుంటాడు గాని నిజమైన సుఖమంటే ఏమిటో తెలుసుకోడని, కర్మలలోనే బ్రతుకుతుంటాడు గాని ఆ హరినామాన్ని స్మరించి అమృతాన్ని పొందడని, మార్గం మొదట, మధ్యన ఉండక చివర్లలో తిరుగుతుంటాడని, కడుపు నింపుకోడానికే చూస్తాడు గాని తిండికొరత లేని పనిలో చేరడని మాయలలోనే ఉండి పోతున్నాడు గాని ఈ జీవుడు వేంకటపతిని తెలుసుకొని మంచి దారిలోకి చేరడం లేదని అన్నమయ్య జీవులను గూర్చి బాధపడుతున్నాడు.

తరువాత "చపలాది రోగము సంసారము నేడు" (1-132)

"ఇందునందు దిరుగుచు నెవ్వరి వాడఁడవుగాక" (1-215)

"ఛీ ఛీ వివేకమా చిత్తపు వికారమా" (2-13)

"గుజ్జుల గట్టని తేరుకొంక కిండ్లైనా దారి" (2-

"ఇంకా నొద్దిమమా యుల వెజ్జ దప్పియేమ" (3-175)

"ఎలికె వీందరికి యీ దేహభూమి నేడి" (3-217)

"నారాయణుండ నే నావము వేసి" (3-494)

మొదలైన తాత్త్విక గేయాలలో జీవులకు ముక్తి మార్గం తెలుసుకోమని కామ, క్రోధ, లోభ, మోహాది దుర్గుణాలకు లోబడవద్దని కోరికలను విడిచి ఇంద్రియ నిగ్రహం కలిగి వైరాగ్యాన్ని ఆశ్రయించమని ఆ వేంకటపతిని సేవించి ముక్తిని పొందమని అన్నమాచార్యులు జీవులకు ఉద్బోధిస్తున్నాడు.

2. <u>మనసాత్మకాలు:</u> సహజంగా మహాత్ములైన వారు ఎదుటి వారికి నీతులు, సందేశాలు చెప్పడానికి ముందే తమ మనస్సుకు తామే బోధించుకుంటారు. అలాగే అన్నమాచార్యులు కూడా తన మనసుకు బోధించుకున్నాడు. ఇవి అందరి మనస్సులకు వర్తిస్తాయి. వైరాగ్యసాధనకు కావలసిన ప్రధాన గుణం మనసులోని చంచలత్వాన్ని అరికట్టడం. ఇంద్రియాలన్నీ చపలమైనవే. అందులో మనసనే ఇంద్రియం అన్నిటినీ మించినది. మనసు వశమయితేగాని ఇంద్రియాలను అరికట్టడం కుదరదు. కళ్ళు మూసుకొని, చేతులు కట్టుకొని కూర్చున్నా మనసు మాత్రం ఏవో విషయాలను తలచుకొంటూ ఏకాగ్రతకు భంగం కలిగిస్తూనే ఉంటుంది. అందువల్లనే ఆచార్యులు అయిన వారందరూ మనసును జయించాలని ఉద్బోధచేశారు. భక్తులు అప్పుడప్పుడు ఇలాంటి చపలత్వానికి లోబడి పట్టుతప్పి పతన భీతితో అల్లాడి, ఎవరికి చెప్పుకోవాలో తెలియక చివరికి ఆ మనసునే అనేక విధాల సంబోధించి వేడి, వేసరుతూ ఉంటారు. అన్నమయ్య కూడా ఇదే పద్ధతిని అవలంబించాడు.

భూపాళం.

మదియించిన యేనుగును మావటీడు దిద్దినట్లు
త్రిదశ వంద్యుడ నీవే తిప్పగదే మనసు "ప"

నేరము సేసిన వాడు నిక్కపుదేలికె గని
తారి తారి యిందు నందు డాగిన యట్లు
తీరని పంచేంద్రియాలదిమ్మరియై తిరిగాడి
కోరి నీ భక్తిఁ యుంటే కొలువదు మనసు "మది"

పగసేసుకొన్నవాడు బలువుంద నమ్మలోన
వెగటు జాగరములు వేగించినట్లు
మిగుల వేద మార్గము మీరి పాపమున జిక్కి
జిగిసినను జేరుమంటే జింతించే మనసు "మది"

నిరుపేదయైన వాడు నిధానము వొడగని
గరిమభ్రమసి యట్టే కాచుకున్నట్లు
యిరవై శ్రీ వేంకటేశ యిట్టె నిన్ను బొడగని
వెరపున నీ గుణాలు వెదకని మనసు "మది"

§3-107§

ఈ గేయంలో అన్నమయ్య మనస్సును సంబోధిస్తూ, మదియించిన ఏనుగును మావటివాడు ఎలా లొంగదీసుకుంటాడో అలాగే ఈ మనసును నన్నెప్పు మరలియమని శ్రీ వేంకటేశ్వరుని ప్రార్థిస్తున్నారు. నేరాలు చేసినవాడు యజమానిని చూచి భయంతో

అక్కడక్కడ దాక్కున్నట్లు ఈ మనసు పంచేంద్రియాలలో స్వేచ్ఛగా సంచరించి నేనేద నిలువకుండా దాగుకుంటోందని పగబట్టిన వాడు ఎప్పుడు వచ్చి ఏయేస్తాడో అని భయంతో జాగరణ చేసినట్లు వేదమార్గాన్ని వదిలిన మనస్సు నన్ను చేరలేక పోతుందని నిరుపేదయ్యిన వాడు నిదానంగా పైకి రావడానికి ప్రయత్నించాలని ఒక్కసారిగా ధనవంతుడు కావాలని భ్రమపడకూడదని అలాగే ఈ మనస్సును నిదానంగా శ్రీ వేంకటపతిపై నిలిపి మహిమను తెలుసుకోమని తన మనస్సునకు ఉపదేశిస్తూ ఇతరులకు బోధిస్తున్నాడు.

దేసాళం.

ఒడ విడిచి వదర వూరకేల పట్టేవు
గొడగడుగ నడుమనే కురిసీనో మనసా "ప"

చిత్తము లోపల నున్న చింతామణి యీ హరి
యిత్తల గోరిన వెల్లా నియ్యఁగాను
తత్తరించి తలఁచక దవ్వుపోయి పరులకు
దెత్తివై యులసోక్ష దెరిచేవో మనసా! "ఒడ"

కన్నులెదుటనే హరి కల్పవృక్షమై యుండి
మన్నించి లోక మెరఁగ మనుప గాను
యెన్ని వలసిన మరి యీతనికే యడుగక
కన్నవారి నేలడుగ గటకటా మనసా "ఒడ"

శ్రీ వేంకటేశుఁడే మన చేతి పరుసమై యుండి

తావున నిహపరాలు తానియ్య గాను
భావించి యొక్కక వేరుబుద్ధుల్మైన జీవులను
దావతి పడుచునేల తగిలేవో మనసా! "ఓడ"

( 3-196 )

ఈ గేయంలో ఓడ విడిచి వదరిడుట లనే సామెతలా కాకుండా తెలిసి మంచి మార్గంలో ప్రయాణించమని మనసులో ఉన్న ఈ హరి చింతామణి లాంటి వాడు. కోరిన వన్నీ ఇవ్వగలడు. ఇక పరులను బాధించడం ఎందుకు? హరి కల్పవృక్షమై ఎదుటే ఉండగా విడిచి కన్నవారిన్ కష్టపెట్టడం ఎందుకు అని ప్రశ్నిస్తూ, ఆ వేంకటేశ్వరుడు చేతిలో పరుసవేదిలా ఉండి ఇహపర సౌఖ్యాలను తానే కలుగజేస్తుండగా తెలుసుకోలేని జీవులు పర సౌఖ్యాలను తానే కలుగజేస్తుండగా తెలుసుకోలేని జీవులు వేరే విషయాల పట్ల బద్ధులవుతున్నారని తన మనస్సునకు చెబుతూ ఇతరులను కూడా తెలుసుకోమని ఉద్బోధిస్తున్నారు అన్నమాచార్యులు.

శుద్ధ వసంతం.

లేదందు వల్ల దెలిసి యున్నదికిని
నీ దయనాపై నిండిన గాని "ప"
అరయఁగ బ్రహ్మంపు మాలపడి నలువలె
అరుదగు వైరాగ్య మాలపడదు
తరుణుల రతిమతిఁదలచిన యటువలె
ధరన్ సాకారము దలఁచదు మనసు "లేదం"

గొనకొను యర్థము గోరిన యటువలె

కొనయుగు మోక్షము గోరదు

తను భోగములకు దగిలిన యటువలె

తనిసి నీ కథలకు దనియదు మనసు "లేదం"

చలమును పాపము చవిగొన్నటువలె

సలలిత పుణ్యము చలిగాదు

సులభ శ్రీ వేంకటేశు డనే మహిమిది

గలిగితివి నాకు గలుగదు మనసు "లేదం"

(3 - 213)

ఈ సంకీర్తనలో వేంకటేశ్వరుని ప్రార్థిస్తూ నీ దయలేక పోతే నాకు ఎప్పటికి తెలివిరాదని, ప్రపంచ విషయాల అలవడినట్లు ఆరుద్మైన వైరాగ్యం అలవడటం లేదని స్త్రీల శృంగార కేళిపై ఆశక్తితో ఉన్న మనస్సు నీ రూపాన్ని తలచడం లేదని చివరివరకు జీవించడానికి ఇష్టపడుతుండే గాని మోక్షాన్నికోరడం లేదని, శరీర భోగాలపట్ల ఆసక్తి తప్పనీ మహిమలను తలచడం లేదని కావాలని పాపాలను చేస్తున్న ఈ మనస్సు పుణ్యం చేయడానికి ఇష్టపడడం లేదని ఈ మనస్సును మార్చి మంచి దారిలోకి తేవడం ఒక్క ఆ వేంకటేశ్వరునికే సాధ్యం అవుతుందని ఇతరులకు కాదని, అన్నమయ్య తన మనస్సును సంభోదిస్తూ చెబుతున్నాడు.

ఇంకనూ,

"ఎండలోని నీడ యీ మనసు"

అనే గేయంలో మనస్సు ఎక్కడెక్కడ ఎలా ప్రవర్తిస్తుందో తెలియజేశాడు అన్నమయ్య.

మలహరి

కంటిమా గాదు వింటిమా గాదు కడు బెడగు మనసు
యింవరాదు పంవరాదు యెట్టిదో యీ మనసు "ప"

పట్టఁ బసలేదు చూడ బయలుగాదే మనసు
నెట్టన బారుచునుండు నీరుగాదే మనసు
చుట్టి చుట్టి పారుకుండు జుట్టమూగాదే మనసు
యిట్టనెదుటనే వుండు నేటిదో యీ మనసు "కంటిమా"

రుచులెల్ల గాను పించు రూపు లేదు మనసు
పచరించు నాసలెల్లఁ బసిఁడిగా దేమనసు
యిచట గరఁగదు రాయి గాదు మనసు
యచట నచట దాన యేటిదో యీ మనసు "కంటిమా"

తప్పక నాలో నుండు దైవము గాదు మనసు
కప్పి మాట గట్టదు గాలి గాదు మనసు
చెప్పరాని మహిమల శ్రీ వేంకటేశు దలఁచి
యిప్పుడిన్నిట గెలిచె నేటిదో యీ మనసు "కంటిమా"

§2-21§

ఈ గేయంలో మనసు ఎలాంటిదో చెబుతున్నాడు అన్నమాచార్యులు. ఈ

మనసు కంచూ కాదు పెంకూ కాదని, దీనిని ఎంచలేమని, పంచలేమని, పట్టు కుందామంటే ఆకారం లేదని, చూదామంటే కనిపించదని ప్రవహిస్తుంది కదా అనుకుంటే నీరూ కాదని, ఈ శరీరంలో పట్టి ఉంచడానికి చుట్టమూ కూడా కాదని ఎట్టి ఎదుటే ఉన్నట్టే ఉంటుంది ఈ మనసు. రుచులు తెలిసినా రూపం లేనిదని, ఆశ పడడానికి బంగారం కాదని ఎక్కడా కరగదని అలాగని రాయి కాదని అంతటా తాన్నే ఉంటుందని నాలో ఉన్న దైవము కూడా కాదు ఈ మనసు. మూట కట్ట డానికి గాలి కాదు. ఎలా ఉన్నా ఆ వేంకటేశ్వరుని మహిమలను మనస్సులో తలచి ముక్తిని పొందమని అన్నమాచార్యులు చెబుతున్నారు.

తరువాత : "భావములో నా బాహ్యము నందును"
(3-561)

"పారకు వీ వో మనసా పంతము విడమకుమీ మనసా"
(1-188)

మొదట్నించీ గేయాల్లో మనస్సు విషయ సుఖాల వల్ల కష్టాలు, నష్టాలే తప్ప సుఖం ఉండదని తెలిసి కూడా మరల వాటిమీదే పరుగులు తీస్తుందని ఆవేదన పడి, అలాంటి మనస్సుకు వేంకటపతిని దలచి వేసారకుండా ఉండమని అన్నమయ్య బోధించాడు.

3) దైవమూ:- అన్నమాచార్యులు దైవాన్ని ఉద్దేశించి భారమంతా అతనిమీనే వేసి తాను నిమిత్త మాత్రుడనని కేవలం ఆదేవుని సృష్టి కనుక తాను రాతి బొమ్మనని, తోలు బొమ్మనని అతడు ఎటులిష్టమైతే అటు తిరిగే కీలు బొమ్మనని తనను ఉద్దేశించి

చెప్పుకున్నప్పటికీ ఇది సమస్త జీవులకు వర్తిస్తుందని తెలియజేశాడు అన్నమయ్య.

-ముఖారి-

ఏమి నెఱఁగని నా కేడ పుణ్యము
తామసుండ జన్మ మందర నన్నుదైవమా "ప"

పాతకపు చేతులనే పట్టి నిన్ను బూజింతు
ఘాతకుఁడ నాకు నెక్కడి పుణ్యము
చేతనము బొది సేయు చిత్తము నేదికాన
రాతి బొమ్మ జన్మ భారము నేది దైవమా "ఏమి"

పూనిన యింగిలి నోర నొప్పగు నిన్ను బొగడు
హీన జంతువునకు నాకే టి పుణ్యము
తేనె పూసి నేవిట్ల దిప్పుగానే తిరిగేది
మాని బొమ్మ జన్మో నా మతిలోని దైవమా "ఏమి"

జాలి బడి సంసార జలధిలో మునిఁగేది
కుళఁడ నాకే టి లేకువ పుణ్యము
పాలుపోసి పెంచిన నాపాలి వేంకటేశునే
తొలి బొమ్మ జన్మో కాతువుగాని దైవమా "ఏమి"

|| 1 - 286 ||

పుణ్యం అంటే ఏమిటో తెలియని నాకు పుణ్యం ఎక్కడి నుండి వస్తుంది. నేను తామసుడను ఎన్నో పాపాలు చేసిన చేతులతో నిన్ను పూజించిన దుర్మార్గుడను,

ఎంగిలి నోటితో నిన్ను పొగిడిన హీనమైన జంతువును, ఎప్పుడూ సంసార సాగరంలో పడి ఈదులాడే నాకు పుణ్యం ఎలా వస్తుంది స్వామీ! నీచేతిలో తోలుబొమ్మను నేను నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యమని భగవంతునికి మొరపెట్టు కుంటూ పశ్చాత్తాప పడుతున్నాడు.

-ధన్నాసి-

ఎఱఁగక వేసారు నీల జీవుఁడు
మొఱసి నిండు కున్నా డు మే టి యీ దేవుడు "ప"

వూరకే పరాక్కైనట్టుండును దేవుఁడు
నారుకొన మతిలో దన షైనే చింత
గారూన మరి పలుకని యట్టే వుండును
యీ రీతి మాటాడింప వా డిన్నిటా నితడే "ఎఱ"

యొందు లేని యట్టే వుండు చూచితే దేవుఁడు
చెంది లోక శరీరియై చెలరే గని
అందరాక యొక్కడాను అడ గినట్లనే యుండు
యిందరి భోషింపేవాడు యెప్పు డూ నితడే "ఎఱ"

చేరి లోనుగా నెట్టుండు శ్రీ వేంకటేశ దేవుఁడు
కోరిన వరములిచ్చు గురుతుగాను
వారక యలమేల్మంగ వల్ల భు డిట్టి దేవుఁడు
యీ రూపుతో నుండు నిందరిలో నితఁడే "ఎఱ"

[2 - 344]

ఈ సంకీర్తనలో జీవుడు తన మనస్సులోనే ఉన్న దేవుని గుర్తించక వెతికి వెతికి వేసారి పోతుంటాడు. ఏమీ పట్టనట్టుండే దేవుడు జీవుని గురించే చింతిస్తుంటాడు అని, ఎంత పిలిచినా పలుకనట్టు ఉండి మళ్ళీ తనే మాట్లాడిస్తుంటాడని, ఎక్కడ వెతికినా లేనట్టు ఉండి మళ్ళీ లోకమంతా తానే నిండి ఉంటాడని, ఎవరికీ అందనట్టు ఉండే తనే అందరినీ పోషిస్తూ ఉంటాడని కోరిన వెంటనే వరాలనిచ్చు ఆ దేవుడు అలమేలు మంగకు పతి రూపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరుడని అన్నమాచార్యులు చెబుతున్నాడు.

తరువాత – "మెచ్చు మెచ్చుకుంటే మాను, మంచి నేనాడకమాన"

(2 - 150)

"ఎంత పాపకర్మమాయ యింత వింతచింతలాయ"

(1 - 126)

"ఏమి వలసిన నిచ్చు నెప్పుడైనను"

(1 - 172)

మొదలైన సంకీర్తనలు అన్నమాచార్యులు దైవాన్ని సంబోధిస్తు రచించాడు. ఈ కీర్తనలలో అన్నింటికీ మూల పురుషుడు ఆ వేంకటేశ్వరుడే అని కోరిన వెంటనే వరాలనిచ్చి జీవులను ఆదుకొని ముక్తిని కలిగించగలడని తెలియజేశాడు అన్నమాచార్యులు.

4) <u>తుమ్మెద పదాలు</u>:- తుమ్మెదకు ఆరు కాళ్ళుండడం వల్ల ఈ పేరువచ్చింది. మనిషి మనసులో కామక్రోధాది అరిషడ్వర్గాలుంటాయి. తుమ్మెదలు ఏవిధంగా రకరకాల పువ్వుల మీద, మాలిన్యాల మీద వాలుతూ ఉంటాయో అదే విధంగా జీవుడు

ఇహలోకంలోని మిష మిష మెరుగులకు లోబడి చెడుగుణాలు అలవరుచుకొని నశించి పోతుంటాడు. ఈ సామ్యం వల్లనే తత్వకవులు మనసును తుమ్మెదతో పోల్చి తుమ్మెదా! అనే సంబోధనాంత పదాలను రచించి వుండవచ్చు.

అన్నమాచార్యులు వ్రాసిన తుమ్మెద పదంలో మనసనే శ్రీ వేంకటేశ్వరుని కూడా తుమ్మెదా అనే సంబోధించాడు.

తొల్లింటి వలెగావు తుమ్మెదా ఇంక
వొల్లవుగా మమ్మునో తుమ్మెదా "ప"
తొరంపు రచనల తుమ్మెదా కడు
దూరవు గొందులే తుమ్మెదా
దూరినా నెరగవు తుమ్మెదా మమ్ము
వోరగా చూడకు వో తుమ్మెదా "తొల్లి"
తేలి ప్రాయపు మిండ తుమ్మెదా కడు
తేలిచవు చేగలే తుమ్మెదా
తొలకరి మెరుగులే తుమ్మెదా ఇంక
ఉలికేవు మముగని వో తుమ్మెదా "తొల్లి"
దొరవు వేంకటగిరి తుమ్మెదా మా
తురుముల వెనకవు తుమ్మెదా
దొరకెను చనవులు తుమ్మెదా ఇంక
ఒరులెరింగిరి గదవో తుమ్మెదా "తొల్లి"

[4-9]

ఈ గేయంలో అన్నమాచార్యులు తమెప్పుడూ ఆ వేంకటేశ్వరుని సంబోధిస్తూ, మేము మును పటిలా లేము ఇకనైనా మమ్మల్ని కాపాడమని ఈ మనసు అనే తుమ్మెద ఎన్నో సందులు గొందులు తిరిగినా అసలు తత్వాన్ని తెలుసుకో లేక పోతోందని, యౌవనం శాశ్వతం అనుకొని ఆ రోజులలో ఎన్నో చెడ్డపనులు చేసిన తొలకరి మెఱుగులాంటిది ఈ యౌవనం అని తెలుసుకొని ఉలుకు వాని నేషనే మనస్సు నిలుపు తానని మమ్మల్ని రక్షించమని అన్నమాచార్యులు ఆ వేంకటేశ్వరుని ప్రార్థించాడు. ఈ గేయంలో జీవాత్మ, పరమాత్మలకు ఐక్యాన్ని చెప్పాడు అన్నమాచార్యులు.

5) <u>చిలక పదాలు</u>:- చిలుక కాయులు, పండ్లనే తింటుంది. చిలక పవిత్రతకు ఒక ప్రతీకగా చెప్పవచ్చు. చిలక పదంలో కూడా అన్నమయ్య జీవాత్మ, పరమాత్మలను ఇద్దరిని 'చిలుకా' అని సంబోధించి సంకీర్తనలు రచించాడు.

జీవాత్మమై యుండు చిలుకా నీ
వావలికి పరమాత్ముడై యుండు చిలుకా "ప"
ఆత్మమను పంజరములోన నయ్యమున నుండినా
చేతనే పెనగిన చిలుకా
జాతిగా గర్మపు సంకెళ్ల బడి కాలం
జేత బేడ్మై తిలే చిలుకా "జీవా"
ఖ్యాతిగా జదువులు పగలు రేలును నా
చేత నేరిచినట్టి చిలుకా
రీతిగా దేహపు రెక్కల చాలున నుండి
నీతుకోరువ లేని చిలుకా "జీవా"

బెదరి అయిదుగురికిని భీతి బొందుచు గడు
ప్రదరంగ జాతమే చిలుకా
అరయులయ్యిన శత్రువారు గారికి గాక
అడివి పడుదుమే నవు చిలుకా "జీవా"
వదలకిటు యాహార వాంఛనట పదివేలు
వదరులు పదరేటి చిలుకా
తుదలేని మమతలు తోరణమ్ము సేసినా
తో గూడి మెలగిన చిలుకా "జీవా"

ఈ గేయంలో ఆత్మ పంజరంలో కర్మపు సంకెళ్ళ చే బంధింపబడి కాలం చేత పేదన్నిన రాత్రి, పగలు అనే భేదం లేకుండా చదువులు నేర్చుకుంటూ దేహం వాటున దాగి, పంచభూతాలకు, అరిషడ్వర్గాలకు బెదరిపోతూ ఆహార వాంఛను వదలక మమతల తోరణాలలో చిక్కుకున్న జీవాత్మను చిలుకా అని సంబోధిస్తూ, ఆ తోరణాల నుండి బయటికి రావడానికి ప్రయత్నియమని

నీవన నెవ్వరు నేనన నెవ్వరు
నీవే నేన్నై యుందు చిలుకా
శ్రీ వేంకటాద్రిశు చిత్రములో నుండి
సేవియుకొని గట్టి చిలుకా "జీవా"
దైవ మానుషములు తలపించి యెప్పుడు నా
తలంపున బాయని చిలుకా

యమియును నిజముగా వివియు టి కనినాకు

నెజిగియి నటువంటి చిలుకా "జీవా"

(1 - 50)

పరమాత్మను ఉద్దేశించి నీవు, నేను వేరు కాదని వేంకటగిరిమీద, నా మనస్సులోను ఉండేది నీవే అని ద్వైతాన్ని, మానుష భావాన్ని తలపింపజేస్తూ, ఎప్పుడూ నువ్వు నాతలపునే ఉంటావు అని ఈ లోకంలో ఉన్న ఆకర్షణలన్నీ మనస్సును చలింప జేసేవేగాని నిజాలు కావని నేను నీవల్లనే తెలుసుకున్నాను. అని పరమాత్మతో చెప్పు కొన్నాడు. ఈ విధంగా జీవాత్మ, పరమాత్మలు రెండింటికి ఐక్యాన్ని సాధించాడు అన్నమాచార్యులు.

6) <u>హంస పదాలు</u>:- "ఇది సోహం యొక్క వికట రూపం. సహజంగా విజ్ఞానానికి గుర్తు తెలుపురంగు. హంస తెల్లనిది, కాబట్టి విజ్ఞానానికి ప్రతీకగా ఈ పదాన్ని వాడుతారని చెప్పవచ్చు. హంసకు పాలు నీళ్ళను వేరు చేసే శక్తి ఉంది. విశిష్ట జ్ఞానం పొందిన వారు హంస నామధేయులు అవుతారు. రామకృష్ణ పరమ హంస మొదలయినవారు"[1] జీవాత్మ పరమాత్మల తత్వాన్ని అర్థం చేసుకున్నవారు హంసలే కాబట్టి 'హంస' అనే పదానికి ఉన్న విశిష్టత వల్ల అన్నమాచార్యులు విశిష్టాద్వైతి కనుక జీవుని తత్వాన్ని బాగా తెలిసినవాడు కనుక జీవుని హంసా అని సంబోధిస్తూ రాశాడు.

-కాంబోధి-

దిబ్బలు వెట్టుచు దేలిన దిదివో

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు -పుట -59.

ఉబుసు నేడిన్నే నొక హంసా "వ"
ఆనమున గదలు విహారమ్మె నెలమై
మానరి వున్న దిదేహొక హంసా
మనీయెడి జీవుల మానససరసుల
మునికి నున్న దిదివొక హంసా "దిబ్బలు"
పాలు పడిన యీ పరమ హంసములు
హొలినను దిదివొక. హంసా
తడవి రోమ రంధ్రంబుల గుడ్లు
నడుగక పొదగ నొక హంసా
కడు వేడుక వేంకట గిరి మీదట
నొడలు వెంచెనిది యొక హంసా "దిబ్బలు"
§1 - 16§

ఇందులో కూడా అన్నమాచార్యులు 'హంస' పదాన్ని జీవాత్మ పరమాత్మ లిద్దరిని సంబోధిస్తూ రాశాడు. ఒక హంసపాలు నీళ్ళను వేరుచేసి పాలను ఆరగించడం, రెండవ హంస ప్రాణుల మానస సరోవరాలో విహరించి మంచి చెడుల్ని వేరుచేసి మంచిని స్వీకరించడం, ఒక హంస గుడ్లను పెట్టి రెక్కలో దాచుకొని పొదిగితే రెండవ హంస ఒక్కో రోమ కూపం నుంచి విశ్వసృష్టిని ఆవిష్కరించడం చేస్తుంది. ఇందులో మొదటి హంస జీవుడు అయితే రెండవ హంస వేంకటేశ్వరుడు.

7 §<u>సంసారము</u>:- అన్నమాచార్యులు భక్తికి కావలసినంత గానే సంసారం పట్ల వీరక్తుడు. అతడు ఇద్దరాండ్రను కట్టుకున్న సంసారి. తాపురాకమ్మే నిల్చిన

నీటి బొట్టువలె సంసారాన్ని సాగిస్తూనే సంగరహితుడనిపించుకొన్నాడు.

భైరవి -

సడి బెట్టె గటకటా సంసారము చూడ
జడధిలోపలి యీత సంసారము "ప"
జమునోరిలో బ్రతుకు సంసారము చూడ
చమురు దీసిన దివ్వె సంసారము
సమయించు చెనుదెవ్వులు సంసారము చూడ
సమరంబులో నునికి సంసారము "సడి"
సందిగట్టిని తాడు సంసారము చూడ
సంది కంతలతోవ సంసారము
చందురుని జీవనము సంసారము చూడ
చందమే వలెనుండు సంసారము "సడి"
చలువలోపలి వేడి సంసారము చూడ
జలపూత బంగారు సంసారము
యిలలోన తిరు వేంకటేశ నీ దాసులకు
చలువలకు గడుచలువ సంసారము "సడి"

(1 - 199)

అన్నమాచార్యులు సంసారం పట్ల తన ఆవేదనను ఈ కీర్తనలో పేర్కొన్నాడు. ఈ సంసారం, సముద్రంలో పడి ఈత కొట్టడం లాంటిదని, నూనె తీసిన దీపంలాంటిది ఈ సంసారం. ఎప్పుడు ఆరిపోతుందో తెలియదని ఏసమయంలో ప్రాణం పోతుందో

తొలియని యుద్ధరంగం వంటిది ఈ సంసారం అనే భార్యా భర్తలనే బంధాన్ని కన్నీన తాడులాంటిదని సందులలో తిరిగదని చలువలోపలి వేడి ఈ సంసారం, పూతపూసిన బంగారం లాంటిది ఎప్పుడు వదిలిపోతుందో తెలియదని వేంకటేశ్వరుని దాసులకు మాత్రం ఈ సంసారం చలువకు మరింత చల్లదనం కలిగిస్తుందని అన్నమాచార్యులు సంసారం పట్ల తన అభిప్రాయాన్ని పేర్కొన్నాడు.

ఒక్కటి తరువాత వేరొకటి కాచుకుండు
చక్కెదెర నాటకము సంగతి సంసారము "ప"

వొండె నాపద దీరితె నొండె సంపద్మైనా వచ్చు
అండనెన్నడు దీరదు హరి దలంచ
తండోప తండమ్ములై తలపోపుల పనులు
చండిపెట్టి పనిగొను సంసారము "ఒక"

పాపమొల్ల నంటేను బలుపుణ్యమై తగులు
యు పొద్దు దీరదు హరినిటు దలంచ
పోప నన్నా బోదు పూరకమైన బనిగొను
చాపకింది నీరువలె సంసారము "ఒక"

పగలెల్లా నలసితే షికొను రాతిరి నీవు
ఆగపడ దెప్పుడును హరి దలంచే
తగిలి శ్రీ వేంకటాద్రి ధ్వమమే పొదమాప గా
జగడము సంతమాయ సంసారము "ఒక"

{3-111}

చూడగా చూడగా ఈ సంసారం నాటకం లాంటిదని, ఒక ఆపద తీరిత మరొకటి లేదా సంపదలయినా పొంది హరిని తలచడానికి తీరికదొరకడం లేదని ఒకదాని వెంట ఒకటి ఏవో పనులు ఉంటూనే ఉంటాయి. పాపం చెయ్యకుండా పుణ్యం సంపాదించడానికి హరిని తలచడానికి తీరిక ఉండదని ఎప్పుడు ఎలా ప్రవేశిస్తుందో తెలియని పాపకింది నీరులాంటిది ఈ సంసారం అని పగలంతా పని చేసి అలసిపోతే రాత్రి అయినా హరిని తలచాలని అనుకుంటే నిద్ర వచ్చి హరిని తలచడానికి సమయమే కనపడదని, ఈ సంసారం పెద్ద మాయ దీనినుండి విముక్తి కలిగించేది ఒక్క వేంకటేశ్వరుని దయ మాత్రమేనని అన్నమాచార్యులు సంసారం పట్ల నిరాసక్తిని తెలియజేస్తున్నాడు.

ఇంకను – ఇదివో సంసార మెంత సుఖమో కాని

తుదలేని దుఃఖమును తొడవు గడియించె "ప"

{1-308}

ఈ కీర్తనలో సంసారం వల్ల సుఖం ఉందో లేదో గాని అపారమైన దుఃఖం మాత్రం సంపాదియ్యు కొన్నామని, పంచేంద్రియాల వలన కాయం, ప్రాయం, మోహం అనేవాటి మాయలో పడి నరకాన్ని పొందుతున్నారని వీటి నుంచి బయటపడి మోక్షం పొందడానికి ఆ వేంకటేశ్వరుడే శరణని చెబుతున్నాడు అన్నమాచార్యులు.

తరువాత – "ఎన్నడు పక్వము గాదిదె యింద్రియ భోగంబులచే

సన్నుమదొడ్డను దో చె సంసార ఫలంబు" "ప"

{1-482}

"చపలకు. జెలి సంసారము"
(3-105)

ఈ కీర్తనలో ఇంద్రియ భోగాలతో కూడిన ఈ సంసారం ఎప్పటికి పరిపక్వం చెందదనీ శరీరం పండినా మనసు పరిపక్వత చెందక ఇంకా మోహ పాశాల్లో ఉంటున్నారని ఇవన్నీ విడిచి ఆ వేంకటేశ్వరుని కొలిచి మోక్షం పొందమని అన్నమాచార్యులు సంసారం మాయలో పడికొట్టుకు పోతున్న జనులకు తెలియ జేస్తున్నాడు.

8) తగులు: జీవి పుట్టగానే ఆ జీవికి పాపపుణ్యాలు అంటుకుంటాయి. పెరిగే దేహానికి తిండి అవసరమవుతుంది. ఈ రెండింటిలో జీవి చిక్కుకోగానే కర్మకూడా వచ్చి తగుల్కొంటుంది. సంసారి కాగానే ముందు మమతలు తరువాత బిడ్డలు వచ్చి తగుల్కొంటారు. మనసు క్రమక్రమంగా మాయలో చిక్కుకుంటుంది. ఇహ మంతా ఈ తగాలులోనే గడచిపోతే ఇక ఏకాంతె ఎక్కడిదని అన్నమయ్య ఈ క్రింది సంకీర్తనలో పేర్కొన్నాడు.

"ఎక్కడి విరతి మాకు నిహామెల్లా (దగులు
మక్కళించి మక్కళించి మాయకింతా (దగులు "ప"
పుట్టినప్పుడే పాపపుణ్యములు(దగులు
అట్టి యాదేహమున కన్నమూ (దగులు
గట్టిగా నీరెండూ నైతే కర్మమూ (దగులు
యెట్టును బోరాదు మాయకింతా (దగులు "ఎక్క"
మనికి సంసారియైతే మమతలు (దగులు

వెనగంగ బెన గంగా బిడ్డలూ దగులు
అనువై యీ లంపటాన కాసలెల్లా దగులు
వసనొక్క టొక్కటి వహాయకింటా దగులు "ఎక్క"
{3-366}

అంటా శ్రీహరి వహాయనని చెబుతా

లలిత

ఎక్కగా రాగా రాగా యిందా కా దగులు
యిక్కువ శ్రీహరి వహాయనింక నెంతో తగులు "వ"
తెగని కర్మమునకు దేహము దగులు
తగిన దేహమునకు తరుణితో తగులు
సొగిసి యీ రెంటికి సుతులొక్క తగులు
అగడాయు గనకము అన్నిటితో తగులు "ఎక్క"
యింతటి సంసారికి యిల్లొక్క తగులు
బంతికి నందు గలిగె పాడి పంట తగులు
చెంత నీ లంపటానకు క్షేత్రము తగులు
సంతగూడే దాస దాసీ జెనులెల్లా దగులు "ఎక్క"
మొదట జీవు డొక్కడే వీపులాయిందగులు
వదలని బంధములు వడ్డివారె దగులు
వుదుటిహము బరము నొక్కయిండె తగులు
ఆదె శ్రీ వేంకటపతి యింతరాత్మ తగులు "ఎక్క"
{1 -47}

జీవుడు ముందు జన్మలలో చేసుకున్న కర్మకు దేహం తగులుకొంటుంది. ఈ దేహానికి స్త్రీతోను వారి మధ్యబంధంగా పిల్లలు కలసి సంసారం అనే మాయ వచ్చి తగులుకొంటుంది. సంసారంలో పడ్డ దేవుడు ఉండటానికి ఇల్లు, బ్రతక డానికి పాడి, పంట, తిరిగడానికి క్షేత్రాలు, సేవించడానికి దాసదాసీ జనాలు వచ్చి తగులుకుంటారు. మొదట జీవుడొక్కడే అయినా తరువాత వచ్చిన ఈ బంధాలలో చిక్కుకొని ఇహపరాలు ఒక్కసారే తగులుకొంటాయి. ఇదంతా ఆ శ్రీహరి మాయ అని ఆ వేంకటేశ్వరుని ఆత్మలో తలచి మోక్షం పొందమని అన్నమా చార్యులు ఉద్బోధిస్తున్నాడు.

అంతా ఆ దేవుడితోడిదే అని చెబుతూ

"దైవము తోడిదే తన తగులు

జీవుఁడిది యెఱిఁగి తే చిక్కనేదు తగులు"

(2-204)

నవ్వినా, మాటాడినా, కళ్ళతో చూసినా పాపపుణ్యాలు తగులుకొంటాయి అని, వినాలని ప్రయత్నిస్తే, ఈ ప్రపంచము తగులుకొంటుందని తరువాత సహచరులు తగులుకొంటారని కరణలో ఏమైనా తీసుకోవాలి గాని దొరతనాన్ని చూపించి తీసు కుంటే మాయ తగులుకొంటుందని ఈ దేహం, సృష్టి అంతా ఆ దేవుడిదే అని ఇది తెలుసుకోనేరకుండా ఈ మాయ తగులుకొంటుందని ఒక్క శ్రీవేంకటేశ్వరుని మనసులో తలచిన ఈ మాయ తగలకుండా ఉండవచ్చుని అన్నమాచార్యులు చెబుతున్నారు.

9) <u>దేహము:</u> అనిత్యమైన దేహాన్ని సంబోధిస్తూ, దినానికో వయసెక్కి, రోజుకో రుచికోరే పంచ భూతాల కూడిక అయిన దేహానికి అన్నమయ్య ఈ విధంగా నివేదించాడు.

భైరవి

"తెలియరాదు మాయ దేహము మమ్ము

పలుప్రకారాల బెట్టి పనిగొన్న దేహమా "ప"

దినమెుక్క వయసెక్కె దేహమా సారె

పెను మదము గురిసే బెండు దేహమా

దిన దిన రుచి కోరే దేహమా నన్ను

ఘన మోహ పాశాల గట్టి గదె దేహమా "తెలి"

తెలివి నిద్రలు గల దేహమా నీ

పొలము పంచ భూతాల పొత్తు దేహమా

తిలకించి పాప పుణ్యాల దేహమా

బలుమ గల దా కా బదుకలో దేహమా "తెలి"

తెరచి సంసారపు దేహమా ఇట్టి

మారట లేని భూగోలపు దేహమా

కూరిమి శ్రీ వేంకటేశు గొలిచితిని కనాకు

కారణ జన్మమై కలిగిన దేహమా "తెలి"

(1-416)

ఈ దేహం మాయ. పలు ప్రకారాలతో కూడి పెరిగే వయస్సుతో, మదంతో కూడుకొని మోహంలో చిక్కుకున్న ఈ దేహం సంసారం పట్ల ఆసక్తితో భోగలాలసతతో కూడిన ఈ దేహం నుండి విముక్తి పొంది కారణ జన్మమెత్తడానికి కారణం ఆ వేంకటేశ్వరుని కొలవడమేనని తెలియజేస్తున్నాడు.

తరువాత

-దేవగాంధారి -

ఎందున్నైనా నేర బోతే నెవ్వరికి జెపిగాదు
యిందరిలో దన కొల దెయుకొనవలెను "ప"
మంచితనమే వలె మాటలాడే యెప్పుడెలా
కొంచి కొంచి యుండవలె కోపపువేళ
పంచన యెప్పుడూ వలె వరుస ఘనుల గండ
చంచలము మానవలె సతతము దేహికి "ఎందు"
క్షమయు కుండఁగ వలె పడ తుల గందను
తమకించకుండవలె తన్ను దిట్టితే
సుముఖుడై యుండవలె చూచిన వారికి నెల్ల
ఆమరి యుండగ వలెనన్ని మాను దేహికి "ఎందు"
కైవశమై యుండవలె ఘన పుణ్యములకెల్ల
దైవము నమ్మగవలె తనమెత్తితే
యీవల శ్రీవేంకటేశుడే తనికే శరణని
భావించి బతుకవలె పనివడి దేహికి "ఎందు"
(3-158)

ఈ దేహాన్ని పొంది జన్మనెత్తాక ఎలా ఉండాలో అన్నమాచార్యులు తెలియ జేస్తున్నాడు. ఎక్కడైనా తన అధికారాన్ని చూపించాలనుకోవడం మంచిది కాదని మాట్లాడేటప్పుడు మంచితనంతో మాటాడమని కోపగించుకునే వాళ్ళదగ్గర తగ్గి

ఉండనీయని, చంచలత్వాన్ని విడిచిపెట్టమని పడతులను చూసి భ్రమపడనద్దని, తిట్టి నప్పుడు తిరిగి తిట్టక అందరి పట్ల మంచి మనస్సు కలవాడై ఉండాలి. పుణ్యాలు చేయమని ఈ జన్మ ఎత్తడానికి కారకుడైన ఆ దైవం పట్ల నమ్మకం కలిగి ఉండ మని ఆ వేంకటేశ్వరుని శరణువేడి బ్రతకమని తన దేహానికి నివేదించాడు అన్నమా చార్యులు.

"ఇంతలోనే మెచ్చులేదీ ఇంత మోసపోయేది" (2-350)

ఈ కీర్తనలో కూడా అన్నమాచార్యులు దేహం ఎలాంటిదో తెలియజేశాడు.

10) ఆది మూలము: అన్నింటికి ఆ వేంకటేశ్వరుడే మూలం అని తన సంకీర్తనలో ఆదిమూలము అని సంబోధిస్తూ రాశాడు.

-పాట-

విభుడ వింతటికి వెరవుతో నను గావు
అభయహస్తము తోడ ఆదిమూలమా "వి"
పలులంపటాల చేత చాటువడి పాటువడి
అలసితి గావవే ఓ ఆదిమూలమా
చలమరి యితర సంసార భ్రాంతి జిక్కితిన
న్నలరించి కావవే ఓ ఆదిమూలమా "విభు"
యెంతకైనా నాసలచే యు గ గి వేసరితి
నంత కోప గావవే ఓ ఆదిమూలమా
సంతల చుట్టరికాల జడిసితి నింక గావు
అంతరాత్మ నాపాలి ఆదిమూలమా "విభు"

రంట దెప్పునింద్రియాల రవ్వోతి గావవే

అంటిన శ్రీ వేంకటాద్రి ఆదిమూలమా

గెంటక మమ్మేలితివి నీకే శర

ణంటి గావవే ఓ ఆదిమూలమా "వ్యాప"

(2-66)

సృష్టికి మూలమైన వేంకటేశ్వరా! అభయహస్తమిచ్చి నన్ను రక్షించు, పలు లంపటాలలో చిక్కి నానాపాట్లు పడి అలసిపోయాను. ఈ సంసారం అనే భ్రాంతిలో పడికొట్టుకుపోతున్నాను. తీరని ఆశలతో వేగి వేసారుతున్నాను. ఈ చుట్టరికాలకు భయపడిపోయాను, ఇంద్రియాలకు లోబడి ఉన్న నన్ను నెట్టివేయక రక్షించు అని అన్నమాచార్యులు ఆ వేంకటేశ్వరుని శరణుకోరుతున్నాడు.

-లలిత-

వేదిలోన నదే కదే విష్ణుపదము

ఆదెసినే పాయకుండు నాది మూలము "ప"

చూచేటి చూపులకును సూటియైన మొదలేదో

యిటి వినుకలిమర్మమొందు దా కేనో

వాచ పేచములు చూచే వంట శాలటోదదో

ఆచాయనే వుండు నాది మూలము "వేది"

వగా పతల పోతలకు పుట్టిన యిల్లిడి యేదో

షెష్మె నూర్ఖుల నిలుప గ జోటేదో

మాపులు నిద్రయమవేళ మరచేటి చోటేదో

ఆ పొరుగునవే వుండు నాది మూలము "వేది"

నేరిచిన విద్యలెల్లా నించి దాచే చోటేదో
కోరని యానందము కొనయేదో
ఆరయ శ్రీ వేంకటేశుడాడనే పాయక వుండు
అరితేరి నాతడేతండాది మూలము "వేద్ధి"

(2-418)

ఈ సంకీర్తనలో విష్ణుపదమే అన్నింటికీ మూలం అని చెబుతూ సూటిగా చూడాలనుకుంటే మొదలేదో తెలియదు. ఎదురుగా ఉన్నట్టే ఉంటుంది. మంచి వాక్కులను వినిపించే మంచి రుచులను చూపించే చోట వుంటాడని, పెట్టిపోతలకు పుట్టినిల్లు లాంటిది విష్ణుపదం. మరచి నిద్రపోయే సమయంలో పక్కనే ఉంటాడు. నేర్చుకున్న విద్యలన్నీ మనస్సులోనే ఉంటాయి. కోరుకున్న ఆనందాన్ని పొందాలనుకుంటే ఆచోటనే ఉంటాడు వేంకటేశ్వరుడు. అన్నింటికి ఇతడే మూలం అని అన్నమాచార్యులు తన సంకీర్తనలో తెలియజేశాడు.

11) <u>బ్రతుకు</u>: మనిషిగా పుట్టాక ఎలాగోలా బతికేస్తున్నారు. పాపపుణ్యాల మధ్య భ్రాంతిలో పడి ఎలాగడిపేస్తున్నారో అన్నమాచార్యులు తన సంకీర్తనలలో తెలియజేశారు.

-లలిత-

ఎనుపోతుతో నెదురునేరు గట్టిన యట్లు
యెనసి ముందర సాగదేటి బ్రదుకు "పల్లవి"
కడలేని యాసచే కరగి కరగి చిత్త
మెడమ వంకకు వచ్చె నేటి బ్రదుకు

పొడమైన మమతతో బొదల బొదల మాన
ఏడుమ పాట్ల బడెనీ బదుకు "ఎను"

తెగుదెంపులేని భ్రాంతికి జిక్కి యాచార
వెగసి గొందులు దూరెనీ బదుకు
పగగొన్న మోహతాపము వెరుగ విజ్ఞాన
మిగురువెట్టక మానెనీ బదుకు "ఎను"

భావింప రోతలో బడి పొరలెడి సౌఖ్య
మేమ గింపదు శ్రీపడేనీ బదుకు
శ్రీ వేంకటేశుని చిత్తమెక్కడి కాని
యేవంక సుఖము లేదీ బదుకు "ఎను"
(1 - 156)

ఎనుపోతును ఎద్దును యేరుకి (నాగలికి) కడితే ఎలా ఉంటుందో అలాంటిది ఈ బ్రతుకు. తీరని ఆశలతో మమతలలో పడి పడరాని పాట్లు పడుతుంది మనస్సు. తెగింపు లేక ఆచారాల భ్రాంతిలో పడి సందులు, గొందులు దూరుతోంది. పగ, మోహం, లాంటి గుణాలకు లొంగి విజ్ఞానాన్ని కోల్పోతోంది. పలురోతలలో పడి అదే సౌఖ్యం అని బ్రతికేస్తున్నాం. వాటినుంచి బయట పడటానికి ఆ వేంకటపతిని మనస్సు నిలపమని తన బ్రతుకును గురించి తెలియజేస్తున్నాడు అన్నమాచార్యులు.

ఇంకనూ ఈ బ్రతుకు ఎలాంటిదో తెలియజేస్తూ,

-శ్రీ రాగం-.

ఏఁటి బ్రదుకు యేఁటి బ్రదుకు! వొక్క
మాటలోనే యీటమాటయైన బ్రదుకు "ప"

సంత కూటములే చవులయిన బ్రదుకు
దొంతి భయముల తోడి బ్రదుకు
ముంత నీళ్లనే మునిగేటి బ్రదుకు
వంత బొరలి కడవరం లేని బ్రదుకు "ఏటి"

మనసు చంచలమే మనమయిన బ్రదుకు
దినదిన గండాల దరి బ్రదుకు
తనియుకాసలనె తగిలేటి బ్రదుకు
వెనక ముందర చూడ వెరపయిన బ్రదుకు
తెగిచే దె లేపయితినీ యేటి బ్రదుకు
పగవారి పంచల పాలైన బ్రదుకు
తగు వేంకటేశ్వరు దలఁచని బ్రదుకు
పొగకు నోపక మంట బొగి లేటి బ్రదుకు "ఏటి"

{1-348}

ఒక్క మాటలో చెప్పాలంటే అష్టకష్టాలతో కూడింది ఈ బ్రతుకు. సంతలో ఇతి చవుకగా దొరికేది. ఎన్నో భయాలతో నిండి ఉంటుంది. ముంతడు నీళ్లలో మునుగుతుంది. చింతలలో పడి బయటికి రాలేనది. చంచలమైన మనసుతో ఎప్పటికి ఏమవుతుందో అని దిన దిన గండంగా ఉంటుంది. వెనక ముందు చూడక

ఆశలలో చిక్కుకొని వేదనే తీపి అనుకొని తింటూ శత్రువుల పయనే చేరుతుంది. ఆ వేంకటేశ్వరుని తలచని ఈ బ్రతుకు పోగలేని మంటలాంటిది. ఎప్పుడు ఆరి పోతుందో తెలియదని అన్నమాచార్యులు తెలియజేస్తున్నాడు.

-అహిరి-

ఇందులో మొదలికర్త యెవ్వడు లేడు గాబోలు
ముందు కరివరదుడే ముఖ్యుడు గాబోలు "ప"

ఆడితిం బో బహు రూపాలని యోనుల బుట్టి
తోడనె బ్రహ్మాదులనే దొరలెదుటా
జాడలు మెచ్చాలేరు చాలు నన్నువారు లేరు
వేడుక నడవి గాసె వెన్నెలాయు బతుకు "ఇందు"

ఎన్ని కర్మములు జేసి ఆటలో బ్రాహ్మణుడనైతి
నన్ని వేదముల నేటి యుంగడి వద్ది
నన్ను జూచేవారు లేరు నవ్వేటి వారు లేరు
వన్నెల సముద్రములో వానలాయు బతుకు "ఇందు"

సంసారపు నాటక సాలలో పతితమైతి
కంసారి శ్రీ వేంకటపతి పాయులోన
యింసలిన్నియు దీరె నిందరు జూతురు మెచ్చి
హంసపతి పాలు నేరు నట్లాయు బతుకు "ఇందు"
(2 - 6)

ఈ కీర్తనలో ఎన్నో రూపాలతో ఎన్నో జన్మలు ఎత్తి బ్రహ్మాదులు అనే రాజుల ఎదుట ఆడాను. చూసి మెచ్చిన వారు లేరు, చాలని అన్నవారు లేరు. అడవిగాచిన వెన్నెల అయిపోయింది ఈ బ్రతుకు. అన్ని కర్మలు చేసి చివరికి ఆదేవుడు ఆడియే ఆటలో బ్రాహ్మణుడిగా పుట్టాను. అన్ని వేదాలు నేర్చిన గంగడి పథిలో తిరిగితే చూసేవారు లేరు, నవ్వేవారు లేరు. వెన్నెల సముద్రంలో కురిసిన వర్షంలా వృథా అయిపోయింది ఈ బ్రతుకు. అహరి మాయవలన సంసారం అనే నాటకశాలలో బొమ్మలా అయిపోయాను. హంసలన్నీ చుట్టాలయ్యాయి. హంస చేతిలో పాలు నీళ్ళ లాంటిది ఈ బ్రతుకు. పాలనే సేవిస్తుందో నీళ్ళనే సేవిస్తుందో తెలియదు. అన్నింటికి కర్త ఆ వేంకటేశ్వరుడే ఉన్నాడని అన్నమాచార్యులు ఈ బ్రతుకు పట్ల తన ఆవేదన తెలియజేశాడు.

-శంకరాభరణం-

ఊడిపోని సంసారాన నున్నారము నట్టు
నడుమాయ నవ్వులకు నా బ్రతుకు "ప"
పుట్టని జన్మము లేదు పొందని భోగము లేదు
నెట్టన మాయల జిక్కి నే దొల్లి
కొట్టగొన కెక్కలేదు కోరి మొదలను లేదు
నట్టనడుమ నున్నాది నా బ్రదుకు "ఊడి"
చోరని లోకము లేదు చూడని విద్యలు లేదు
నెరతె మాయల జిక్కి నే దొల్లి
దరి చేరుటా లేదు తగులు లేదు నానాడు

నరకమే కురిసెనే నా బ్రదుకు "ఊడ"

చేయని కర్మము లేదు చెందని ఫలము లేదు

నేయుప్పు మాయల జిక్కి నే దొల్లి

యీ యెడ శ్రీ వేంకటేశ యిప్పు నీవు నన్నేలంగా

నా యిప్పు సఫల మాయ నా బ్రదుకు "ఊడ"

(3-110)

మాయలో పడి పుట్టని జన్మ లేదు, పొందని భోగము లేదు. తుది మొదలు తెలుసుకోలేక నట్టనడుమ ఉన్నాను. అన్ని లోకాలు తిరిగి అన్నివిద్యలు నేర్చి ఈ మాయ వలన నిన్ను చేరలేక నరకానికే చేరువవుతున్నాను. చేయని కర్మ లేదు. పొందని ఫలము లేదు. సంసారం అనే భ్రాంతిలో పడి నవ్వుల పాలయ్యాను. ఇప్పటికైనా ఈ మాయ నుండి నన్ను రక్షించి నాకోరిక తీర్చు వేంకటేశ్వర అని అన్నమాచార్యులు ఆ దేవునికి మొరపెట్టుకుంటున్నాడు.

"ఏమి సేయు వార మింకను

ఆవని చేల పచ్చలాయ బ్రదుకు" (1-250)

"దేహమిది యొకటే దేవుడ నే వొక డవే

యీహలరెంట దెప్పరే మిదివో మా బదుకు" (2-163)

మొదలైన గేయాలలో బ్రతుకు ఎలా ఉందో తెలియజేశాడు అన్నమాచార్యులు.

12) <u>సుఖము:</u> ఏది సుఖమో తెలియజేస్తూ అన్నమాచార్యులు కొన్ని తాత్విక గేయాలు రాశారు.

-చరణి-

చంచలము మాని తేను సంసారమే సుఖము
పొంచి హరిదాసుండైతే భూమెల్లా సుఖము "ప"
పారుల వే డక వుంటే వున్నచోనే సుఖము
పరనింద విడిచితే భావమెల్లా సుఖము
సరవి గోపియకుంటే జన్మమెల్లా సుఖమే
హరి గొలిచిన వారి కన్నిటాను సుఖమే "చంచ"
కాని పని సేయకుంటే కాయ మే సుఖము
మౌనమున నుండితేను మరుమైన సుఖము
దీనత విడిచి తేను దినములెల్లా సుఖము
అని హరి దలంచితే నంతటా సుఖమే "చంచ"
చలము విడిచి తేను సంతతము సుఖము
యిల నాసలుడిగితే నిహమెల్లా సుఖమే
తలంగి శ్రీవేంకటేశు దాసులైన వారు వీని
గెలిచి నడియంగాను కిందా, మీం దా సుఖమే "చంచ"
(3-414)

చంచలాన్ని విడిచి పెడితే సంసారమే సుఖం. తెలుసుకొని హరిదాసులైతే ఈ భూమియైనే సుఖం. ఇతరులను వేడక ఉన్నచోటనే ఉంటే సుఖం. పరులను నిందించక, ఎవరిపట్లా కోపంతో ఉండక హరిని కొలిచిన వారికి అంతటా సుఖమే. కాని పనులు చేయకపోతే ఈ శరీరమే సుఖం. మౌనంగా ఉండే మరులే సుఖం.

దీనత్వాన్ని వీడిచి హరిని తలిస్తే అంతటా సుఖమే. ఈర్ష్య అసూయలను వడిచి ఈ భ్రామిష్మి ఆశలు వదలి వేంకటపతిని తలచిన వారికి అంతటా సుఖమే ॥ని అన్నమాచార్యులు ఉద్బోధిస్తున్నాడు.

సామంతం.

ఇహపరములకు యిది సుఖము
సహజమస్థె జరగేటి సుఖము "ప"

శ్రీరమణుడే చింతాయ కుండని
వారక వుండుట వొక సుఖము
కోరకుండగా గూడిన యర్థము
ఆరయ గ్గకొనుటది సుఖము "ఇహ"

వసము గాని పని వడి దలకెత్తుక
అసురుసురు గాని దది సుఖము
యిసరెత్తుక వెళ్లనని తోలక
పస దన విధి గలపాటే సుఖము "ఇహ"

పెక్కు చంచలము పెనచుక తిరుగక
వొక్క సుఖం బొటురు సుఖము
యెక్కువ శ్రీవేంకటేశ్వరు శరణని
నిక్కితి వేదె వునికియె సుఖము "ఇహ"

॥3-545॥

ఇహ పరాలలో ఏది సుఖం అని విచారించక అన్నింటికి ఆ శ్రీరమణుడే ఉన్నాడని వూరక ఉండటం సుఖం. కోరకుండానే చేకూరు సంపద సుఖం, శక్యం కాని పని తలకెత్తుకొని అపసోపాలు పడటం మాని తనకు చేతనైన విధి నిర్వర్తించడం సుఖం. అనేక విషయాల కోసం చపలంగా తిరగడం మాని ఒక్కదానికోసం ప్రయత్నించడం సుఖం. తేరి చూడగా శ్రీ వేంకటేశ్వరుని శరణుకోరి బ్రతికితే మనిషి జన్మ సుఖం అని అన్నమాచార్యులు తాను ఆచరించి తన కీర్తనలలో తెలియజేస్తున్నాడు.

-కాంబోది-

ఏ ది సుఖము మరి యేఁది సుఖము మాక
మాట మాత్రమున నటమటమైన సుఖము "ప"
(1-135)

"ఆసమీద విసుపౌ (వో) దాకయూ
గాసి బరచు తన కపటమే సుఖము" (1-212)

"జాలి మోహినే గుణము సంసారమిది
లోలుఁడగాక పోడు లోక సహజముగా" (3-132).

అని నేరమంతా జీవునికి ఆరోపించి చూస్తాడు ఆ దేవుడు. తెలుసుకోలేక జీవుడు ఆ దేవుడు ఆడించినట్లంతా ఆడుతాడు. అది తెలుసుకొని ఆ దేవుని ప్రార్థిస్తే అంతా సుఖమే. అని అన్నమాచార్యులు ఈ గేయాలలో తెలియ జేశాడు.

13) <u>పావన మార్గం:</u> హరి సంకీర్తన తలచినంతనే తన జిహ్వ పావనమయిందని చెబుతారు.

-రంజని -

నగుబాట్ల బడే నా జిహ్వ
పగటున నిదివో పావన మాయె "ప"

ఇలనందర నుతియించి పెంచువలె
నలినలియైనది నా జిహ్వ
నలినోదరు శ్రీనామము దలచిన
ఫలమున కిదివో పావన మాయె "నగు"

భ్రమపడి మాయపు పడతుల తమ్ముల
నమిలి చప్పలుగొనె నాజిహ్వ
అమర వందితుడగు హరిని నుతియగ
పమపదము చవిగొని పావనమాయె "నగు"

నెలతలరులయో నిద్ర నరులను
నలుగడ నేదిన నా జిహ్వ
అలసి వేంకట నగాధిప యనుచును
పలికిన యంతనె పావన మాయె ! "నగు"

ఈ నాలుక నవ్వుల పాలైంది. పంచభూతాలు నన్ను చూసి అపహసిస్తున్నాయి. నీ సంకీర్తన పాడటం వల్ల ఇప్పుడు నా జిహ్వ పావనమయింది. ప్రపంచంలో నరులను పొగడటం వల్ల నాజిహ్వ రసహీనమై పోయింది. పంచ

---

8.1.8 అన్నమాచార్యుల అమృత వర్షిణి.

భూతాలలో కూడిన ప్రకృతి నా అవస్థను చూసి పరిహసిస్తుంది. కమలనాభుడి శ్రీనామాలను స్మరించినంతనే నాజిహ్వ పావనమయింది. సంసారమనే మాయలో భ్రమించి మోహవశంతో కాంతల ఎంగిలి తాంబూల చర్వణం తమకంతో నమిలి నా నాలుక అపవిత్రమైపోయింది. దేవతలతో కూడా స్తుతింపబడిన హరి సంకీర్తనం రుచి చూసి ఇప్పుడు నా నాలుక పవిత్రమయింది. ఎన్నో జన్మలలో ఎందరెందరో స్త్రీల గర్భకుహారాల్లో నివసించి వారి దేహాలలోని ద్రవములు ఆహారంగా స్వీకరించి మలినమయింది నా జిహ్వ. ఈ జన్మలతో అలసి "వెంకటాచలపతీ" అన్నంతనే నా జిహ్వ పావనమయింది. అని అన్నమాచార్యులు చెబుతూ హరినామ సంకీర్తనమే అపరిశుద్ధమైన నాల్కలను పరిశుద్ధి చేయగలదు అని తెలియజేశాడు.

15) కైవల్యము: జగత్తు అంతా మిథ్య అని వేదాలు చెబుతున్నాయి. నరుల దినదినపు జీవనం అంతా మాయ అనే తెరవెనుక జరుగుతున్న నాటకం. బయటికి కనిపించేది ఈ నాటకం మాత్రమే. జ్ఞాన దృక్కులతో, అంతర్ముఖమైన దృష్టితో మాత్రమే కైవల్య మార్గం గోచరిస్తుంది అని చెబుతూ!

-రేవతి-

నానాటి బ్రదుకు నాటకము

కానక కన్నది కైవల్యము "ప"

పుట్టుటయు నిజము పోవుటయు నిజము

నట్టనడిమీపని నాటకము

ఎట్టనెదుట గల దీ ప్రపంచము
కట్ట కడపటిది కైవల్యము "నానా"

కుడిచేదన్నము కోక చుట్టెడిది
నడుమంత్రపు పని నాటకము
ఒడిగట్టుకొనెని ఉభయ కర్మంబుల
గడి దాటినపుడే కైవల్యము "నానా"

తెగదు పాపము తీరదు పుణ్యము
నగి నగి కాలము నాటకము
ఎగువన శ్రీవేంకటేశ్వరుడేలిక
గగనము మీదిది కైవల్యము "నానా"

జనన మరణాలు సత్యమే. జన్మయినది మొదలు మరణించేంత వరకు జరుగుతున్నది మాత్రం నాటకమే. మనకు ప్రత్యక్షంగా కనిపించేది భౌతిక సృష్టి. దీనికి అతీతమైనది కైవల్యం ఉంది అది కనిపించదు. ప్రాణికి గల క్షుద్బాధ, వస్త్రధారణ మొదలయిన వ్యామోహాలు ఇవన్నీ జనన మరణాల మధ్య జరిగే పనులు. ఇవన్నీ నాటకమే. తల్లి గర్భంలో ఉండగానే మూటగట్టుకొన్న ప్రారబ్ధ, సంచితములు అనే కర్మలవల్ల ఏర్పడిన పరిధిని దాటగలిగితే కైవల్యం వస్తుంది. లేకపోతే జీవునికి నాటకమే మిగులుతుంది. తమ సర్వస్వము జీవులు స్వామికి అర్పిస్తే వారి వారి పాపపుణ్యాల ఆగామి కర్మలు పూర్ణమై పరిపక్వమై ముక్తి లభిస్తుంది. లేకపోతే ఈ జనన మరణాల మధ్య జీవుడు గింజుకుంటూనే ఉంటాడు చివరివరకు అని అద్వైత వేదాంతపు జ్ఞాన వైరాగ్యమార్గాన్ని ఉపదేశించారు అన్నమాచార్యులు.

(6) <u>నేత బేహారి</u>: ఈ కీర్తనలో వేంకటేశ్వరుడు నేతబేహారి. బట్టలు నేసి కుట్టి అమ్మే వ్యాపారి. వాడవాడల వెంట జగత్తంతా నిండి మాయ అనే నడలో ఉండి చీరలు అమ్ముతున్నాడు.

-మిశ్రబాపు-

వాడవాడల వెంట వాడెవో
నీడనుండి చీరలమ్మే నేతబేహారి "ప"
పంచభూతములనెడి పలు వన్నెనూలు
చంచలపు గంజి తోడ చరి నేసి
కొంచెపు కండెల నూలి గుణములు నేసి
మంచి మంచి చీరలమ్మే మారు బేహారి "వాడ"
మటు మాయముల దీన మగువ పసిడి నీరు
చిటి పొటి యలుకలు జిలికియగా
కుటిలంపు జేతలు కుచ్చులుగా గట్టి
పటవాళి చీరలమ్మే బలు బేహారి "వాడ"
మచ్చిక జీవుల పెద్యమ్మెల సంతలలోన
వెచ్చపు కర్మ ధనము వెలువ చేసి
పచ్చడాలుగా గట్టి బలువేంకటపతి
యిచ్చకొలదుల నమ్మీయింటి బేహారి [1] "వాడ"

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

(1) అన్నమాచార్యుల అమృత వర్షిణి.

పంచభూతములు అనే పంచరంగులు నూలు, వాంఛలనే గంజి పెట్టి పడుగూ, అరిషడ్వర్గపు గుణాలతో నిలువూ, అడ్డమూ నేసి మంచి మంచి చీరలమ్ముతున్నాడు. ఆ చీరలకు బంగారు జరీపోగుల కుచ్చులున్నాయి. అవి కడమాయగల్తె, అయిన ఆ శ్రీహరి ఇల్లాలు లక్ష్మీదేవి కోపంతో కంటనీరు చిలికిస్తే, ఆ కన్నీళ్ళు బంగారు పోగులైనాయని వాటిలో కుంకిలపు పనులు కుచ్చులుగా కట్టి అమ్ముతున్నాడు జీవులకు ఆ మాయ వ్యాపారి.

తన సృష్టిలో నిర్వహింప బడుతున్న జనన మరణాల అమ్మకపు కొనుగోళ్ళ అనే అపవిత్రమైన సంతలో వారి వారి కర్మ డబ్బుగా విలువకట్టి వారి వారి కర్మానుసారం అర్హమైన జన్మలు అనే ఉడుపులు కుట్టి ఇంటింటికి తిరిగి అమ్ముతున్నాడు వేంకటపతి రూపంలో ఉన్న ఆ మాయ నేతలవాడు. ఆయన సంకల్పం మేరకు జీవుల జనన మరణాలు ఏర్పడుతున్నాయి. అని అన్నమాచార్యులు ఈ కీర్తనలో ధ్వనింప చేశారు.

17. <u>హరిమాయ:</u> హరి మాయను గురించి తెలయజేస్తూ, అన్నింటా తానే ఉండి ఈ ప్రపంచాన్ని నడిపిస్తున్నాడు. అలాంటి హరిని గోవింద! గోవింద అని కొలిచి ఈ మాయనుండి బయటపడమని అన్నమాచార్యులు ఈ సంకీర్తనలో నివేదిస్తున్నాడు.

-గుండక్రియ-

గోవింద హరి గోవింద గునిసి యాడుదం బిటురారో

ఆవటించి మనమెట్టు గడచెదము ఆశ్చరియైనది హరిమాయా "ప"

కర్మాను గుణము కాలము

ధర్మాను గుణము ధ్రువము

మర్మము రెంటికి మనుజుఁడు

అర్మిలి బొదిగే హరిమాయ "గోవిం"

అజ్ఞాన హేతువు లాసలు

విజ్ఞాన హేతువు విరతొకటి

తజ్ఞులు రెంటిఁ దగిలిరి (???)

జిజ్ఞాను (సు?) గప్పను శ్రీహరిమాయ "గోవిం"

సకల కారణము సంసారము

ప్రకట కారణము ప్రపంచము

అకట శ్రీ వేంకటాద్రీశుదాసులు

వొకరి దడవదువో హరిమాయ "గోవిం"

(3-109)

గోవింద అని భక్తితో కొలిచి ఈ జన్మనుండి విముక్తి కలిగించుకుందాం రండి అని జీవులను పిలుస్తూ, ఇదంతా ఆహరి మాయ తెలుసుకోండని చెబుతూ కాలము కర్మానుగుణంగా వస్తుంది. దైవం ధర్మానుగుణంగా వుంటాడు. ఈ రెంటికి మధ్య మర్మం మనిషి. ఇది తెలుసుకోలేడు జీవుడు. ఇదే హరిమాయ ఈ ఆసలు అనేవి అజ్ఞానంతో నిండినవి. విజ్ఞానాన్ని కలిగించేది వేరే ఉంది. ఈ రెంటికి మధ్య తజ్ఞులు తగిలారు. తెలుసుకోనివ్వకుండా చేసింది హరిమాయ. సకల బాధలకు కారణము సంసారం. బయటికి కనిపించేది ప్రపంచం. వేంకటేశ్వరుని తెలుసుకొని దాసులైన వారికి దరిచేరదు ఈ మాయ అని చెబుతున్నాడు అన్నమాచార్యులు.

18. <u>బుద్ధి:</u> బుద్ధుల గురించి తెలుపుతూ

-నారాయణి-

ఇందా కా వచ్చె జేతలు యింకనో బుద్ధి

యెందుకు నేనె కర్తవు యింకనో బుద్ధి "ప"

పుట్టితినీ యాజ్ఞను భుజియిస్తి గర్భమెల్లా

ఇట్టి జీవుడ నాకు నేకనో బుద్ధి

కట్టుకొంటి సంసారము కలిగె పంచేంద్రియాలు

యెట్టు నెరిగీ పనుల కింకనో బుద్ధి "ఇందా"

వున్నాడ నే వారులోనె వొట్టుకొంటి యాసలెల్లా

యెన్నికె యీ పాటికి నేకనో బుద్ధి

పన్నుకొంటి సంపదలు పంచభూతాలలోన్నేతి

యెన్నిటా నే పంపునవే యింకనో బుద్ధి "ఇందా"

భావిష్మన స్మరితివి భోగములకు గుర్తైతి

యెమునెవు యీ దేహ కింకనో బుద్ధి

శ్రీమంతుడ విన్నిటాను శ్రీ వేంకటేశ్వర నేవు

యీ మహిమలెల్లా నేవే యింకనో బుద్ధి "ఇందా"

ఈ బుద్ధులన్నింటికి కర్తవు నేవే నే ఆజ్ఞతో పుట్టి కర్మను భుజించాను. సంసారాన్ని కట్టుకొని పంచేంద్రియాలకు వశమయ్యాను. ఇంక నాకెక్కడిది బుద్ధి. నే వారయిలో పడి అన్నిటి మీద ఆసలు పెంచుకున్నాను. ఇక ఎప్పటికి వస్తుంది ఈ పాటికి బుద్ధి. సంపదలను కూడబెట్టి పంచభూతాలకు లోనయ్యాను. ఈ

భగవంతుష్ నన్ను పుట్టించావు. పుట్టిన దగ్గర నుండి భోగాలకు గురయ్యాను. ఇక ఈ దేహాన్ని ఏమనగలవు. ఈ మాయలన్నీ నీవే వేంకటేశ్వర అని అన్నమాచార్యులు జీవుని బుద్ధుల గురించి ఆ వేంకటేశ్వరునికి నివేదిస్తున్నాడు.

19. సుజ్ఞానము: అన్నమాచార్యులు ఏది మంచి జ్ఞానమో తెలియజేస్తున్నాడు ఈ కీర్తనలో.

-దేసాక్షి-

ఇదియే జ్ఞాన మాత్రమున నెవ్వరైనా మొక్షలే
పుట్టుగులు మరి లేవు పొందుదురు మోక్షము "ప"

అతి సూక్ష్మమో యాత్మ అందులో హరి యున్నాడు
కతలే వినుట గాని కానరాదు
క్షితి దేహాలు ప్రకృతి చెందిన ప్రకారములు
మతినిది తెలియుటే మహిత సుజ్ఞానము "ఇది"

లోకము శ్రీపతి యాజ్ఞంలో తత్త్వ మిరువది నాన్గ
క్కకొన సేతలు సేసి గర్తలు లేరు
సాకిరింతే జీవుడు స్వతంత్రుడు దేవుడు
యీ కొలది గని సుఖి యియడే సుజ్ఞానము "ఇది"

కాలము దైవము సృష్టి కలిమనుజుల భాగ్యము
వాలాయించి యెవ్వరికి వచింపరాదు
యీ లీలలు శ్రీ వేంకటేశుని ఆచార్యుడు
తాలిమి జెప్పగా విని తల బట్టే సుజ్ఞానము "ఇది"

కొద్దిపాటి జ్ఞానం కలిగివుంటే ఎవరైనా ముక్తి పొందవచ్చు. జనన మరణాలు మరి ఉండవు. మోక్షం పొందుతారు. ఆత్మ అతి సూక్ష్మమైనది. అందులో హరి ఉన్నాడు అనే కథలు వినడమేగాని ఎప్పుడూ కనిపించలేదు. ఈ భూవిష్ణు దేహాలు ప్రకృతిలో ప్రకారాలు. బుద్ధిలో ప్రతిదీ తెలుసుకో గలిగితే సుజ్ఞానం పొందినట్లు. లోకంలో శ్రీపతి యాజ్ఞను స్వీకరించి ఇరువది నాల్గు తత్వాలతో లోకాన్ని సాకే కర్తలే లేరు. ఎప్పటికి జీవుడు చాకిరిగానే ఉంటున్నాడు. దేవుడు మాత్రం స్వతంత్రుడు. ఈ కొంచెం నిజం తెలుసుకొని సుఖపడటమే సుజ్ఞానం. ఈ కాలం కూడా అద్వైతం సృష్టి. నిర్బంధించి ఎవరినీ అనలేము. ఈ లీలలు అన్నీ ఆ వేంకటేశ్వరునివే అని అన్నమాచార్యులు చెప్పినవి వినడమే మంచి జ్ఞానం.

20) ముక్తి: ముక్తి ఎలా పొందవచ్చో తెలియజెప్పున్నాడు ఈ సంకీర్తనలో

-సామంతం-

ఆరసి వేరొకచో ముక్తుడు గ గ వలదు
సారపు లౌకిక విమోచనమే ముక్తి "ప"

మెరుగి బహ్య పాప విముక్తియే ముక్తి
వెగటు బ్రాపంచపు విముక్తే ముక్తి
తగులు సంసార బంధ విముక్తే ముక్తి
జగములో గలుగు యాశా ముక్తే ముక్తి "ఆర"
కామ క్రోధాది సంగ విముక్తే ముక్తి

మెచ్చుల తానే గురి ఇన్నిటికి నాత్మ "మె"

లో చూపె వెలిఁ బడ లోకమయితో చేని
ఆ చూపె మరలితేనది మోక్షము
యిటు రెంటికి నెడ మధ్యమీ మేను
తాచి వో కడే గురి తానాయ నాత్మ "మెచ్చు"

మనసొక్కచోట నుండి మాయల్మై తో చేని
మనసు తనందుండే మహా యోగ్యము
వెనక మునుపులకు వీడు బట్టు జననము
కొన మొదలును దానే గురి యాయనాత్మ "మెచ్చు"

బయలు దమసి బహు భమల్మై తో చేని
బయలొక్కట యఖండ పరిపూర్ణము
నయమై శ్రీ వేంకటనాథు కర్త చేత
జయమై తానున్న చోనే సతమాయనాత్మ "మెచ్చు"

(2-386)

ఈ ప్రపంచంపై కోరికను విడువగలిగితే బ్రహ్మానందం పొందవచ్చు. కానీ జీవుని కోరికలకు గురి అవుతుంది ఆత్మ ఒక్కటే. లోకంపై నున్న చూపును భగవంతుని పట్ల నిలిపితే మోక్షం వస్తుంది. ఆ భగవంతునకి ఆత్మకి మధ్య ఈ శరీరం అడ్డుగా వుండి ఆ మాయకు గురి అయ్యేది ఆత్మ. మనసు ఒకచోటనే స్థిరంగా నిలిపి మాయలో పడక నిశ్చలంగా ఉండే ఈ భావిస్తేనే యోగ్యంగా ఉండవచ్చు. వెనక, ముందరి కర్మలకు విడుపు ఈ జన్మలు. ఈ మాయకు

గురి అయేది మాత్రం ఆత్మ ఒక్కటే. బయలు తెలుసుకో గలిగితే జీవి పరిపూర్ణు డౌతాడు. తెలియక పోతే ఆ వేంకటేశ్వరుని శరణువేడి ఆతని కరుణతో ఉన్నచోటనే ముక్తి పొందగలదు ఆత్మ అని ఆత్మని గురించి తెలియజేశాడు అన్నమాచార్యులు.

22) కోట: ఈ సంకీర్తనలో శరీరాన్ని కోటలో పోల్చి దాని నిర్మాణం గూర్చి తెలియజేస్తున్నాడు.

-కాంబోది-

చెల్ల నెక్కి కొంటివిగా జీవుఁడ యీ బలుకోట
బల్లిదుఁడ నీకు నే డు పట్టు మాయు కోట "ప"

తొమ్మిది గవనులైన దొడ్డతోలు గోట
కొమ్ముల చమ్మల మూల కొత్తళాలకోట
వమ్ములేని యెడ వంపు వంక దార కోట
పమ్మి పగవారి నెల్లా పట్టుకొన్న కోట "చెల్ల"

తల వాకిలి దంతపు తలుపుల కోట
తలిరు జేతుల పెద్ద దంతెనాల కోట
వెలి యూసలనే దండు విడిసిన కోట
గులగ్గా యింద్రియములు కొల్లగొన్న కోట "చెల్ల"

నడమప్పురము లనే నలువైన కోట
జడిసిన చెమ్మల వించు సవరణ కోట
పడని పొట్ట బడి ఫలియించె గోట
యొడమిచ్చి శ్రీ వేంకటేశు డేలే గోట "చెల్ల"

(2-84)

దనిలో మార్మికత ఉంది. దేహాన్ని కోటతో పోల్చి జీవుడు కోటలో ప్రవేశించి ఎలాంటి మాయలకు లోనవుతూ బతికాడో తెలియజేస్తూ, ఈ కోట అంతటికీ పరిపాలకుడు మాత్రం ఆ వేంకటేశ్వరుడే అని తెలియజేశాడు అన్నమాచార్యులు.

23) <u>జడులు</u>: జడత్వంతో ఉన్న జీవులు మాయలో పడి వీటికి కర్త ఎవరో తెలుసుకోలేక ఎక్కడెక్కడ తిరుగుతారని చెబుతూ

అయ్యో మాయల బొంది అందు నిండు నున్నవారు
యెయ్యెడ గాన గర్తలుగా రెఱుగరు జడులు "ప"

చుక్కలై యుండిన వారు సురలై యుండిన వారు
యిక్కడ నుండి పోయిన యీ జీవులే
దిక్కులవారి నిందరు దేవతలంటా మొక్కరు
యెక్కుడైన హరినాత్మ నెఱుగరు జడులు "అయ్యో"

పాతాళ వాసులును పలు లోకవాసులును
యీ తరువాత నుండిన యీ జీవులే
కాతరాన వారి పుణ్యకతలే వినేరు గాని
యీతల శ్రీ హరి కత లెఱుగరు జడులు "అయ్యో"

యిరవై జీగిన ముక్తి లెఱుగని బద్ధులు
యిరవై మనలో నున్న యీ జీవులే
సిరులు పెంచిన వాడు శ్రీ వేంకటేశ్వరు డే
శరణాగతులు దక్క చక్క గాదు జడులు "అయ్యో"
(2-12)

చుక్కల్లోను, దేవతలగాను, ఉన్నవారు స్వర్గం నుండి వెళ్ళిన జీవులే. వారినే దేవతలు అంటూ మొక్కుతారు గాని ఆత్మలో నున్న హరిని తలచరు. పాతాళవాసుల, పరలోక వాసుల కథలు వింటారే గాని దగ్గరనే ఉన్నా శ్రీహరి కథను తెలుసుకోరు. ముక్తి అంటే ఏమిటో తెలుసుకోలేక పోతున్నారు. శ్రీ వేంకటేశ్వరుని శరణు వేడితేగాని బాగుపడరు. వొట్టి జడులు ఈ జీవులు అని అన్నమాచార్యులు ఆవేదన చెందుతున్నాడు.

248 జనులు: ఆ శ్రీహరిని స్మరిస్తే ముక్తి పొందవచ్చు. మరచినా భయపడినా ముక్తి రాదని చెబుతూ.

-బౌళి-

మఱచిన వెఱచిన మఱిలేదు
యెఱిగిన సులభుడు యీ హరి యెక్కడే "ప"

ఆతుమ తొల్లిటిదే అంతరాత్మ తొల్లిటిదే
నేతితో యీ దేహములే నిత్యకొత్తలు
యీ తలనేర్పురులకు నిందే యిహపరములు
చేతిలో నున్నవి యిది చింతించరో జనులు "మఱ"

కాలము నెందూ బోదు కర్మము నెందూ బోదు
జాలి బడ్డమనసే సావిహో యును
పోలింప వివేకులకు పుణ్యమును పాపమును
వేళ వేళనే వున్నవి వెదకరో జనులు "మఱ"

ఆఁకలిని దీరదు అన్నమును దీరదు

తేఁకువ తన ధైర్యమే తీరె గాని

లోకక శ్రీ వేంకటేశుదాసుడైతే జాలు గాని

కాఁక దీరు నిందరికి గనుకోరో జనులు "మం"

(3-104)

ఈ జీవులలో ఆత్మ ముందటిదే అంతరాత్మ ముందటిదే ఈ దేహాలే ఎప్పటి కప్పుడు కొత్తవి. ఇహపరములు రెండూ చేతిలోనే ఉన్నాయి. జనులు దీన్ని గురించి చింతించరు. కాలం, కర్మం ఎక్కడికీ పోవని అవి రెండూ జీవుని ఆశ్రయించే ఉంటాయి. తెలుసుకోలేక మాయలో పడి భ్రాంతి పడుతుంటాడు. వివేకంతో ఉన్నవారికి మాత్రం ఈ పాపపుణ్యాల బాధ ఉండదు. ఆకలి తీరదు. అన్నము చాలదు. ధైర్యంతో శ్రీ వేంకటేశ్వరుని దాసుడైతే చాలు ఈ బాధలు తీరతాయి. అది తెలుసుకోలేక పోతున్నారు జనులు అని అన్నమాచార్యులు ఆవేదన పడుతున్నాడు.

25) __ఋణము:__ ముందటి జన్మల నుండి వెంటాడుతూ వస్తున్న కర్మ అనే ఋణం ఎప్పటికీ తీరడం లేదని, ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టడం లేదని వాపోతున్నాడు ఈ సంకీర్తనలో అన్నమాచార్యులు.

-గుండక్రియ-

ముందటి జన్మము లెల్లా మునుపే బారు జడివడ్డి

యెందు చొచ్చినాను బోనియ్యదీ ఋణము "ప"

నుదుట వ్రాసిన వ్రాలు నూరేండ్ల పత్రము

పొదలు నా కర్మమే పూట కాపు
వెదకి సంసారము వెంట బ్బెతరువు
యిది యెందు చొచ్చినా బోనియ్యదీ ఋణము "ముంద"

పుట్టినప్పుడే తనువు భోగ్యమై నిలిచెను
జట్టి గావినుల పొందు సరియా కలు
నెట్టన రయాహారములు నిచ్చనిచ్చ లంచాలు
దిట్టనై యెందు చొచ్చినా దీరదీ ఋణము "ముంద"

యెక్కువైన శ్రీవేంకటేశు మఱుఁగు చొచ్చి
తెక్కు తోడ సవిగెల దరుగ గను
అక్కరతో నప్పు లెల్లా నవి మాకు దావుచ్చి
చిక్కి యెందు చొచ్చినా జేరు నీ ఋణము "ముందు"

{1-469}

నుదుట రాసిన నారేళ్ళ పత్రం ఈ బ్రతుకు. తీరని ఈ ఋణానికి తన కర్మమే కాపలా ఉంటుంది. ఎక్కడ వున్నా వెదకి వెంటబడి తరుముతుంది ఈ సంసారం. పుట్టినప్పటి నుండే ఈ శరీరం భోగాలకు అలవాటు పడుతుంది. లంచాలు ఇచ్చి తగ్గుకుందామన్నా తీరదు ఈ ఋణం. ఇది తెలుసుకొని శ్రీవేంకటేశ్వరుని మరుగున పడి సేవిస్తే తానే ఆ అప్పులన్నీ తీర్చి ముక్తి ప్రసాదిస్తాడు. అలా చేయనప్పుడు జీవుడు ఎక్కడ దాక్కున్నా వెంటబడి చిక్కించుకుంటుంది ఈ ఋణం.

26) వే రే :- ఇతరులను ఉద్దేశిస్తూ, వేరే అని సంబోధిస్తూ, రాశాడు ఈ సంకీర్తనని. దేహి తన్ను తాను తెలుసుకొని ఈ మాయనుండి బయట పడాలని తోడు ఎవరూ రారని తెలియజేస్తూ,

-గుండక్రియ-

తానే తెలియ వలె తలఁచి దేహితన్ను
మునుపు వారలు మరి వేరే "ప"

కడలేని భవ సాగరము జొచ్చిన తన్ను
వెడలియు వారలు వేరే
కడు బంధముల చేత గట్టుపడిన తన్ను
విడిపియు వారలు వేరే "తానే"

కా గి నినుము వంటి కర్మపు తలపోపు
వే గు దియేటి వారు వేరే
మూ గిన మోహపు మూ కలు తోడి బడ
వ గ దోలేటి వారలు వేరే "తానే"

తిరు వేంకటా చాలాధిపుని గొలువుమని
వెరవు చెప్పెడి వారు వేరే
పరిలోని దురిత కూపముల బడకుమని
వెరవు చెప్పెడి వారు వేరే "తానే"

(1-128)

సంసారం అనే మహాసాగరంలో పడిపోయిన తన్ను బయటికి తీసేవారు, అన్ని బంధాలతో కట్టబడిన తన్ను విడిపించేవారు ఎవరు అని ప్రశ్నిస్తున్నాడు. ఇంకనూ కాగిన ఇనుము వంటి కర్మపు మోపును తలపై నుంచి దింపేవారు, చుట్టు ముట్టిన మోహపు మూకను వెడల గొట్టేవారు ఎవరు? పని పెట్టుకొని మరి దురిత కూపంలో పడుతున్న నన్ను పడవద్దని చెప్పేవారు, అలాగే వటినుండి బయట పడటానికి శ్రీ వేంకటేశ్వరుని కొలిస్తే చాలని చెప్పేవారు ఎవరు అని అన్నమాచార్యులు తన్నుతాను ప్రశ్నించుకుంటున్నాడు.

27. <u>బాధ</u>:- ఈ సంకీర్తనలో పలు బాధల గురించి చెబుతున్నాడు.

సామంతం -

కట కటా యిటు చేసె గర్మ బాధ
యిటువంటి వారికిని నెడయదు బాధ "ప"

దిన దినము బ్రాణులకు దేహనముచే బాధ
తను పోషణములు కందర్ప బాధ
మనసు శాంతికి సదా మమకారముల బాధ
తమిహాని కోర్కులకు దైవగతి బాధ "కట"

వెడయాస చూపులకు వేడుకలచే బాధ
కడు వేడ్కలకు వియోగముల బాధ
తొడల్మిన యెఱుకలకు దురిత బుద్ధుల బాధ
జడియు బరువింతలకు సంసార బాధ "కట"

అరిది నిశ్చయు మతికి ననుమానముల బాధ
సరిలేని జీవులకు జన్మబాధ
తిరువెంకటా చలాధిపుని గని మని కొలుచు
వెరవు చేతన కాని వెడదే మాయ "కట"
(1-239)

ఎలాంటి వారికైనా కర్మ బాధ తప్పదు. దినదినము ప్రాణాలకు జఠరాగ్ని చల్లార్చుకోవడం బాధ. ఎలాగో ఈ దేహాన్ని పోషించుకుంటే పనికి మన్మథుని వల్ల బాధ. మనశ్శాంతి లేక ఎప్పుడూ పిల్లలు, సంసారం అనే మమకారాల పట్ల వ్యామోహం అనే బాధ. తీరని కోరికలకు దైవగతి బాధ. తమకమైన చూపులకు వేశ్యల బాధ. వారినుండి వియోగపు బాధ. తెలుసుకోలేని వారికి ఈ దుష్టబుద్ధుల బాధ పోదు. పరచింతలకు భయపడితే సంసార బాధ. నిశ్చలంగా లేని మనస్సుకు అనుమానముల బాధ. సరిలేని జీవులకు జన్మల బాధ. ఈ బాధలన్నింటినుండి ముక్తి పొందాలంటే ఒక్క వేంకటేశ్వరుడే ఉన్నాడని అతనిని కొలువమని చెబుతున్నాడు అన్నమాచార్యులు.

28) <u>వృథా</u>:- ఎన్ని చేసినా ఆ వేంకటపతిని తెలుసుకొని స్తుతియని జన్మ వృథా అని చెబుతూ!

- ముఖారి -

వెరపులు నొరపులు వృథా వృథా
ధర్మే మరి యింతయును వృథా "ప"
తడయక చేసిన దానయులు వృథ

యెడనెడ నెఱిఁగిన యోజక మృధా
పొడలిలోని హరి నొనరఁగ మతిలో
దడవని జీవము తనకు వృధా "వెర"

జగమున బడసిన సంతానము మృధ
తగిలి గడించిన ధనము మృధా
జగదేక విభుని సకలాత్ముని హరి
దెగి కొలువని బుద్ధియును మృధా "వెర"

పనివడి కూడిన పరిణామము మృధా
పొనర గ నుండిన పనికి మృధా
ఘనుఁడగు తిరువేంకటగిరి హరి గని
మన నేరని జన్మములు మృధా "వెర"

(1-217)

ఈ భూమిపై ఉన్న ఈ భయాలు అన్నీ వృధా. అప్పుడప్పుడూ చేసిన దానాలు వృధా. అక్కడక్కడ నేర్చుకున్న జ్ఞానం వృధ. శరీరంలో ప్రాణం ఉండగా హరిని తలవని జన్మమే మృధా. సంసారంలో ఉన్న ఈ సంతానం వృధా. సంపాదించిన ధనం వృధ. తెలుసుకొని హరిన్ కొలువని బుద్ధి మృధా. పనికల్పించుకొని తెచ్చుకున్న ఈ వార్థులు మృధా. తన్నుతాను తెలుసుకోలేని తన పనికే వృధా. అన్నింటికి మూలమైన ఆ వేంకటేశ్వరుని కొలువని మన జన్మలే వృధా అని అన్నమాచార్యులు తెలియజేస్తున్నాడు.

29) రోత:- పలురకాల రోతల గురించి ఈ సంకీర్తనలో తెలియజేస్తున్నాడు అన్నమాచార్యులు.

-ముఖారి-

అనుమానపు బ్రదుకది రోతా తన
మనసెనయని కూటమి మరి రోత "ప"

అపకీర్తుల బడి ఆడికెలన్నీ
అపవాది యాట అది రోత
వృషము గెలిచేనని వోరు చెరుచుటలు
విపరీతపు గుణవిధమొక రోతా "అను"

తన గుట్టెల్లా నెరిగిన వారల ముందట
తన యిమ్ములు చెప్పుకొనుట రోత
వనితల ముందట వదరుచు వదరుచు
కను గవ గానని గర్వము రోత "అను"

భువి హరిగతి యని బుద్ధి దలచని
యువమానపు మనసది రోత
భవసయారుఢ్డు పరుగు వేంకటపతి
నవిరళముగ గొలువనిదది రోత "అను"

(1-26)

ఎప్పుడూ ఎవరినో ఒకరిని అనుమానిస్తూ బ్రతికే బ్రతుకు రోత.

తన మనస్సు తానే తెలుసుకోకపోవడం రోత. "పకర్మలలో పడి - పహాది ఆవడం, ఒకరు గెలిస్తే తను ఓడిపోవల్సి ఎస్తుందని రెండమ్మెపులా పాడుగొట్టడం అనే విపరీత గుణం రోత. ఈ భూమిష్షైన హరి ఒక్కడే గతి అని తలచి కొలవక పోవడం రోత అని ఏది మంచి ఏది రోత అనే విషయాల గురించి తెలియచేశాడు అన్నమాచార్యులు.

30. <u>చదువు</u>:- మానవుడు తన మేధస్సును, నేర్చిన విద్యలను లౌకిక విషయాలకే ఉపయోగించుకొని పరమాత్మను గూర్చి తెలుసుకోక పోవడం పట్ల ఎంతో విచారిస్తూ అలాంటివాళ్ళను ఉద్దేశించి ఈ కీర్తనలో చెబుతున్నాడు అన్నమాచార్యులు.

-సామంతం-

నా టికి నాఁడే నా చదువు
మాట లాడుమను మఱచేటి చదువు "ప"

ఎనయ నతని నెఱఁగుటకే పో
వెనకవారు చదివిన చదువు
మనసున నతని మఱచుటకే పో
పనివడి యిప్పటి పొథల చదువు "నా టి"

తెలిసి యతనినే తెలెయుటకే పో
తొలుత గృత యుగాదుల చదువు
కలిగిన యాతని గాదననే పో
కలియుగంబులో గలిగిన చదువు "నా టి"

పరమని వేంకటపతి  గనుటకే పో

దొరలగు బ్రహ్మాదుల చదువు
సిరుల నేతని మఱచెడి కొరకే పో
విరసపు జీవుల విద్యల చదువు "నా ధీ"

{1 -91}

ఈ చదువు అప్పటికే నేర్చుకొని మాటల్లోనే మరచిపోతుంటారు. ఇప్పటి మనుష్యులు. పూర్వులు నీతిని తెలుసుకునేందుకు చదివితే ఉన్న నీతిని వొదిలిపెడుతున్నారు ఇప్పటి ప్రజలు. తెలిసిన కొద్దీ ఇంకా ఆ భగవంతుని గూర్చి తెలుసుకొనేవారు అప్పటి ప్రజలు. ఈ కలియుగంలో అసలు భగవంతుడే లేడు అంటున్నారు ఇప్పటి ప్రజలు. శ్రీ వేంకటేశ్వరుని చేరడానికి ప్రయత్నించారు బ్రహ్మాదులైన అప్పటి ప్రజలు. సిరి వ్యామోహంలో పడి ఆ వేంకటేశ్వరుని మరచి పోవడానికి చదువుతున్నారు ఇప్పటి విరసపు ప్రజలు అని ఇప్పటి చదువరుల అజ్ఞానాన్ని గురించి తెలియజేస్తున్నాడు.

31} <u>మేలు</u>: కృశించిపోయిన శరీరంతో బాధలు పడటం కంటే ముందటి జన్మలే మేలు అని చెబుతూ

-దసాక్షి

హీన దశల బొంది యిట్లనుండుట కంటె
నానా విధులను నున్న నాడే మేలు "ప"
అరుదైన క్రిమి కీటకాదులందుబుద్ధి
పరి భావము నెల్ల బడితి గాని

యిర్మైన చింత నా డింత లేదు యీ
నరజన్మము కంటె నాఁడే మేలు "హీన"

గొల గక హేయ జంతువుల యందు బుట్టి
పలువేదనల నెల్ల బడితి గాని
కలిమియు లేమియు గానసే డెలిగి
నలఁగి తిరుగు కంటె నాఁడే మేలు "హీన"

కూప నరకమున గుంగి వెనకడు నౌ
బాప విధుల నెల్ల బడితి గాని
యేపున దరు వేంకటేశ నాకిటువలె
నాపాల గలిగిన నాఁడే మేలు "హీన"

1-3

క్రిమి కీటకాది ఎన్నో జన్మలు ఎత్తి ఎన్నో కష్టాలు పడినా ఈ నర జన్మలో ఉన్నంత చింత అప్పుడు లేదని అదే మేలని చెబుతున్నాడు. హేయమైన జంతువుల మధ్య పుట్టి ఎన్నో బాధలు పడ్డాను. కలిమిలేమి అనే రెండింటి మధ్య నలిగిపోతున్న నేటికంటే నాడే మేలు. నరక కూపమున పడి మళ్ళీ జన్మ ఎత్తానని ఈ జన్మలో ఆ వేంకటేశ్వరుని దృష్టి తనమీద పడితేనే గాని కైవల్యాన్ని పొందలేనని చెబుతున్నాడు.

కొరకే: ఈ సంకీర్తనలో ఏవేవి ఎందుకొరకో తెలియజేస్తున్నాడు.

-దేవ గాంధారి -

తల చిన వన్నియు దనకొరకే వెలి

దెలియుట దేవలో దెలియుట కొరకే "ప"

ఉదయ మందుట భవముడుగుట కొరకే

చదువుట వేలు విచారియు కొరకే

బతుకుట పురుషార్థ పరుఁడౌట కొరకే

యెదిరి గనుట తన్నెఱుఁగుట కొరకే "తల"

తగులుట విడివడ దలఁచుట కొరకే

నొగులుట కర్మమనుభవించు కొరకే

చిగురాట కొమ్మలు చెలఁగుట కొరకే

బెగడుట దురితము వెడఁబాయు కొరకే "తల"

యీవల దెలియుట ఆవలి కొరకే

ఆవల నుండుట యీవలి కొరకే

యీవల నావల నెనయుదిరుగుటెల్ల

శ్రీవేంకటేశ్వరు జేరుట కొరకే "తల"

॥ 1-70 ॥

ఈ దేహాన్ని గూర్చి తెలుసుకోవడం అంతరాత్మని తెలుసుకోవడం కొఱకే. పుట్టుట పోవుట కొరకే, చదువుట మంచిని తెలుసుకోవడం కొరకే. బ్రతుకుట పురుషార్థం కొరకే. ముందు జరగబోయేది తెలుసుకుంటే తన్ను తాను తెలుసుకోవచ్చు. ప్రాణం వచ్చి దేహానికి తగులుట విడిపోవడం కొరకే. విడిపోవడం కర్మను అనుభవించడం కోసమే. చిగుర్లు కొమ్ములవడం కోసమే. ఇవన్నీ తెలుసుకోవడం

దురితాల నుండి బయట పడటం కొరకే. ఇటు ఇటు తిరగడం ఆ వేంకటేశ్వరుని చేరడం కొరకే అని తెలియజేస్తున్నాడు; అన్నమాచార్యులు.

<u>ప్రజలు</u>: అన్నమయ్య ఈ సంకీర్తనలో ప్రజల మనస్తత్వాన్ని తెలియ జేస్తున్నాడు.

-ఆహిరి-

ఏఁటికి దల కెద రిందరును
గాటపు సిరులివి కానరో ప్రజలు "ఏ"

ఎండల బొరలక యేచిన చలిలో
నుండక చరిలో నుడుకక
అండనున్న హరి నాత్మ దలచిన
పండిన పసి డే బతుకరో ప్రజలు "ఏటి"

అడవుల నలయక ఆకు నలము దిని
కడుపులు గాల గఁగర గక
బడిబడి లక్ష్మీ పతికి దాసులై
పొడవగా పదవుల బొందరో ప్రజలు "ఏటి"

పొక్కేటి కాళ్ళ పుండ్లు రేఁగగ
దిక్కుల నంతట దిరుగక
గక్కన తిరువేంకటగిరి పతిగని
వొక్క మనసుతో నుండరో ప్రజలు "ఏటి"

{1-10}

ఎదురుగా ఉన్న సిరిని విడిచి ఎక్కడో వెతుకుతారు. ఈ ప్రజలు ఎండలో మాడిపోక చలిలో వణికి పోక, ఉక్కలో మగ్గిపోక హాయిగా ఉన్న హరిని ఆత్మలో తలిస్తే చాలు బంగారమే పండుతుంది. అడవులలో పడి తిరిగి ఆకులు అలములు తిని కడుపు నిండక బాధపడతారు గాని ఆ లక్ష్మీపతిని తలచి మంచి ఉన్నత పదవులు పొందరు. కాళ్ళు పొక్కేట్టు దిక్కులవెంటా తిరుగుతుంటారు. ఒక్క మనసుతో శ్రీవేంకటేశ్వరుని కొలిచి అన్నింటిని పొందమని ప్రజలకు ఉద్బోధిస్తు న్నాడు అన్నమాచార్యులు.

<u>ఛీ ఛీ:-</u> నాటకంతో కూడిన ఈ జన్మను ఛీ ఛీ అని ఈసడించుకొంటున్నాడు అన్నమాచార్యులు.

-పాట-

ఏటికి నెవ్వరి పొందు యిస్సిరో ఛీ ఛీ
నాటకములాల చేవే నవ్వితి గాదె నిమ్మును "ప"

జవ్వన మదము ఛీ ఛీ చక్క దనమురో ఛీ ఛీ
రవ్వైన రాజస గర్వమురో ఛీ ఛీ
కొవ్వైన మదము ఛీ ఛీ కూరిమి యాసరో ఛీ ఛీ
నవ్వుల దేహము ఛీ ఛీ నవ్వితి గాదె యిమ్మును "ఏటి"

ముచ్చట మమత ఛీ ఛీ ముచ్చ మురిపెము ఛీ ఛీ
బచ్చుర పణములలోని బచ్చన ఛీ ఛీ

తెచ్చుకోలు తావి మూల దిట్ట తనవారో ఛీ ఛీ
పుట్టిన పొకరో ఛీఛీ పోయు గా వీరా కాలము "ఏ టి"

సిరుల చీ కటి సిలుగు సంపద ఛీ ఛీ
వరువిభవము ఛీఛీ వాసిరో ఛీఛీ
కరుణించె దరు వేంకట గిరిపతి నన్ను
విరస వర్తన ఛీ ఛీ వేడె గావే భారము "ఏ టి"

(1-195)

యౌవ్వన మదంతో అందంగా ఉన్నాననే రాజస గర్వంతో కొవ్వి ఈ దేహాన్ని ఆశలు పెంచుకొని నవ్వుల పాలయ్యాను. మూడు నాళ్ళముచ్చట ఈ మమతలు. ఇవన్నీ తెచ్చుకోలు వంటివి. ఈ దేహం ఎప్పుడూ ఉండదు. నశించిపోతుంది. సిరులు, సంపదలు అనేవి చీకటిలో వచ్చే ఉపద్రవం లాంటివి. అందులోనే పడి నివసిస్తారు గాని ఆ వేంకటేశ్వరుని తలిస్తే మీ బాధలు తొలగి పోతాయి కదా అని అన్నమాచార్యులు ఉద్బోధిస్తున్నాడు.

<u>మాయ:</u> ఈ ప్రకృతి అంతా మాయ వ్యాపించి ఉంది. దాని గురించి ఇంకొకరికి ఉపదేశించడం వృథా. తాను ముందు తెలుసుకొని ఈ మాయనుండి బయటపడమని అన్నమయ్య ఇందులో తెలియజేస్తున్నాడు.

-దేసాళం-

నిండు కంతటా నున్నది నీమాయ
వొండొకరు జనులకు నుపదేశించ నేలా "ని"

నేరకుండే సంసారము నేరుపును నీ మాయ
చేరుకుంటే గడులోను చేసుకొను నీమాయ
మీర కొడబడకుంటే వాడబరచు నీమాయ
పేరి బిడ్డలకు తండ్రి బుద్ధి చెప్పవలెనా "నిండు"

నాలికె కారు రుచులు నలి దెలుపు నీమాయ
బేలుడై విరక్తుడై బిక్షమెత్తియు నీమాయ
పాలు మాలే మందున్నైనా పని సేయించు నీమాయ
రేలు బగళ్ళొకరు ప్రేరేపు చుండవలెనా "నిండు"

చొక్కించి నోరు జాతికి సాటి చూపు నీమాయ
వెక్కు లాగుల నన్నిటా బెనగియు నీ మాయ
వెక్కని పల మొల్లంగ విభుడ శ్రీ వేంకటేశ
తక్కక నీ మహిమిది తలపించవలెనా "నిండు"

(3-237)

ఈ మాయ సంసారాన్ని నేర్పి ఆ సంసారానికి లోబడి పోయేట్లు చేస్తుంది. పేరి తండ్రి బిడ్డలకు బుద్ధి చెప్పడం లాంటిది ఈ మాయ. నాలకకు అన్ని రుచుల గురించి తెలియజేస్తుంది. చివరికి వాటికోసం భిక్షమెత్తడానికి కూడా సంశయించని స్థితికి తీసుకువస్తుంది. ఏదో ఒక పనికిమాలిన పని చేయిస్తుంది. దీనికోసం రేయి పగలు ఒకరు ప్రేరేపించవలసిన పనిలేదని అంతా తానై ఉంటుంది ఈ మాయ. సూటిగా ఈ మాయనుండి బయటపడడానికి శ్రీవేంకటేశ్వరుని తలచి విముక్తి పొందవచ్చని తెలియజేస్తున్నాడు అన్నమాచార్యులు.

ముఖారి

హేయము తన వాసన లేల వాసనను
చేయున్న హానసిదే చెప్పరాని హేయ "హే"

జంగిలి మనుజునకు ఘరుసఁ బాపమె చవి
అంగ విడువలదండే నగ్గల మౌను
ముంగిట నిల్చాలుండ గఁ ముట్టఁగోరుఁబరస్త్రీల
యెంగిలికి రెండు నరే యిదివో హేయ "హేయ"

పరగిన జీవునికి పయేండ్రియాలే సఖము
ధరవెంత గాలమైన తనివి లేదు
సిరులు దనకుండి నాఁ జేయిబాఁచుఁబరులకు
యిరవు లెర గరాదు యిదివో హేయ "హేయ"

శ్రీ వేంకటేశ్వరుడు చేరి యాత్మలో నుండ గ
భావియు నితని కృప ఫలియు నాఁడు
పూవు వంటి సంసారము పొదుగాక వుండఁగాను
ఆవటియుఁ బాణుఫలాలదివో హేయ "హేయ"

(3-290)

ఈ హేయములన విడిచిపెట్టవలసిన వాడిని కూడా విడిచిపెట్టడం లేదు. వయదలో ఉన్నప్పటికి మనిషి ఏదో ఒక పాపము చేస్తునే ఉంటాడు. ఇంటిలో భార్య ఉండగా పరస్త్రీలను కోరుతుంటారు. అలశయంతో ఉన్న జీవునికి

పంచేంద్రియాలే సుఖం కలిగిస్తాయి. ఈ భూవిష్ణన ఎంతకాలం ఉన్నా తనివి తీరదు. తనకు ఎంత సంపద ఉన్నా ఇతరులను యాచించడం మానరు. ఇదంతా మాయ. సంసారం పూవులాంటిది. పొద్దుగూకడంతో వాడిపోయి రాలిపోతుంది. ఈ సంసారంలో పడకముందే ఆ వేంకటేశ్వరుని తలచి పుణ్యఫలం అయిన మోక్షాన్ని పొందమని చెబుతున్నాడు అన్నమాచార్యులు.

"పరమాత్ముని నోర బాడుమను యిరు
దరులు గుడంగ దోసి దయ్యే మాయ"
(1-130)

"ఏమని పొగడవచ్చు నిటువంటిది నీమాయ
కామించి బ్రహ్మాదులను గప్పిన మాయ"
(2-180)

"సోదించ చూడ( బోతే చూచి మఱపు
వో దేవ దేవ మించెనో పోని మాయ"
(2-458)

"హరి దగ్గరనే వున్నా డందా కా బార నదు
కురుచలోనే మగుడు గోవిందు మాయ"
(3-303)

"నేనా గెలువ లేను నీ మాయ"
(3-540)

"దైవమా నీవె యిందు దయతలచు ట గాక
తోవనున్న జీవులెట్లు తోసేరు నీమాయ".

"అణు మాత్రపు దేహానంతేనేను
మణిగెడ లేవెద ముందర గానను" (3-347)

మొదలైన గేయాలలో ఈ మాయను గురించి క్షుణ్ణంగా తెలియజేశాడు అన్నమాచార్యులు.

సుంద:- "తెలుసుకోండి అనే దానికి గాక, సుమా! అనే ఏకవచన శబ్దానికి బహువచనంలో సమానార్థకంగా ఈ సుండ పదాన్ని వాడినట్లు తెలుస్తుంది. ఏది మంచి ఏది చెడు అని తెలియజేస్తూ, ఇవన్నీ ఆ ఇందిరాపతి మాయలే అని తెలియ జేస్తున్నాడు అన్నమాచార్యులు.

-ముఖారి-

ఇందిరాపతి మాయలు యింతలు సుండీ
మందలించి హరి గొల్వ మనుదురు గాని "ప"

అతివల చూపులే ఆయాలు దాకే జుండీ
జితమైన పులకల జిల్లులే జుండీ
రతి పరవశములు రాగిన మూర్ఛలు సుండీ
మతిలో దప్పించుక మనుదురు గాని "ఇంది"

మోజయించే చన్నులే మించు చెట్లుగుండ్లు సుండీ
మెఱుగు మోవులే మచ్చు మేపులు సుండీ
మజీ మంచి మాటలు మాయపుటురులు సుండీ
మఱవక తప్పించుక మనుదురు గాని "ఇంది"

బలుసంసారపు పొందు పాముతోడి పొత్తు సుండీ
వెలలేని వలపులు విషము సుండీ
యిలమీఁదితో శ్రీ వేంకటేశ్వరు మఱుఁగు చొచ్చి
మలయుచు సొలయుచు మనుదురుగాని (1-494) "ఇంది"

ఇంతులు వారి చూపులు ఎలాంటి వారికైనా పులకలు రేపుతాయని,
శరీర వాంఛలపట్ల మూర్ఖుడేట్లు చేస్తారని వారిని తప్పించుకొని బ్రతకండి.
స్త్రీల శరీరంలో అవయవాలు అన్నీ మాయ. ఆ వైకల్యంలో పడవద్దు. ఈ సంసారం
పాముతో పొత్తు కుదుర్చుకోవడం లాంటిది. స్త్రీల వలపులు అన్నీ విషంతో కూడి
నవి. తెలుసుకొని శ్రీవేంకటేశ్వరుని శరణు వేడిన వారినంది రక్షింప బడతారని
అన్నమయ్య హెచ్చరిస్తున్నాడు.

## సాళంగం

జ్ఞాను లాల యోగు లాల సకల విరక్తులాల
నానా విధాల నివి నమ్మకురు సుండీ "ప"

అలరి యింతుల యధరామృతము లివి యెల్ల
కాలకూట విషముల కరణి సుండీ
శిలముతో వీరల చెట్టులు వట్టుటలెల్లా
బాల నాగాల ధాడికి పట్టుట సుండీ "జ్ఞాన"

కాంతలు నవ్వుచు నైనా గన్నుల జూచిన చూపు
పంతమున నలుగుల పాతర సుండీ
బంతుల నెదుట నున్న పడతుల చన్నులివి
కంతల నొడ్డిన బడి గండ్లు సుండీ "జ్ఞాన"

జవ్వనపు గామినుల సరసపు మాట లెల్లా
దువ్వెన్నెన యుక్కి చొక్కు మంత్రాలు సుండీ

యిష్టులను శ్రీవేంకటేశ్వరు దాసులకివి

చెప్పిన జెప్పినట్టు చేసేవి సుండీ "జ్ఞాన"

(2-26)

జ్ఞానులు, యోగులు అన్నింటియందు విరక్తి కలిగిన వారు అయినప్పటికి స్త్రీలపట్ల వ్యామోహం పెంచుకుంటారని అలాంటి వారికి తెలుసుకోమ్మని చెబుతున్నాడు, అన్నమాచార్యులు. ఇంతుల అధరామృతములు కాలకూట విషాలవంటివి. వారి చేతులు పట్టుకొనుట పాములను పట్టుకున్నట్లే. కాంతలు నవ్వుతూ చూసిన చూపు బాధపడి తీసిన పాతర గోయి లాంటిది. యవ్వనంలో ఉన్న కామినుల సరసపు మాటలు అన్నీ పసికిరాని మంత్రాల లాంటివి. శ్రీహరి భక్తులకు మాత్రం ఇంద్రియాలు ఈ మాయలో పడక చెప్పినట్లు వింటాయి, అని అన్నమాచార్యులు తెలియజేస్తున్నాడు.

ఇంకనూ ...

"హరి నెఱఁగ నిపుణ్య మంటేరుగాన

దురితాలే దురితాలే దురితాలే సుండీ"

(1-219)

"నమ్మ లేము కాన లేము నరులాల మనసింతే"

(2-96)

"చూచె చూపొకటి సూచి గుటి యొకటి

దాచి రెండు నొకక్షితే దైవమే సుండీ" (2-141)

"శ్రీపతి యొకఁడుండగాఁ జిక్కిఁనవారి నమ్ముట"

(3-169)

"అల్లనాడే యిదెఱఁగ వెన్నతిమొ గాని" (3-399)

మొదలైన సంకీర్తనలలో ద్వైతం చేసే మాయను గురించి తెలుసుకొని స్త్రీలపట్ల వ్యామోహం పెంచుకోవద్దని మోక్ష మార్గం అయిన శ్రీపతిని ప్రార్థించి మోక్షాన్ని పొందమని అన్నమాచార్యులు ఉద్బోధించారు.

<u>బ్రహ్మమొకటే:</u> అన్నమాచార్యులు అద్వైతి. ఆ తత్వాన్ని ఈ సంకీర్తన బల పరుస్తుంది.

-భౌళి-

తందనాన ఆహి తందనాన పురె
తందనాన భళా తందనాన. "ప"

బ్రహ్మమొకటి పరబ్రహ్మమొకటి పర
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే "తంద"
కందువగు హీనాధికము లిందులేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ
ఇందులో జంతుకుల మంతా నొకటే
అందరికి శ్రీహరే అంతరాత్మ "తంద"

నిండార రాజు నిద్రించు నిద్రయునొకటె
అండనే బంటు నిద్రదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి యొకటే
చండాలు డుండేటి సరిభూమి యొకటి "తంద"
(2-385)

పరబ్రహ్మము బ్రహ్మము ఒకటే అని ఉద్బోధిస్తున్నారు ఈ సంకీర్తనలో అన్నమాచార్యులు. సృష్టిలో ఉన్న న్యూనాధికతలు, ఎక్కువ తక్కువలు లేని చోటు ఒక్కటే, పశు, పక్షి, మనుష్యాది జీవకోటికి సమత్వం సిద్ధించేది భగవంతుని సన్నిధిలో మాత్రమే. ఆ శ్రీహరి జగదంత రాత్ముడు కనుక జగత్తంతా ఒక్కటే. రాజుకి, సేవకునికి, పండితునికి, పామరునికి అందరికి నిద్ర భయమైథునాలు సమానము. పుణ్యులైన, పాపకర్ములు అయినా ఎవ్వరైనా వారికి ఐహికాముష్మిక రక్షణ ఇచ్చేది శ్రీహరి తిరునామమే అని అద్వైత తత్వాన్ని చక్కగా వివరించాడు అన్నమాచార్యులు.

పట్టిన దెల్లా బ్రహ్మము

దట్టపు జడునికి దైవమేలా "పల్ల"

§1-457§

ఈ సంకీర్తనలో అన్నీ బ్రహ్మమయమే అని చెబుతూ శ్రీ వేంకటేశ్వరుని దాసులకు మాత్రం అతని కృపే బ్రహ్మత్వాన్ని కలిగిస్తుందని తెలియజేస్తున్నాడు అన్నమాచార్యులు.

ఈవిధంగా అన్నమాచార్యులు తన సంకీర్తనలలో తత్వాన్ని ప్రబోధించారు.

# ఇతర వాగ్గేయకారుల తాత్త్విక గేయాలు

సంస్కృతంలో జయదేవుడు, లీలాశుకుడు ప్రముఖ వాగ్గేయకారులు. ఆదే విధంగా తెలుగులో తాళ్ళపాక వంశీయులైన అన్నమాచార్యులు, తిరుమలాచార్యులు, తరువాత క్షేత్రయ్య, నారాయణ తీర్థులు, భక్తరామదాసు, సారంగపాణి, పోతులూరి వీరబ్రహ్మం, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి, త్యాగరాజు, మంగళంపల్లి బాలమురళీకృష్ణ మొదలయిన వారు. వీరిని వాగ్గేయకారులుగా సంగీత, సాహిత్య చరిత్రకారులు పేర్కొన్నారు.

పదంలోని వాక్కును గేయాన్ని కలిపి రచన చేయగలవాడు వాగ్గేయకారుడు. "శార్ఙ్గదేవుడు సంగీత రత్నాకరంలో వాగ్గేయకారుని గూర్చి నిర్వచించిన దానిని బాలాంత్రపు రజనీకాంతరావు గారు వివరించారు.

"వాఙ్మాతు రుచ్యతే గేయం ధాతు రిత్యభిధీయతే

వాచం చగేయం చ కురుతే యః స వాగ్గేయకారః"

పదంలోని వాక్కు మాతువు. గేయం ధాతువు. ఆట్టి వాక్కును గేయాన్నీ రచియింపగలవాడు వాగ్గేయకారుడని అర్థం"[1]

పదకవితా వికాసానికి తోడ్పడిన వారిలో ఆద్యుడు అన్నమయ్య. తరువాత పేర్కొనదగ్గ ప్రముఖ వాగ్గేయకారులు భద్రాచల రామదాసుగా పిలవబడుతున్న కంచెర్ల గోపన్న, సారంగపాణి, త్యాగయ్య.

---

1. బి. రజనీకాంతరావు, ఆంధ్రవాగ్గేయకార చరిత్రము, పుట -48-55.

అన్నమాచార్యులు శృంగార సంకీర్తనలతో పాటు ఆధ్యాత్మిక సంకీర్తనలు కూడా రచించారు. వాటిలో ఆయన తత్వాన్ని ఉపదేశించారు. అదేవిధంగా రామదాసు, సారంగపాణి, త్యాగయ్య కూడా భక్తి, పూరితమైన కీర్తనలతో పాటు తత్వాన్ని ఉపదేశించే ఆధ్యాత్మిక గేయాలను కూడా రచించారు.

5.1. <u>భద్రాచల రామదాసు:</u> భద్రాచల రామదాసుగా పేరుపొంది ఆంధ్రదేశంలోనే కాకుండా భారతదేశం అంతటా కీర్తి పొందిన భక్తాగ్రేసరుడైన వాగ్గేయకారుడు రామదాసు. ఇతని అసలు పేరు కంచెర్ల గోపన్న.

గోపన్న తల్లిదండ్రులు కామమ్మ, లింగన మంత్రులు. ఇతని స్వగ్రామం తెలంగాణా ప్రాంతంలోని నెలకొండపల్లి. ఇతనికి వైష్ణవమిచ్చిన గురువు రఘునాథ భట్టాచార్యులు. గోపన్న క్రీ॥శ॥ 1620 ప్రాంతంలో జన్మించి 1680 వరకు జీవించినట్లు చరిత్ర పుస్తకాలను బట్టి తెలుస్తుంది. ఈకాలంలో గోల్కొండ రాజ్యాన్ని అబుల్‌హసన్ తానాషా పరిపాలిస్తూ ఉండేవాడు. అతని కొలువులో ఉన్న అక్కన్న, మాదన్నలనే అన్నదమ్ములు గోపన్నకు మేనమామలు. వారి మూలంగానే 1650 ప్రాంతంలో గోపన్న భద్రాచలం తహసిల్దారు అయ్యాడు. మహాభక్తుడు, భజన కీర్తనల రచయిత, వేదాంతి అయిన కబీరుదాసుకు ఇతడు శిష్యుడు. కబీరుదాసు ఇతనికి తారక మంత్రోపదేశం చేశాడు. "అజ్ఞానంతో సంసార బంధంలో కష్ట సుఖాలు పడేవాళ్ళకు ఒకదారి తెలియదు. వాళ్ళకు మోక్షం కలుగదు. కనుక నువ్వు సూపరుడవై శ్రీరాముని ధ్యానించు నీకు త్వరలో ఆదేవుడు ప్రత్యక్షమవుతాడు"[1]

---

(1) తూమాటి దోణప్ప, రామదాసు, తెలుగువైతాళికులు, పుట-18.

అని కబీర్‌దాసు రామతారక మంత్రమైన 'ఓం రామాయనమః' అనే ఆరక్షరాల తారక మంత్రాన్ని ఉపదేశించాడు. మంత్రోపదేశం పొందిన గోపన్న "శ్రీరామ నామం మరువాం మరువాం, సిద్ధము యమునకిక వెరువాం వెరువాం" అని కీర్తనలు పాడడం మొదలు పెట్టాడు.

బంధు మిత్రుల సలహాతో గోపన్న పెళ్ళి చేసుకున్నాడు. భార్య కమలమ్మ సౌందర్యవతి, ఉత్తమ ఇల్లాలు, కొంతకాలానికి గోపన్నకు ఒక బిడ్డ పుట్టాడు. ఆ బిడ్డకు రఘురాముడు అని పేరు పెట్టారు. ఒకసారి రామునికోసి ప్రార్థిచేసిన శుభ సమయంలో బ్రాహ్మణులకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటుచేశాడు. ఆ సందర్భంలో ఎవరి పనుల్లో వారుండగా గోపన్న కొడుకు గంజిగుంటలో పడిపోగా భార్య కమలమ్మ ఆ బాలుని బయటికి తీసి అన్నసమారాధన పూర్తయ్యేవరకు ఎవరికి చెప్పకుండా తాను ధైర్యం తెచ్చుకుంది. బిడ్డచనిపోయిన సంగతి గోపన్నకు కూడా చెప్పలేదు. తరువాత విషయం తెలుసుకున్న గోపన్న అన్నింటికీ ఆ రాముడే ఉన్నాడులే అనుకొని, ఆ రాముని ప్రార్థించి బిడ్డను బ్రతికించుకోవాలని భార్యకమల ఊరి జనం వెంటరాగా భద్రాద్రిరాముని చేరి ఆ దేవుని అనేక విధాలుగా ప్రార్థించాడు. శ్రీరాముని మనసు కరిగేలా ప్రార్థించిన రామదాసు కోరిక నెరవేరింది. చనిపోయిన బిడ్డ నిద్రనుండి లేచినట్లు లేచాడు. అతని వెంటవచ్చిన ఊరి జనం గోపన్న భక్తికి చేతులు జోడించారు. గోపన్న నిజమైన రామభక్తుడని పొగిడారు. ఆనాటినుండి గోపన్న భక్తరామదాసుగా లోకంలో వ్యవహరించబడ్డాడు.

రామదాసు తహసిల్దారుగా ఉంటూ సర్కారు ధనం ఖర్చు పెట్టి భద్రాద్రి

రామాలయానికి మరమ్మత్తులు చేయించాడు. సర్కారు ధనం, దేవునికి ఖర్చుపెట్టి నందుకు గాను గోల్కొండ నవాబు ఆగ్రహానికి గురియై, కారాగార శిక్షపొందాడు. పన్నెండు సంవత్సరాలు కారాగారం అనుభవిస్తూ, శ్రీరాముని వేడుకుంటూ అనేక కీర్తనలు రచించాడు. గోపన్న భక్తికి మెచ్చి చివరకు శ్రీరాముడే లక్ష్మణ సహితుడై వచ్చి పైకం చెల్లించి చెరనుండి విడిపించినట్లు తెలుస్తుంది.

“రామదాసుగారి కీర్తనలను భజన గోష్ఠులలో తప్ప సంగీత కచేరీలలో తలవనే తలవరు. ఆ కీర్తనలలో ఆ విద్వాంసుల విద్వత్ప్రకర్షకు అవకాశం తక్కువయి, సంగీత రచన సరళ స్వరలయాన్వితమై భావస్ఫురణ సాటియై సామాన్య జనానికి గుంపులుగా కూడి పాడుకోటానికి కూడా సుకరమైన సులభ రచనలు ఉండటం కూడా శాస్త్రీయ విద్వాంసులకు వాటి యెడల అనాదరం కలిగించి ఉండవచ్చు”[1] అని రజనీకాంతరావుగారు పేర్కొన్నారు.

రామదాసు సంస్కృతాంధ్ర భాషలలో పాండిత్యం సంపాదించినట్లు తెలుస్తుంది. గోల్కొండ తురుష్క ప్రభుత్వంలో అధికారి కనుక పారశీక, ఉర్దూ భాషలలో కూడా నిష్ణాతుడై ఉండాలి. అతని కీర్తనలలో ఛందోరీతులు బట్టి దేశీయ గేయరీతులను ఎక్కువగా వాడినట్లు తెలుస్తుంది. “ఆనంద భైరవి రాగం మన సంగీత చరిత్రలో మొట్టమొదట ఉపయోగించిన వాగ్గేయకారుడు రామదాసు. ఈ రాగం ప్రత్యేకంగా తెలుగువారిది. క్షేత్రయ్య కూడా దీనిని ఎక్కువగా వాడాడు. అందుకనే ఇదిమొదట ఆంధ్రభైరవి తరువాత ఆనంద భైరవి అయిందేమో”[2] అని గంగప్పగారు చెప్పారు.

---

1. బి. రజనీకాంతరావు, పీఠిక, రామదాసు కీర్తనలు, పుట-
2. ఎస్. గంగప్ప, తెలుగులో పదకవిత, పుట-81.

రామదాసు కీర్తనలు కేవలం భక్తి సాధనకు మాత్రమే రచించినట్లు చెప్పవచ్చు. ఆయని కీర్తనలు సహజ భక్తితో, భావావేశంతో, తన్మయత్వం పొంది అప్రయత్నంగా గానానుగుణంగా రచించిన సంశమైన సంకీర్తనలు. అందుకే ఒకసారి ఎన్ని గొంతుకలు పాడినా శ్రావ్యంగా వినిపించే బృందగీతాలుగా ఈ నాటికీ పాడబడుతున్నాయి. "రామదాసు రచించినవి అని గుర్తుపట్టదగిన కీర్తనలు 100 నుండి 108 వరకు దొరుకుతున్నాయి." [1] శ్రీ మంచాళ జగన్నాథరావుగారు స్వర సహితంగా సేకరించిన రామదాసు కీర్తనలు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రకటించింది.

రామదాసు శ్రీరామ భక్తుడు. భజన గోష్ఠులలో రామదాసు కీర్తనల తర్వాతనే పాడబడిన వారి కీర్తనలకు పేరు. ఈయన కీర్తనలు భక్తిప్రధానమై, వైరాగ్య నీతి ప్రబోధాత్మకాలై ఉంటాయి. హరినామస్మరణమే ముఖ్యం అని ఇతరం అప్రధానమని చెబుతూ అనేక కీర్తనలు రచించాడు.

రామదాసు తాత్త్విక గేయాలు:

ఖమాచ్ - ఆది

ప. రామజోగి మందు కొనరె ఓ జనులారా "రామ"

అ.ప. రామజోగి మందుకొని - ప్రేమతో భుజించుడన్న
కామక్రోధ లోభ మోహ ఘనమైన రోగాలకు మందు

చ. కాటుక కొండల వంటి కర్మములెడబాపే మందు
సాటిలేని జగమునందు స్వామి రామజోగిమందు "రామ"

---

1. ఎస్. గంగప్ప, తెలుగులో పదకవిత, పుట -81.

వాదుకు చెప్పిగాని వారి పాపములు గొట్టి

మదమతో• భద్రాద్రియందు ముక్తిని పొందించే మందు

సదయుడైన రామదాసు మదముతో సవించే మందు ! "రామ"

ఈ కీర్తనలో కాటుక కుండల వంటి కర్మములు అనగా చీకటితో నిండిన అజ్ఞానం దూరయేసి శరీర మందలి కామ క్రోధ లోభ మోహాది రోగాలను పోగొట్టి ముక్తిని కలిగించే రామతారక మంత్రమనే మందును భుజించి తరించమని రామదాసు బోధించాడు•

ఆఠాణా - తిశ్రమక

ప• శ్రీరామ నామమే జిహ్వకు స్థిరమై యున్నది యున్నది

శ్రీరాముల కరుణయు లక్ష్యకరమై యున్నది యున్నది "శ్రీరామ"

చ• ఘోరమైన పాతకముల గొట్టు నన్నది ఏమన్న

చేరకుండ ఆపదల చెండే నన్నది అన్నది "శ్రీరామ"

2• దారి తెలియని యమదూతలను తరిమెనన్నది అన్నది శ్రీరామ

నారాయణ దాసులైన వారికి అనమైయున్నది యున్నది "శ్రీరామ"

3• మాయా వాదుల పొందక మాన మన్నది అన్నది మే

కాయము లస్థిరములని కలపోయున్నది అన్నది "శ్రీరామ"

---

(1) మంచాళ జగన్నాధరావు (సంపా) రామదాసు కీర్తనలు పుట -222•

4· బాయక గురు రాయని బోధన చేయుచున్నది ఉన్నది
ఏయెడ జూచినగాని తాను ఎడబాయకున్నది ఉన్నది "శ్రీరామ"

5· కామ క్రోధ మోహాంధ కారముల మానుడన్నది అన్నది
మోదముతో పరస్త్రీల పొందు మానమన్నది అన్నది "శ్రీరామ"

6· వలదని దుర్విషయముల వాంఛ విడుడన్నది అన్నది నే
తలపున హరి పాదకమలము లుంచతగునని అన్నది అన్నది "శ్రీరామ"

7· కోపమని యొడి ప్రకృతిని కొట్టుమన్నది అన్నది
యిప్పుడు పాపుని వేయునిన దారిమాపెదనన్నది అన్నది "శ్రీరామ"

8· ఏపు మీర నోరుల దోషము లెనుకన్నది అన్నది
ఏపాప బంధము పట్టుపడవదని అన్నది అన్నది "శ్రీరామ"

9· భక్తి భావము తెలిసి మీరు బ్రతుకు డన్నది అన్నది పరమ
భక్తులకు సేవసేయుము ప్రబలుడని అన్నది అన్నది "శ్రీరామ"

10· ముక్తి మార్గమునకు యిదే మూలమన్నది అన్నది
భక్తుడు భద్రాద్రిల రామదాసు డన్నది అన్నది[1] "శ్రీరామ"

ఈ కీర్తనలో అస్థిరమైన ఈ శరీరాన్ని నమ్మి మాయావాదుల స్నేహం చేయవద్దని, పరస్త్రీల పొందు కోరవదని, కామక్రోధాది గుణాలకు, లొంగిపోవదని రామతారక మంత్రాన్ని ఎప్పుడూ స్మరిస్తూ ముక్తిని పొందమని రామదాసు బోధియాడు.

---

(1) ఎం·జగన్నాథరావు (సంపా) రామదాసు కీర్తనలు, పుట-345·

వరాళి - ఆది

"అయ్యయ్యో నేడెల్ల ఈ జీవునకు సుఖ మెయ్యెడ లేదు గదా రామయ్య"

చయ్యన రఘుకుల సార్వభౌమ ఏ చందాన (బ్రో)చెదవో రామయ్య"

వనజ నాభుని మాయ తెలియకనే వెళ్ళి - వగల బొందుచుంటిగా కొన్నాళ్ళు"

మునుపు చేసిన పుణ్యపాప సంఘములచే మునిగి తేలుచుంటిగా కొన్నాళ్ళు"

ఎనుబది నాల్గులక్షల యోనాలందెల్లెట్టి వెసరక పుట్టితిగా కొన్నాళ్ళు"

అయ్య ఆలంబనము లేక నాశనమున ।నలసట నొంది తిగా కొన్నాళ్ళు"

మేను తెలియగ లేక మిన్ను లోపల జిక్కి యమునకు గనుంటిని గదా కొన్నాళ్ళు"

ఈలాగు వచ్చి మేఘ మధ్యమునందు నీడమై బడుచుంటిగా కొన్నాళ్ళు"

జాలినొంద సూర్యకిరణములో జొచ్చి నలనము నొందితిగదా కొన్నాళ్ళు"

వర్షములో జిక్కి వసుమతి పైదని వర్తించుచుంటి గదా కొన్నాళ్ళు"[1]

ఇలా 27 వరకాలతో సాగుతుంది ఈ గేయం. ఈ గేయంలో పుట్టుట, పోవుట అనేవి ఎలా జరుగుతున్నాయి? జీవుడు కర్మను ఎలా అనుభవిస్తున్నాడు? సూక్ష్మరూపి అయిన జీవుడు ఎలాంటి మార్పులు పొంది తిరిగి పుడుతున్నాడు? అనే రహస్యాలను చిన్న చిన్న మాటలలో రామదాసు చెబుతున్నాడు.

శ్రీరాముని నవవిధ భక్తులను నమ్ముతున్న వారిని గురించి రామదాసు క్రింది కీర్తనలో తెలియజేశాడు.

---

(1) ఎం. జగన్నాథరావు (సంపా) రామదాసు కీర్తనలు పుట -467.

నరహరి నమ్మక నరులను నమ్మితె
నరజన్మ వీడేరునా ఓ మనసా "నర"

చెరకులుండగ వెర్రిచెంకులు నమిలితే
జిహ్వకు రుచిపుట్టునా ఓ మనసా "నర"

చ. కొమ్మయుండగ కొమ్మ బొమ్మను కలిసితె
కోరిక కొనసాగునా ఓ మనసా
అమ్మయుండగ పెదమ్మను యడిగితె
నర్థము చేకురునా ఓ మనసా "నర"

అన్నముండగ గుల్ల సున్నము తింటె
యాకలి వెత తీరునా ఓ మనసా
కన్నెలుండగ చిత్రకన్నెల గలిసిన
కామపు వ్యథ తీరునా ఓ మనసా [1] "నర" (కె-78)

ఈ కీర్తనలో ఏది జిహ్వకు రుచి కలిగిస్తుందో దానిని తెలుసుకొని తినమని చెబుతూ మంచి భార్య ఉండగా కొమ్మ బొమ్మను కోరడం వల్ల కోరిక తీరదు. ఏదైనా అడగాలనుకుంటే అమ్మను అడుగు. అర్థం చేకూరుతుంది. అన్నం ఎదురుగా ఉండగా వదిలి సున్నం తింటే ఆకలి తీరదు. కలలో కన్యలతో కలిస్తే కామపు వ్యథ తీరదు. కనుక ఆ నరహరిని నమ్మి ఈ నరజన్మ నుండి విముక్తి పొందవచ్చు అని రామదాసు జీవులకు ఉద్బోధిస్తున్నాడు.

---

(1) రామదాసు కీర్తనలు -కె.-78.

వైరాగ్య ప్రబోధం చేస్తూ :

ప. భళీ వైరాగ్యంబెంతో బాగై యున్నది, చం

చలమైన నామస్మరణ నిశ్చలమై యున్నది "భళి"

చ. అరిషడ్వర్గములు నన్నంట కున్నవి శ్రీ

హరి నామస్మరణ జిహ్వకు అనువై యున్నది "భళి"

గురుధ్యానమున మనసు కుదురై యున్నది చిత్త

విరుపది యారింటిమీద నరుదై యున్నది "భళి"

పరమ శాంతమొన్నగను బాగై యున్నది మాకు

పరతత్వ మందే మా బుద్ధి పట్టియున్నది "భళి"

విరసము పోరు లేని విధమై యున్నది మాకు

ప్రకృతి యొడబాసి మోక్షమున కరువై యున్నది "భళి"

గురి భద్రాద్రీశునందే గురుతై యున్నది యిప్పుడు

తరుమరలేక రామదాసుడన దగియున్నది [1] "భళి"

(క-27)

ఈ కీర్తనలో రామనామ స్మరణ వల్ల మనస్సు చలించకుండా స్థిరంగా ఉందని వైరాగ్యం ఎంతో బాగుందని, కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్యాలు తనను చేరకుండా ఉన్నాయని, గురుధ్యానం వల్ల మనస్సు ఇరవై ఆరింటిమీద నిలిచి ఉండి, శాంతంగా ఉండి పరులను సేవించడంలో బుద్ధి కలిగి ఉందని మోక్షం

---

(1) రామదాసు కీర్తనలు, కీ-27.

పొందడానికి ఆ శ్రీరామచంద్రుని స్మరణయుండే లక్ష్యమై ఉండాలని రామదాసు చెబుతున్నాడు.

ఈ విధంగా రామదాసు తన కీర్తనలలో భక్తిని ప్రధానంగా వెల్లడించినప్పటికీ, ఇతర వాంఛలలో మునిగి ఉన్న జీవులను వాటిని విడిచి శ్రీరామచంద్రుని సేవించమని, నిజాన్ని కలిగి ఉండే వైరాగ్యాన్ని స్వీకరించమని తన కీర్తనలలో తెలియజేశాడు. ఈ విధంగా వైరాగ్యాన్ని, ఆధ్యాత్మిక చింతనను కలిగించే గేయాలు తత్త్వ సంబంధి గేయాలుగా చెప్పవచ్చు. రామదాసు తన గేయాలలో మనసా! అని తన మనస్సునే ముందుగా సంబోధించుకొని తరువాత ఇతరులకు చెప్పడానికి ప్రయత్నించాడు.

2. <u>సారంగపాణి:</u> (1680-1750)

తెలుగు పదకర్తల్లో, రామదాసు, క్షేత్రయ్యల తరువాత పేర్కొనదగ్గవాడు సారంగపాణి. తెలుగు పదకవిత అన్నమాచార్యునితో ప్రారంభమై క్షేత్రయ్యతో స్థిర రూపం పొంది, సారంగ పాణితో విస్తృతి పొందింది. తెలుగు పదవాఙ్మయంలో సారంగపాణి పదాలకు కూడా ఒక ప్రత్యేక స్థానం ఉందని చెప్పవచ్చు.

సారంగపాణి చిత్తూరు మండలంలోని కార్వేటి నగరం సంస్థానంలో ప్రసిద్ధి పొందిన వాగ్గేయకారుడు, పదకర్త. సారంగపాణి చెన్నపురి సమీపంలోని పొన్నేరులో పుట్టి తరువాత కార్వేటి నగరం చేరి ఆ ఆస్థానంలో స్థిరపడ్డాడు. వేణుగోపాలుని ముద్రతో అనేక పదాలు రచించాడు. మాకరాజు వెంకట పెరుమాళ్ళ రాజు (1719-1732) అతని సోదర పుత్రుడు మాకరాజు కార్వేటి రాజు (1733-1752) అనే కార్వేటి నగర రాజుల కాలంలో వారిచే సత్కారం పొంది ఆస్థాన విద్వాంసుడుగా,

విద్యాధికారిగా, వాగ్గేయకారుడుగా ప్రసిద్ధికెక్కాడు. ఇతడు క్రీ॥ శ॥ 1680 ప్రాంతంలో జన్మించి 1750 వరకు జీవించినట్లు తెలుస్తుంది.

సారంగపాణి విద్యాభ్యాసం, గురుపరంపర, వైదుష్యాల గురించి అంతగా తెలియడం లేదు. కాని ఇతని పదాలను పరిశీలిస్తే సంస్కృతాంధ్ర భాషల్లో నిపుణుడని, సంగీత అభినయాల్లో ప్రావీణ్యం గలవాడని తెలుస్తుంది. "సారంగపాణి పదాలుగా ఇప్పటికి లభియైనవి 201 వాటిలో ఆరుపదాలు క్షేత్రయ్యవి మిగిలిన 195 పదాలు సారంగపాణివి [1]"

సారంగపాణి పదాలు నాలుగు విధాలుగా ఉన్నాయి. ప్రథమ భాగం శృంగార పదాలు, ద్వితీయభాగం దేశీయపదాలు, తృతీయ భాగం జాతీయ పదాలు, చతుర్థ భాగం కీర్తనలు. కీర్తనలు వైరాగ్య, నీతి ప్రబోధకాలై ఉన్నాయి. ఇందులో చాలా వరకు కార్వేటి నగరంలో వెలసిన వేణుగోపాల ముద్రతో రచింపబడ్డాయి.

"సారంగపాణి కార్వేటి నగర సంస్థానంలో పదరచన చేసి వాగ్గేయకారుడుగా ప్రసిద్ధి పొందాడు. క్షేత్రయ్యలాగానే తన పదాల్లో సంగీత, సాహిత్యాలకు సమ ప్రాధాన్యం ఇచ్చి అభినయం జోడించాడు. చివరిదశలో రాజాశ్రయాన్ని కోల్పోయి శ్రీనాథునిలా కష్టకష్టాలు అనుభవించినట్లు శ్రీరజనీకాంతరావుగారి అభిప్రాయం [2]" మొదట శృంగార కీర్తనలు రచించినప్పటికి చివరిదశలో మంచి భక్తుడుగా మారి అనేక తత్త్వకీర్తనలు రచియించినట్లు తెలుస్తుంది.

---

(1) ఎస్. గంగప్ప, తెలుగులో పదకవిత, పుట -85.
(2) ,, ,, పుట -86.

అన్నమయ్య మొదల్కొన వాగ్గేయకారుల పదాలు స్వరసహితంగా ముద్రిత మైనట్లు సారంగపాణి పదాలు ముద్రితం కాలేదు. "సారంగపాణి పదాలకు అంత ప్రచారం కలగలేదు. దానికి కారణం అతనికి రాజాస్థానాల ప్రాపులేకపోవడము, శిష్యులు లేకపోవడం కావచ్చని శ్రీ రజనీకాంతరావుగారి అభిప్రాయం"[1].

సారంగపాణి తన కీర్తనల్లో భక్తి, వేదాంతం, వైరాగ్యం, ఆధ్యాత్మిక చింతన, తాత్త్విక చింతనలను చక్కగా వివరించాడు. లోక రీతుల్ని, వ్యక్తుల తత్త్వాలను బాగా తెలిసిన వాడు, కనుక లౌకిక విషయాల్ని తెలిపి, మంచిని పెంపు కోవాలని, భక్తి లేని పూజ అనవసరమని, అంతశ్శుద్ధి, ఆత్మ సంతృప్తి ముఖ్యం అని ప్రబోధించాడు.

భక్తిని ప్రబోధించే తత్త్వం :

ప. వేణుగోపాలుని విడువము మరి
వేరే వొక్కరి పేరు నడువము

అప. వేణుగ కాశికి నడువము ఖలుల
విత్తము కొంగున గట్టము మా "వేణు"

చ. పాప కర్ముల కడప మెట్టము
పతిత పావనుడే మాకు చుట్టము
గోపబాలుని భజన దిట్టము
యముని గొడవెందుకిది వేరే ఘట్టము మా "వేణు"

---

[1] ఎస్. గంగప్ప, తెలుగులో పదకవిత, పుట-86.

చ. పరమ భక్తుల దండ పడనము నర
పతుల వేమొక కొని యాడము
హరిని వినా వేరే పాడము దుర
హంకారుల మోము జూడము మా "వేణు"

చ. కర్మ పాకములు సహింతుము లో
కలుషము కడిగి గాలింతుము
ధర్మ మార్గమును సరింతుము పరం
ధాముని మదిలో బంధింతుము మా "వేణు"

చ. నారాయణ దివ్యనామము యె
న్నటికి మరువమీ నే మము
తారక మంది మాకు క్షేమము శ్రీ
ధరుని సేవే పూర్ణ కామము "వేణు"

చ. రక్షింయమని రమ్మ సేతము యెదుట
రాకుంటె వకచెయ్య చూతము
పక్షి వాహన యనీ కాశము మాట
బలుక కుండె సిగ్గ దితమా[1] "వేణు"

ఈ కీర్తనలో వేణుగోపాలుని తప్ప వేరే ఎవరి పేరు స్మరించమని కాశీకి పోయి పాపుల కర్మను కొంగున కట్టుకోము. భక్తులతో తప్ప పాపులతో చుట్టరికం

---

(1) పరిపండా అప్పలస్వామి (సంపా) సారంగపాణి పదములు, పుట -145.

వదని యముని తలచపని లేదని, వేణుగోపాలుని భజించమని, రాజులను పొగడం, భక్తులను విడిచిపెట్టం, హింసి తప్పు దురహంకారుల మోమును చూడం అన్న కర్మను విడిచి మనసులోని కల్మషమును పారద్రోలి ధర్మాన్ని అనుసరిస్తూ ఎప్పుడూ వేణు గోపాలుని మనసులో నిలుపుకొని ఆ నామాన్ని స్మరిస్తూ, సేవిస్తూ ఉండమని సారంగపాణి తాను ఆచరించినదే ఇతరులకు ప్రబోధిస్తున్నాడు.

మరో భక్తి తత్వం:

ప. హరినారాయణ గోవిందా యని
స్మరణ సేయవే ఓ మనసా

అప. పురుషోత్తమ దామోదర కేశవ
భోగీశశయన వేణుగోపాల "హరి"

ధర్మ మందు నిశ్చల మతినుంచి
దమము శాంత సత్యమున నటించి "హరి"

నిర్మల జ్ఞాన మాకళించి
కర్మఫలము రాముని కర్పించి
పరమ భాగవతుల సేవించి
భక్తి మార్గమున ప్రవర్తించి
అరిషడ్వర్గముల మొదలు ద్రుంచి
అంతటను విష్ణువని తలంచి "హరి"

ఇతర చింతలన్నియు తొలగించి
యిహ సుఖంబు తుచ్ఛమని త్యజించి
ధృతి వడక శౌరిని ధ్యానించి
దుష్టనరుల సంగతి వదలించి[1] "హరి"

(కీ -175)

ఈ కీర్తనలో హరిని స్మరించమని, ధర్మం, శాంతం కలిగి ఉండమని, నిర్మలమైన జ్ఞానాన్ని పొంది కర్మఫలాన్ని రామునికి అర్పించి, భాగవతులను సేవించి భక్తి మార్గాన్ని స్వీకరించి, వర్ణ భేదాన్ని మొదలు కంటానరికి అంతటా విష్ణువొక్కడే అని తలంచి, పూజించమని, ఇహలోకంలో ఉన్న ఈ సుఖాలు నేచమైనవని వాటిని వీడి హరిని స్మరించమని ముందు తన మనస్సునకు బోధిస్తూ, ఇతరులకు కూడా ఆ మార్గాన్ని అనుసరించమని ప్రబోధాత్మకంగా రచించాడు.

ఈ దేహం అనిత్యం అని చెబుతూ రాసిన తత్త్వం:

ప. మనసా చపలము మానవా యా

అ.ప. తనువు నిత్యము గాదని యెంత చెప్పిన "మ"

చయ్యన సకృతము సంగ్రహించలేక
ఉయ్యాలో వింత వీరి హొయ్యి వారిని బాచి "మ"
మూడు దినంబుల ముచ్చటక్కై అన్నత
వాడ వలదనుచు వేడుకొన్న గాని "మ"
పరకాంతల పొందు నరక పాతువని

---

1. (శ్రీ పురిపండా అప్పలస్వామి (సంపా) సారంగపాణి పదములు, పుట-149.

పరిపరి విధములు మొరలు బెట్టిన గాని "మ"

ధర్మ చింత విడిచి దయదాక్షిణ్యము లేక

దుర్మార్గ వృత్తి నడుట కోరగా దండె "మ"

పనిబూని వేణుగోపాల దేవుని పాద

వనజములకు నిన్ను పెనవేయకగాని [1] "మ"

ఈ కీర్తనలో దేహం నిత్యం కాదని దానిపై కోరికను విడిచిపెట్టమని, మంచి ఏమిటో గ్రహించలేని మానవులకు ఈ దేహం మూన్నాళ్ళ ముచ్చట అని దానికోసం అబద్ధాలు ఆడవద్దని, పరకాంతల పొందు కోరితే నరకానికి పోతారని, ఎన్ని చెప్పినా ధర్మాన్ని విడిచి దయాదాక్షిణ్యాలు లేక దుర్మార్గులుగా ప్రవర్తించే వాళ్ళను వేణుగోపాలుని పాదాల చెంత పడవేసిన గాని మంచితనం రాదని ప్రబోధించాడు సారంగపాణి.

దేహాన్ని, సంసారాన్ని, వయస్సును అశాశ్వతాలని చెబుతూ రచించిన గేయం.

ప. ఎడ్డెకొంప వంటిది ఈ దేహ

మనిత్యమే మనసా

అను. వెడెమీరిది పరుగులు రెణ్ణాళ్ళ సు

వీ వేణుగోపాలుని సాక్షిగ "ఎ"

---

(1) పురిపండా అప్పలస్వామి (సంపా) సారంగ పాణి పదములు, పుట-167.

బందె గొడ్ల వంటిది సంసారము
భ్రమయకే మనసా
యెవరున్న నడమంత్రమే జీవుని
కెవరు లేరు మనసా మమకారానికి "అ"

పువ్వు వంటిది యౌవన మనగా
పొంగకే మనసా
మదిన్ వేణుగోపాలుని మంత్రము
మరువకే మనసా మమకారానికి [1] "అ" (క-190)

ఈ దేహం అవసరానికి అద్దెకు తీసుకొన్న కొంపవంటిదని దీనిని నమ్మవద్దని, ఈ సంసారం రెండురోజులే. అని ఇది బంధియైన గొడ్ల లాంటిదని దానికోసం భ్రమ పడవద్దని, ఈ జీవునికి ఎవరున్నా అది నడమంత్రము గాని నిత్యం కాదని, జీవునికి ఎవరూ లేరని, ఈ వయస్సు పువ్వులాంటిది దాన్ని చూసి పొంగిపోవద్దని ఏదో ఒక రోజున రాలిపోక తప్పదని చెప్పి మోక్షాన్ని ప్రసాదించే వేణుగోపాలుని మంత్రాన్ని మాత్రం మరచిపోవద్దని తెలియజేశాడు సారంగపాణి.

మార్మిక తత్త్వానికి ఉదా:-

ప. మనుషా నొమ్మబోకే - యాదేగాము కళేబారం మనుషా నమ్మబోకే

అప. మనుషా యాద్యోగాము మన్ని నట్టింటిది
పనిసేటిలో నుండె పరమాత్ముడేల్లుండే "మ"

---

(1) పురిపండా అప్పలస్వామి (సంపా) సారంగపాణి పదములు.

తొమ్మిది సొరంధ్రాళతోశ నరమా నిగ
బెమ్మగాయించింది బెష్టకారి కట్టి "మ"

ఎన్నెంగా యింకేలు యెంక మంగ లెంకేలు
కన్నయాదుల బట్ట గడగకుండా గబ్బు "మ"

పయి యెన్నెలడుగాన పరమ శాంభలము
మయిదు యిస్పుడు శశి మట్టిగప్పిందాడు "మ"

తన దోషణ శత్తి ధారమధాణం శశి
యినవలె రావేండ్లం కన యోచ్చము "మ"

ఎంట వగటిరావు యును గోపాలుని
ఒంట్మి పాదకవళం బట్టాలె ఘట్టిగ[1] "మ"

(ప. 150)

సారంగపాణి ఈ కీర్తనలో మనస్సును సంబోధిస్తూ, ఈ దేహాన్ని నమ్మ వద్దని ఇది ఒక్కి కళేబరం అని మట్టి కుండలాంటిదని తొమ్మిది రంధ్రాలతో కూడిన ఈ దేహాన్ని బ్రహ్మ సృష్టించాడని దీనిని రోజూ కడగకుంటే గబ్బు కంపు కొడుతుంది అని పయి పయి మెరుగు ఈ దేహం లోపల చండాలమని ఈ దేహంపై మోహాన్ని విడిచి వేణుగోపాలుని సేవించి మోక్షం పొందమని చెప్పాడు.

సారంగ పాణి రకరకాల రోతల్ని ఈ క్రింది పదంలో వివరించి స్వానుభవంతో లోకజ్ఞతను ప్రకటించాడు.

---

(1) పురిపండా అప్పలస్వామి, సారంగపాణి పదములు, పుట-157.

ప. పాపాత్ముని ధర్మాధికారిగా
బంపే దాక రోతా "పా"

అ.ప. కోపము జేసే నరనాథు కొలువు
కొలిచే దాక రోతా - ఛీ ఛీ
వలసిన భాగ్యములుండి భుజించని
వాని కలిమిరోత యింటిలో
కులకాంతలు వుస్సురనగ వేశ్యల
గూడే దాక రోతా - ఛీ ఛీ "పా"

జారస్త్రీ గర్భంబున సుతుడై
జనియించుట రోత ధరలో
వారక యాచక వృత్తిని దిరిగే
వాని బ్రతుకు రోతా ఛీ ఛీ "పా"

పృథ్వి నింటననవరతము భార్యను
బెట్టేదాక రోత వగజెడి
పట్టెడు కూటికి చుట్టలకడప
వెళ్ళే దాక రోత ఛీ ఛీ "పా"

మానిని పందమూకోత్తుల గాచుట
యెంత తగని రోత తన
మానిని వద్దకి నన్య పురుషులను
మాటాడుట రోతా ఛీ ఛీ "పా"

తాపసియై అరిషడ్వర్గంబుల

తగిలేదాక రోత వేణు

గోపాలు పదములు నమ్మనయ్యం

గోపి రగుట రోత ఛీ ఛీ[1] "ఛీ"

ఈ పదంలో సారంగపాణి లోకంలో జనులు ఏఏ చెడ్డకార్యాలు చేస్తే రోత కలుగుతుందో తెలిపి తన లోకజ్ఞతని తెలియజేశాడు.

అదే విధంగా –

ప. హరి నామస్మరణే సేయకుంటే

అవతల గతి యేమి

అ.ప. మెరుపు దెలిసి సత్సంగతి వదలక

వేణుగోపాలుడైన శ్రీ నర "హరి"

అన్నదమ్ములెడ బాయకమునుపే

యాలు నిష్ఠురోక్తులనక మునుపే

కన్నకొడుకు దండించక మునుపే

కాయము వ్యాధుల చివుక కమునుపే "హరి"

వృద్ధాప్యము ప్రాప్తించక మునుపే

ఉత్సాహము బలముడుగక మునుపే

నిర్ధనుడై దిగులు బడక మునుపే

నేత్రాలు పొర గప్పక మునుపే[2] "హరి"

---

(1) పురిపండా అప్పలస్వామి (సంపా) సారంగపాణి పదములు, పుట -

(2) ,, ,,

[illegible]

ఈ అన్నదమ్ములు, భార్యాబిడ్డలు నిష్ఠురాలు ఆడకముందే, ఈ శరీరం రోగాల పాలై పడకముందే, ముసలి తనం వచ్చి వృద్ధాప్యం పోయి కళ్ళు పొరలు కప్పక ముందే, కర్రను ఊతగా చేసుకొని, కంఠధ్వని తగ్గి, నడుము వంగి నడవక ముందే వేణుగోపాలుడైన ఆ శ్రీహరిని కొలిచి ఈ శరీరం నుండి ముక్తి పొందమని ఈ కీర్తనలో తెలియచెప్పాడు సారంగపాణి.

ఈ విధంగా సారంగపాణి ఉత్తమ వాగ్గేయ కారుడుగా పదకవితా శిల్ప నైపుణ్యంతో, మనోజ్ఞమైన రసభావ వ్యక్తి, కరుణకు కరిగే భావ సంపూర్ణమైన ధాతు, మాతు రచయితగా చక్కటి లోకజ్ఞత కలవాడుగా కేవలం శృంగారమే కాక నీతి వైరాగ్య, భక్తి ప్రబోధాత్మకమైన తత్త్వగేయాలను కూడా రచించి తెలుగు సాహిత్యంలో ప్రజాకవిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

## 5.3. త్యాగరాజు : (1767 - 1847)

త్యాగరాజు సంగీత రత్నత్రయంలో ఒకరుగా పేరుగాంచిన సుప్రసిద్ధ వాగ్గేయ కారుడు. తెలుగు ప్రజలు ఇతనిని త్యాగయ్య అని వ్యవహరిస్తారు. అన్నమాచార్యుని ఆధ్యాత్మికత, పురందర దాసు సంగీత స్ఫూర్తి, రామదాసు భజన రీతి త్యాగయ్యలో కనిపిస్తాయి. త్యాగరాజు సంగీత ప్రపంచంలో ఉన్నత స్థానాన్ని అలంకరించిన మహానుభావుడు.

త్యాగరాజు ప్రముఖ వాగ్గేయకారుడైన గిరిరాజకవికి మనుమడు. గిరిరాజ కవి తంజావూరు శాహభూపాలుని ఆస్థానంలో ఉండేవాడు. గిరిరాజకవి పుత్రులలో చివరి వాడు రామబ్రహ్మం. రామబ్రహ్మం పుత్రులలో చివరివాడు త్యాగరాజు.

గిరిరాజకవి తండ్రి కాకర్ల పంచనాద బ్రహ్మం తెలుగు దేశంలోని కాకర్లనుండి తంజావూరులోని తిరువారూరికి వచ్చి స్థిరపడ్డ ములికినాటి ఆంధ్ర బ్రాహ్మణుడు. త్యాగయ్య తల్లి సీతమ్మ, తండ్రి రామబ్రహ్మం. వీరికి త్యాగయ్య కంటే ముందు పంచాపకశ బ్రహ్మం అనే జపేశయ్య, రామనాథ బ్రహ్మం అనే ఇద్దరు కొడుకులు ఉన్నారు. కానీ వారు సంప్రదాయ బద్ధులు కాకపోవడం వల్ల మరొక పుత్రుని కోసం వారు తిరువారూరులోని త్యాగరాజస్వామిని ప్రార్థించారు. ఆస్వామి అనుగ్రహంతో వాల్మీకి, నారద, సరస్వతుల అంశతో క్రీ॥ శ॥: 1767 సంవత్సరం సర్వజిన్నామ వైశాఖ శుద్ధ షష్ఠినాడు త్యాగయ్య జన్మించాడు.

త్యాగయ్య తండ్రి రామబ్రహ్మంగారు తంజావూరు ప్రభువైన శరభోజీ ఆస్థానంలో ఉండేవాడు. తాత గిరిరాజు కవి ప్రముఖ వాగ్గేయకారుడు. మేనతామహుడు వీణకాళ హస్తయ్య ప్రసిద్ధి పొందిన సంగీత విద్వాంసుడు. తల్లి సీతమ్మ రామదాసు పురందర దాసుల కీర్తనలను పాడి త్యాగయ్యకు కూడా చిన్నప్పటి నుండి పాటలను నేర్పి పాడించేది. త్యాగయ్యకు సంగీతం ఉగ్గుపాలతోనే అబ్బింది. ఇతడు సంస్కృతం, ఆంధ్ర భాషలలో పాండిత్యం సంపాదించాడు. శొంఠి వేంకట రమణయ్య వద్ద చేరి సంగీతంలో ప్రావీణ్యం సంపాదించాడు. "రామకృష్ణానంద స్వామి అనే సన్యాసి వద్ద 'నారదోపాస్తి' మంత్రాన్ని త్యాగయ్యకు ఉపదేశించాడు. నారదుడు యతి వేషంలో వచ్చి స్వరార్ణవమనే సంగీత గ్రంథాన్ని ఇచ్చి అతని సమస్త సందేహాలు తీరిపోతాయని ఆశీర్వదించి పోయాడట". త్యాగయ్య తన గురువైన నారదుని అనేక విధాల కీర్తనలలో స్తుతించినట్లు అతని కీర్తనల వల్ల తెలుస్తుంది.

"త్యాగయ్య రామతారక మంత్రాన్ని 96 కోట్లు పఠించి ముప్పై ఎనిమిదవ యేట శ్రీరాముని దర్శనాన్ని పొందాడట. ఆ శ్రీరామచంద్రుని దివ్య దర్శనాన్ని అతడు అనేకసార్లు పొందినట్లు అతని కృతులవలన తెలుస్తుంది"[1]. వాటిలో ముఖ్యమైనవి —

"ఎల నీ దయరాదు పరాకు జేసేవేళ"

"అలక లల్లలాడగ గని ఆ రాముని యెటు పొంగెనో"

అనే కీర్తనలను ఇందుకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

త్యాగయ్యకు పదెనిమిదవ యేట పార్వతమ్మతో వివాహమయింది. తరువాత రెండేళ్ళకు తండ్రి మరణించాడు. మరో ఐదేళ్ళకు భార్య పార్వతమ్మ మరణించగా ఆమె చెల్లెలు కమలాంబనిచ్చి వివాహం చేశారు. త్యాగయ్య జీవనోపాధికై రాజులను ఆశ్రయించలేదు. ఉంఛవృత్తితో జీవించాడు. అన్న జపేశయ్యకు ఇది నచ్చక రాజాశ్రయానికి తమ్ముని చేర్చాలని ప్రయత్నించి విఫలుడయ్యాడు. ఇంటినీ విభజించి తమ్ముని వాటా ఇచ్చేశాడు. ఉంఛవృత్తి, నిత్యం రామ సంకీర్తనమే త్యాగయ్య ఆచరించేవాడు. ఉత్తమ వాగ్గేయకారుడుగా ఆయన కీర్తి దేశమంతటా వ్యాపించింది. ఎంతోమంది అతనని సన్మానించడానికి ప్రయత్నించి విఫలులయ్యారు. తంజావూరు ప్రభువు రెండో శరభోజీ కానుకలు పంపి ఆహ్వానించగా త్యాగయ్య "నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా" అనే కృతి పాడి తిరస్కరించాడు. ఇదేవిధంగా అనేక మంది రాజులను వారి కానుకలను తిరస్కరించాడు. "విసిగిపోయిన జపేశయ్య త్యాగయ్య పూజించే పంచాయతన విగ్రహాల్ని కావేరిలో పారేశాడట. త్యాగయ్య ఆ

---

1. బి. రాజనకాంతరావు, ఆంధ్రవాగ్గేయ కార చరిత్రము, పుట-318.

సంగతి తెలుసుకొని ''ఎందు దాగినాడో'' అనే కృతి రచించి ఆ రాముని ప్రార్థించగా రాముడే కలలో కనిపించి విగ్రహాలు ఎక్కడ ఉన్నాయో చెప్పాడుట. త్యాగయ్య కావేరి నుండి విగ్రహాలను తెచ్చుకొని పూజించేవాడు. "కనుగొంటిని శ్రీరాముని నేడు" రారా మాయింటి దాకా" మొదలైన కీర్తనలు ఆ సందర్భంలో రచించినవే అని తెలుస్తోంది"[1]

త్యాగయ్య అనేక పుణ్యక్షేత్రాలు దర్శించి ఆయా దేవతా ముద్రలతో అనేక కృతులు రచించాడు.

పర్యాయపదాలుగా ఉన్న పదం, సంకీర్తన, కీర్తన అనేవి త్యాగయ్య కాలం నాటికి కృతిగా రూపుదాల్చింది. పదంలోని ధాతు మాతువుల్లో ధాతు ప్రాధాన్యం గల రచన చేయడం త్యాగయ్య కృతులలో విశిష్టత.

"త్యాగయ్య 24,000 కృతులు రచించినట్లు తెలుస్తుంది. ఇప్పుడు సుమారు 60 కృతులు మాత్రమే సంగీత స్వరాలతో ప్రచారంలో ఉన్నాయి. త్యాగరాజు 72 మేళ కర్తరాగాలలోను కృతులు రచియాడు"[2]. ఇతడు రచించిన ఘన రాగపంచరత్న కీర్తనలు ప్రసిద్ధి కెక్కాయి. త్యాగయ్య కృతులే కాక ప్రహ్లాద భక్త విజయము, నౌకా చరిత్రము, సీతారామ విజయము అనే సంగీత రూపకాలను రచించాడు. ఇవి నృత్య నాటికలుగా ప్రసిద్ధి పొందాయి. మిగిలిన వాగ్గేయకారులకు ఎవరికీ లేనంత శిష్యవర్గం త్యాగయ్య దగ్గర ఉన్నట్లు తెలుస్తుంది. వాగ్గేయకారులుగా, సంగీతగాయకులుగా వీరు ప్రసిద్ధి పొందారు.

---

(1) బి. రజనీకాంతరావు, ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము, పుట -323.

(2) ,, ,, పుట-329-30.

"త్యాగరాజు చివరి కాలంలో మహావాగ్గేయ కారుడుగా గొప్ప భక్తుడుగా గర్శించబడ్డాడు. త్యాగయ్య క్రీ|| శ|| 1847 సంవత్సరం పుష్య బహుళ పంచమి నాడు పరమపదించినట్లు తెలుస్తుంది"।

త్యాగరాజు తన కృతులలో అనేకతత్త్వ సంబంధ విషయాలను తెలియచేశారు. ప్రజలలోని విషయ లోలత్వం, మూఢాచారాలు, ధనవంతుల గర్వం, సామాన్యులను హింసించడం, దొంగతనం, వేశ్యాలోలత్వం, కపటం మొదలైన వాటిని తన కృతులలో చాలా చోట్ల ఖండించాడు. ప్రతి ఒక్కరూ సంసారంలో ఉండే మంచి ఆచారాలను కలిగి మంచి ప్రవర్తనతో నియమ బద్ధులై నిత్యం భగవంతుని యందు భక్తి కలిగి ఉండాలని బోధించాడు. అహంకారం చంపుకొని, శమం, దమం మొదలైన గుణాలను పెంచుకొని ప్రాపంచిక విషయాలపై నిర్లిప్తత కలిగి ఉండటం మోక్షమార్గమని చెబుతూ శ్రీరామానుగ్రహ బలం కలవాడికి గ్రహబలమేమి చేయలేదని చపలచిత్తులతో డాంబికంగా చేసే పూజలకంటె అంతశ్శుద్ధి కలిగిన నిష్కామమైన భక్తి మార్గమే ముక్తి ప్రధాన మయిందని భక్తి సాధనకు నాద బ్రహ్మోపాసనమే ప్రధాన మార్గమని తన ప్రపంచానికి చాటిచెప్పాడు.

కొన్ని తాత్త్విక గేయాలు:-

తోడి - ఆది

ప. కడతేర రాదా మనసా!

అ.ప. ఎడలేక భజన చేసి నీ

యెడకల్గు నిజదబ్బరలను దెలిసి "కడ"

చ. ఖల చిత్తలౌకిక మనే ఖుం
ఖల మందు దగలకనే ఉలా
ఖల బద్ధునికి నిజదాసుడై
విలసిల్లు త్యాగరాజు మాటలిన్![1] "కద"

ఈ కీర్తనలో జన్మరాహిత్యం పొందడానికి జీవులు సంసార బంధాలను వదిలిపెట్టి క్షణం కూడా వ్యర్థం చేయక భగవంతుని మనస్సులో నిలిపి భజించమని త్యాగయ్య తన మనస్సుకు చెప్పుకుంటూ ఇతరులకు చెబుతున్నాడు.

తోడి - ఆది

ప. రూకలు పదివేలున్న చేరెడు నూకలు గతిగాని ఓమనసా "రూక"

అ.ప. కోకలు వెయ్యున్న కట్టుకొనుట కొకటేగాని ఓమనసా! "రూక"

చ. ఊరేలిన తా బండుట మూడు మూరలావు గాని
నూజు భక్షణము లబ్బిన నోటి కంతగాని
ఏఱునిండి పాఱిన పాత్రకు తగు నీరు వచ్చుగాని
సారతరుని హరిని త్యాగరాజ సన్నుతిని మఱువకే మనసా![2] "రూక"

ఈ కృతిలో జీవులు ఆశాపరులై కావలసిన దానికన్నా ఎక్కువ ధనం సంపాదించి సుఖపడవచ్చునని వెఱ్ఱివారై తిరుగు తుంటారు. ఎంత ధనమున్నా పొట్ట నింపుకోడానికి చారెడు నూకలు తప్ప ఇంకేమి కావాలి? అదే విధంగా

---

(1) వాడేకు పురుషోత్తం రావు (సంపా) త్యాగరాజు కీర్తనలు మొదటి సంపుటి-1 పుట-59.
(2) " " పుట-126.

శరీరంలో అన్ని భాగాలను కప్పుకోడానికి ఒక్క కోక కాక ఎన్ని కావాలి? దేశాన్ని పాలించిన చక్రవర్తి అయినా నిత్యం నిద్రపోవడానికి శాశ్వతంగా నిద్రపోవడానికి కావలసినది మూడడుగులనేలే కదా! చారెడు నూకలు, ఒక కోక, మూడడుగుల నేల ఇవే చాలని తెలిసి కూడా హరిని నమ్మి నరులు ఆత్మానందం పొందక వెర్రి వార్లై తిరుగుతున్నారని త్యాగయ్య బాధపడుతున్నాడు.

గౌళిపంతు - ఆది

ప. మోసబోకు వినవే సత్యావాసము విడనాకవే! "మో"

అ.ప. దాస జనార్తి హరుని శ్రీరాముని

వాసవ హృదయ నివాసుని దెలియక "మో"

చ. అల్పాశ్రయమున గల్గు వెసనములు

కల్పాంతమైన బోదు శేష

తల్ప శయనుని నెఱనమ్మితే సం

కల్ప మెల్ల నీ డేరును మనసా! "మో"

2. ధన తరుణుల కాసించువాల్ల

వెనుక తనువు కలసగ గాని

మనసు చేత సేవను దలచేసు

మనసస్వనమును ఒసగవే మనసా! "మో"

3. గౌరవహీన ధనికుల గాచుటయు

నేరములకు నెగవానమగాని

గారవేయు త్యాగరాజ హృదయా

గారుని లోకాధారుని దలచక"[1] "వెర"

ఈ కృతిలో భక్తజన రక్షకుడు అయిన శ్రీరామచంద్రుని తలచక వెరసిపోవద్దని సజ్జన సాంగత్యం వదల వద్దని, అల్పులను ఆశ్రయించి ధనం, స్త్రీలు మొదలైన భోగాలను సంపాదించడానికి ప్రయత్నించడం, వెనకటి జన్మల కర్మలను వెయ్యకోవడమే అవుతుంది. కనుక ఆ శ్రీరాముని మనస్సులో తలచి ముక్తి పొందమని చంచలమైన మనస్సునుద్దేశించి త్యాగరాజు చెబుతున్నాడు.

జయమనోహరి - ఆది

ప. యజ్ఞాదులు సుఖమను వారికి సము
లజ్ఞానులు గలరా ఓ మనసా? "య"

అ.ప. సుజ్ఞాన దరిద్రపరంపరలు
సురవిత్తుల జీవాత్ముల హింసగల "య"

చ. బహు జన్మంబుల వాసనయుతులై
అహి విషమౌ విషయాసక్తులై
బహిరాననులై త్యాగరాజు
భజియించే శ్రీరాముని తెలియక[2] "య"

ఈ కీర్తనలో యజ్ఞం, యాగం మొదలైనవి సుఖాలనుకునే వారితో

---

(1) వాడేవు పురుషోత్తమరావు (సంపా) త్యాగరాజు కీర్తనలు, సంపుటి-1, పుట-372
(2) వి. పురుషోత్తమరావు (సంపా) త్యాగరాజు కీర్తనలు సంపు-3, పుట-165.

సమానమైన అజ్ఞానులు లేరని, జ్ఞాన దారిద్ర్యంతో రాక్షస హృదయులై జీవులను హింసిస్తున్నారని, అనేక జన్మల వాసనలు నిండిన వారై సర్పవిషంతో సమానమైన వ్యసనాలను కలిగి వున్నారని, జీవ హింసతో కూడిన కర్మలను, ముక్తి మార్గాన్ని త్యాగయ్య ఖండిస్తున్నారు.

హరి కాంభోజి - రూపకం.

ప. ఉండేది రాముడొకడు ఊరక చెడిపోకు మనసా! "ఉండే"

అ.ప. చండ మార్తాండ మధ్య మండలమున చెలంగును "ఉండే"

చ. తామసాది గుణరహితుడు ధర్మాత్ముడు సర్వసముడు
క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు జగము నిండి "ఉండే"

ఈ కీర్తనలో అనిత్యము, మాయా మయము అయిన ఈ ప్రపంచంలో చండ మార్తాండ మధ్య మండలంలో చెలగుతూ, స్థిరమై ఉన్నది పరబ్రహ్మ స్వరూపమైన శ్రీరామచంద్రుడేసుమా! అని అతడు తామసాది గుణాలకు అతీతుడని, ధర్మాత్ముడని, అట్టి భగవంతుని భక్తితో పూజియమని త్యాగరాజు తన మనస్సుకు చెప్పుకొంటూ ఇతరులకు చెబుతున్నాడు.

కల్యాణి - రూపకం.

ప. భజన సేయవే మనసా పరమ భక్తితో "భ"

అ.ప. అజరుద్రాదులకు భూసురాదుల కరుదైన రామ "భ"

చ. నాద ప్రణవ సప్తస్వర వేద వర్ణశాస్త్ర పురా
ణాది చతుష్షష్టి కళల భేదము కలిగే

మోదకర శరీర మెత్తి ముక్తి మార్గమును దెలియక

వాద తర్కముల శ్రీరామునాది త్యాగరాజనుతుని ! "ఘ"

ఈ కీర్తనలో త్యాగరాజు మంత్ర స్వరూపుడైన శ్రీరామచంద్రుని భజించమని చెబుతూ "రామ తారక మంత్రం బ్రహ్మ, రుద్రులకు కూడా దొరకడం చాలా అరుదు. దీనిని జపించిన జీవులకు ముక్తి కలుగుట తథ్యం అని ఓంకారము సప్తస్వరాలు, వేదాలు, శాస్త్రాలు, పురాణాలు మొదలైన చతుష్షష్టి కళల భేదము తెలుసుకొని ఆనందకరమైన శరీరాన్ని దాల్చికూడా ముక్తి మార్గాన్ని తెలుసుకోకుండా వివాదాలు చేయడం తగదని రామ భజన చేసి ముక్తిని పొందడానికి ప్రయత్నించడం మంచిదని త్యాగరాజు తన మనస్సుకు చెబుతూ ఇతరులకు ఉపదేశించాడు.

ఇదే విధంగా –

"మనసు నిల్పశక్తి లేకపోతే

మధుర ఘంట విరుల పూజేమి చేయును "మ"

అనే కృతి

"కోటి నదులు ధనుష్కోటిలో నుండగా

ఏటికి తిరిగెదవే ఓ మనసా! "కోటి"

అనే కృతులలో త్యాగరాజు లోక న్యాయాలను తెలిపి నీతి ప్రబోధం చేశాడు. తన కృతులలో తన ఆత్మకు ప్రబోధం చేసుకున్నట్లు రచించినప్పటికీ అది అందరి ఆత్మలకు ప్రబోధం అనే విషయం గ్రహించాలి. త్యాగరాజు కృతులు నాదయోగ ప్రధానాలు. త్యాగరాజు ఆనాదోపాసనలో ముక్తి పొందిన మహాపురుషుడు.

# మలి పలుకు

# మలి పలుకు

అన్నమాచార్యులు తాత్త్విక గేయాలను అనేకరకాలుగా వ్రాశారు. అవి మనసా! నమ్మెద్దా! జీవా! దైవమా! చిలుకా! హంసా! సంసారము! తగులు! దేహము! ఆధిమూలము! బ్రదుకు! సుఖము! బాధ! వృథా! రోత! చదువు! మేలు! ప్రజలు! ఛీ ఛీ! మాయ! సుండీ! మొదలైన సంబోధనలతో కూడిన పదాలతో ఉన్నాయి. ఈ గేయాలను అన్నమయ్య అనేక రాగాలలో రచించాడు. అవి ముఖారి, దేవగాంధారి, దేసాక్షి, గుండక్రియ, సామంతం, భౌళి, లలిత, కాంబోధి, శ్రీరాగం, శంకరాభరణం, అహిరి, మలహరి, రంజని, రేవతి, సాళంగం, భైరవి, మొదలయిన రాగాలలో రచించాడు. ఎక్కువగా మాత్రం లలిత, ముఖారి రాగాలలో తాత్త్విక గేయాలను రచించారు. అన్నమయ్య తాత్త్విక గేయాలన్నీ చిన్న చిన్న పదాలతో సులభశైలిలో ప్రజలందరికీ అర్థమయ్యేలా ఉన్నాయి.

ఇతర వాగ్గేయకారులలో తాత్త్విక గేయాలు వ్రాసిన ప్రముఖులైన వారు భద్రాచల రామదాసు, త్యాగయ్య, సారంగపాణి. వీరిలో రామదాసు అఠాణా, వరాళి, ఖమాచ్ రాగాలను వాడారు. ఆయన గేయాలు భక్తిపూరితాలై భజన గోష్ఠులలో ఇప్పటికి వినిపిస్తుంటాయి. "సారంగపాణి ఎక్కువగా మోహన, శంకరాభరణం, పంతువరాళి, కాంభోజి, సౌరాష్ట్ర, ధన్యాసి, గౌళిపంతు రాగాలలో తాత్త్విక గేయాలను రచించారు. ఈయన కీర్తనలకు అంతపేరు ప్రఖ్యాతులు రాక పోయినా తన కీర్తనలలో తాత్త్వికతను చక్కగా వ్యక్తీకరించారు. "త్యాగయ్య

ఎక్కువగా తోడి, జయమనోహరి, హరికాంబోజి, కళ్యాణి, గౌళిపంతు రాగాలను ఎక్కువగా వాడారు. త్యాగయ్య రచించిన గేయాలు రామభక్తితో నిండి ఉన్నాయి.

అన్నమయ్యతో మొదలు పెట్టిన పదకవిత వీరి మువ్వురి కాలంలో మరింత అభివృద్ధి చెంది పదకవితకు ఒక ఉన్నత స్థానాన్ని కలిగించారు.

తాత్త్విక గేయాలు మనిషికి జ్ఞానాన్ని కలిగించి మనస్సును స్థిరంగా ఉంచి భగవంతుని పట్ల భక్తి భావాన్ని కలిగిస్తాయి. ఎంతటి భాగ్యవంతులకైనా జీవితంలో కష్టాలు, నష్టాలు, బాధలు ఎదురవుతాయి. అప్పుడు వారిలో జీవితంపై విరక్తి తాత్త్విక చింతన కలుగుతాయి. అలాంటి సమయాల్లో ఈ తాత్త్విక గేయాలు కొంత ఊరట కలిగిస్తాయి. కొంతమంది ఈ శరీరం శాశ్వతం అనుకొని చేయరాని పనులు చేసి వృద్ధాప్యంలో అనేకరకాల బాధలు పడుతుంటారు. అలాంటివారికి ఈ తాత్త్విక గేయాలు జ్ఞానోపదేశం చేస్తాయి. ఐహిక సంబంధమైన బంధువులు, ధనధాన్యాలు, కుటుంబాలు ఇవన్నీ శాశ్వతం కాదని మానసిక చింతన కలిగించడమే ఈ తాత్త్విక గేయాల పరమప్రయోజనం.

అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనల్లో తాత్త్విక గేయాలపై ప్రత్యేకించి నేను పరిశోధన చేసినట్లు అన్నమయ్య సంకీర్తనల్లోని వృత్త్యాత్మక సంకీర్తనలపై కూడా ప్రత్యేకించి పరిశోధన చేయవలసిన అవసరం ఉంది. అన్నమయ్య విష్ణుభక్తి, తత్త్వాన్ని అన్నిరకాల ప్రజలకు, అన్నిరకాల వృత్తుల వారికి అర్థమయ్యేలా చెప్పదలచి ఆయా వృత్తుల వాళ్ళ చేసే పనులలోని అంశాలతో భగవదంశాల్ని జోడించి చెప్పాడు. ఆ విధంగా వ్యవసాయం, వర్తకం, వైద్యం, కుమ్మరం, కమ్మరం, చల్ల అమ్మకం

మొదలయిన వృత్తులు కనిపిస్తాయి. వీటిని గూర్చికూడా డా॥ హెన్నా లీలావతమ్మ గారు తమ సిద్ధాంత గ్రంథంలో ఒక భాగంగా స్థూలంగా విభజించి వివరించి చూపారు. కాని ఈ అంశంపైనే ప్రత్యేకంగా పరిశోధన జరిగినట్లయితే ఇంకా సమగ్రంగా పరిపుష్టంగా ఉంటుందని భావిస్తున్నాను. భావి పరిశోధకులు దీనిని గమనించగలరని ఆశిస్తున్నాను.

# అనుబంధము

## అ ను బం ధం

అన్నమాచార్యుల తాత్త్విక గేయాలు కొన్ని సంకీర్తనలు ఉదాహరణగా ఇవ్వడం జరిగింది. అవి అనుబంధంలో చేర్చడం జరిగింది.

(1) జీవాత్మకాలు:

భూపాళం

ఏమో తెలిసె గాని యీ జీవుఁడు
సేవింపు నెరవిద్య నేరఁడాయ "ప"

కపటాలె నేరిచె గాని జీవుఁడు
యెప్పుడైనా నిజసుఖమెఱఁగఁడాయ
కప్పురులే చలిగొని గాని జీవుఁడు
అపరిమితానంత మానఁడాయ "ఏమో"

కడలనే తిరిగి గాని జీవుఁడు
నడుము మొదలు జూచి నడవఁడాయ
కడుపు కూటికె పోయ గాని జీవుఁడు
చెడని జీతము పొంత జేరఁడాయ "ఏమో"

కనియు గానక పోయు గాని జీవుడు
దినము వేంకటపతి దెలియఁడాయ
కను మాయలని చొక్కె గాని జీవుఁడు
తనియ నిద్ర మంచి దరి జేరఁడాయ "ఏమో"

(1-123)

-ముఖారి-

చలపాది రోగమీ సంసారము నేఁడు
బలమైన మందు విష్ణుభక్తి జీవులకు "ప"

కడుట మది నెఱింగియు మోహపెడలదిది
పొడ్మిన విధి కృతము బలవంతము
యీడన ఇది మాన్పు పాటమైన వజ్రాంగి
తోడునొ హరి దలంచుట జీవులకును "చల"

హేయమని తెలిసి తానెమ్మగింద యాత్మ
పాయ దిరతి సుఖము బలవంతము
మాయ మగ్నలు సేయ మాధవుని దయమప్పు
రాయియొ వైరాగ్యరచన జీవులకు "చల"

పొలముదరి తంపు రొంపులు దమ్ము దడిమించ
పలుమారు జన్మము బలవంతము
వెలుపుకొని సకలంటు నిర్మలముగా గడుగు
జలధి వెంకటేశ్వరుడు జీవులకు "చల"

§ 1-132 §

-ఆహిరి-

ఇందువందు దిరుగును నెమ్మరి వా దవుగాక
బందె పసురమ్మొరి బాపు జీవుఁడా "ప"

తోలు బొక్కులోన జొచ్చి తూలేటి యా కలి చేత
పాలుమాలి యిందరికి బంటు బంటనై
యేలిన వాని గానక యేమిన యాసల వెంట
కూలికి బో దొర కొంటి కూళ జెప్పుఁడా "ఇందు"

తే ట వేమిలోన జొచ్చి దిమ్మరి దొంగల చేత
మూ టగట్టియుక నేవు మూలదొరనై
గా టపు విభుని చేత ఘనత కోరికలకు
వే ట కుక్క నైతిని వెఱ్ఱి జెప్పుఁడా "ఇందు"

దేవు తింటి లోన జొచ్చి చిక్కువడి అందరిలో
దోమ కరకుట్టకు తోడి దొంగనై
యూరి వేంకట విభు నెఱఁగక నేడు జొచ్చు
నావను వేయు దొరకొంటి నారి జెప్పుఁడా "ఇందు"

[1-218]

-శుద్ధ వసంతం-

చ చ వివేకమా చిత్తపు వికారమా
యిది హరి గొలు వక హేను డాయు జెప్పుఁడు "ప"

బతికినంటా బోయి పయి డి పుచ్చుకతన
పతి యుపసరములు దొరువివ్వుని

ఐతు కందులోన నేది పసి డి యెక్కడ నుండు
గతిహరి గొలువక కట్టువడె నెప్పుఁడు "చద"

దొడ్డ వా డ నయ్యునని దొరల గొలి చి వారి
కష్టము నిడుపు మొక్కునతి దినమ్మె
దొడ్డ తన వెంటి యందు దొర యూడనమ్మవా డు
వాడ్డె హరి గొలువక వాడుపడె నెప్పుఁడు "చద"

పావనం నోవ నేల సారెఁ గిందు పడనేల
యీవల శ్రీ వేంకటేశు డింట నున్నా డు
దివ్వు డాత దే న డు తెలిసి కొలిచె గాని
భావించ కిన్నాళ్ళ దా కా భ్రమ బడె నెప్పుఁడు "చద"

[2-15]

మా ళ వి

గుజ్జాల గట్టని తెరు కొంతకిందినా బార
వెళ్ళ తే గుడు దివిని వెడుకలో నెప్పుఁడు "ప"

సరి పిలు ద రెండు జంట బండికండ్లు
సరుచితో బాదాలు వా పునాగలు
గరిమె బాపులు రెండు గాడ్పున పగ్గములు
దొరయ్యె దేవ రథము దొరెకో నెప్పుఁడు "గుజ్జ"

పంచ మహా భూతములు పంచమన్న కోకలు

పంచల చేతులు రెండు బలు దిక్కులు

మించైన శిరసే మే దమన్న ఊరుము

పంచేంద్రియ రథము పలపి తో జీవుఁడు “గుజ్జ”

పాప పుణ్యములు రెండు పక్కనున్న చెలులు

తోపుల యున్న పావాలు దొంట్లు రెడ్డు

పెద్ద వీధుల సోగ

గొప్పగ శ్రీ వెంకటేశు [illegible]

[illegible]

కాపాడ నీరథము గలుచ జీవి జీవుడు [illegible] [2-140]

-రామక్రియ-

ఇంకా నా దైవమా యుల వెక్కిదమ్మయను “ప”

కొంకి తెంచి మడి గొండ కుబుసే కాదా

ఇకాని నే దాసులు బ్రహ్మాదులఁగొల్చుమని

లోకులఁ గొల్చితే వారు లోలేనమ్మరా

[illegible] లుండు తేని లోకులాల వెంట లో

అకడ పురుషార్థము నందునా జీవుఁడు “ఇంకా”

దేవుడికఁ గరు ఫలము వాల్చమని పట్టెఁడికి

నమ్మిక చేయి దాఁచితే నవ్వదా అది

కమ్మ శిరసుండగా వొక్కాల సేవదెఁతో

సమ్మతి నెందరి లోన జాదినా జీవుఁడు “ఇంకా”

సారెకు మాయా ప్రపంచమునకు లోనుగాక
వారులకు లోన్నె త నమ్మరా వారు
యీ రీతి శ్రీవేంకటేశ ఋషిటన శరణని
కోరుమండి కన వేరఁ గోరినా జీవుఁడు "ఇంకా"

[3-175]

-రామక్రియ-

ఎలికి వెందరికి యీ దేహ భూమి నేది
మేలు అన్ని మాట్ను పెట్టి పెంపరాదా జీవుఁడ "ఎ"
వెలిఁబడ్డ యింద్రియాల వెలయిలోనెకి దిద్ది
కొలుపులు సేయుము కొనరాదా
కలఁచెడిలో లోని కామాది శత్రువుల
వెళకన కడ్డ పెట్టియించ రాదా జీవుఁడ "ఎలి"
అడ్డి పరుపు దోలిన అసలనే గుణ్ణముల
గడ్డిగ లో లాయమునఁ గట్టుకోరాదా
వొడ్డి యెదుట పోఁజూల్చె వుండిన భోగములను
మొడ్డి యంతరాత్మకిచ్చి మెుక్కురాదా జీవుఁడ "ఎలి"
పంపువెడ్డి దండంపిన బలు న వుదోళ్ళాల
గుంపు గూర్చి ముక్కి చూరగొనరాదా

ఇంపుల శ్రీ వేంకటేశు డితఁడే సర్వకర్త
సొంపుగ భావించ చక్క జూడ రాదా జీవుఁడ "పరి"

[3-217]

సామంతం

నారాయణుఁడ నీ నామము మంత్రించి వేసి
పారది యీ జంతువుల భ్రమ విడిపించవే "ప"

మదన భూతము సోఁకి మగువలు బురుషులు
అదన వెరిదల్లి యుంగ వెుఱలి
పెదవి నెత్తురు వర్రి పెనఁగొళ్ళఁ జెందుకొంటా
కొదలు కత్తి కలమఁ గూసేరు జీవులు "నార"

పంచభూతములు సోఁకి భ్రమసి యజ్ఞానులై
పొంచి పాయములు వమ్ముఁ జేసుకొంటాను
అంచెల నడి పురుషుండు నిందు గుఱియును
యించి ధనము పిశాచాలిమ్మిరి జీవులు "నార"

తమితోడ మాయ భూతము సోఁకి యహాజారి
యిమ్మకలుఁ బోలు నరారిరుపు వేసి
నెమకి శ్రీ వేంకటేశ నిన్నుఁ జేరకున్నన
తమముఁదాఁ బొరఁగరింతరాఁ జూడు జీవులు "నార"

[3-494]

2) <u>మనసా:</u>

-ఆహిరి-

ఎండలోని నీడ యీ మనసు
పండుగాయ సేయఁ బని లేదు మనసు "ప"

వాన చేతకముల వలె నాయ మనసు
గాలి బట్టిన బెంక గాలిమాయ మనసు
మావ తెక్కిన కోల మాత మాయ మనసు
తేనె లోపలి యీగ తెలుఁగాయ మనసు "ఎండ"

గడిరాజు బదుకాయ కడలేని మనసు
నడివీధి పెసరాయనదు వెన్నెన మనసు
గడకు గట్టిన పాత గతి దోచె మనసు
అడవిలోపలి కంబవెన్నె తోచె మనసు "ఎండ"

తెరువు చూపిన జాడ దిరుగు నీమనసు
మరుగ జేసిన చోట మరుగునే మనసు
తిరువేంకటేశుని దిక్కైన మనసు
సిరిగలిగిన చోటఁ జేరు నీ మనసు "ఎండ"

(1-337)

- దేసాక్షి -

భావము లోన బాహ్యమునందును

గోవింద గోవింద యని కొలువవో మనసా "ప"

హరి యవతారములే యఖిల దేవతలు

హరిలోనివే బ్రహ్మాండములు

హరినామములే అన్ని మంత్రములు

హరి హరి హరి యనవో మనసా "భావ"

విష్ణుని మహిమలే విహిత కర్మములు

విష్ణుని పొగడే వేదములు

విష్ణు డొక్కడే విశ్వాంతరాత్ముడు

విష్ణు విష్ణువని వెదకవో మనసా "భావ"

అచ్యుతు డితడే ఆదియు నంత్యము

అచ్యుతుండే యసురాంతకుడు

అచ్యుతుడు శ్రీ వేంకటాద్రిమీద నిదె

అచ్యుత యచ్యుత శరణనవో మనసా "భావ"

<u>సంసారము:</u>

-శ్రీరాగం-

ఇదివో సంసారమెంత సుఖమో కాని

తుదలేని దుఃఖమను తొడవు గడియించె "ప"

పదివేల యోనులను పాతకులు దమ్ము దెమ్మి

కాయపు సుఖంబునకు గూర్చి గాను

మించి కామంబనెడి మే టి తపయుండు జని
యించి దురిత ధనమెల్ల గడియించె "ఇది"

హాయనని యిది మహాపాతకుడు తను దెచ్చె
మాయంపు సుఖమునకు మరుప గాను
పాయగపు మోహ మనసుతడె చి గుణమెల్ల
బోయి యీ నరక మనుపురము గడియించె "ఇది"

అతిశయుండగు వేంకటాద్రి శుడను మహో
పాతు డు చిత్తములోన నెనయ గాను
మతి లోపల విరక్తి మగుచు జనియించి యు
పతియయి మోక్ష సంపదలు గడియించె "ఇది"

|| 1-308 ||

మలహరి

ఎన్న డు పక్షము గాదిదె యింద్రియ భోగంబులచే
సన్నము దొడ్డను దో చె సంసార ఫలము "పల్ల"

తిత్తి తో నారండ్లకును దేహము పండ గ బండ గ
చిత్రం బెన్న డు పండగ చెక్కను కసు గాయ
పొత్తుల పుణ్యము బాపము పులుసును క్షీరసమున
సత్తు న సత్తును దో చె సంసార ఫలము "ఎన్న"

వెదవది పుత్రులు పితృల విత్తములలోలో వెలువియు

వీరిది గర్భప్రవృ వారదు పూపిందియిన దిద

తుదనిది సుఖమును దుఃఖము తొలును గింజయి మొదురుకా

చెదురము వలయము తే చే సంసార ఫలంబు "ఎన్న"

వినుకలి చదువుల సదలో వేమరు మా గ గబిడ్డన

ఘన కర్మపు బొగరుడుగదు కమ్మర పులిగాయ్ను

మనమని శ్రీ వేంకటపతికు మహానాచార్యు డు కానుక

చనపున నియ్య గ వెలసెను సంసార ఫలంబు "ఎన్న"

[1-482]

-రామక్రియ-

చవులకుఁ జలి సంసారము

భావము నానాఁటికి పచ్చిది "ప"

ద్విలికము మా సుతంత్రముతో గూఁడి

సాటివోఁ దెన్నఁడు సంసారము

పూవు పిందెవలెఁ బొడమిన్నుమని

యుమల యా రెండు నేకయు "చవు"

పాపముఁ బుణ్యము షే షేఁ గూడు కొని

వాపకింది నెరు సంసారము

రపు మాపువలె రెట్టించి వున్నవి

యు పొద్దు నెరెండు నొకయు "చవు"

మాయ గొంత నిజ మార్గముఁ గొంత

చాయ దప్పదిదె సంసారము

చేయిచ్చి వున్నాఁడు శ్రీ వేంకటేశుఁడు

యీ యెడ నే రెండు నొకయ "మాయ"

[3-105]

<u>త గు లు:</u>

పాడి -

దైవము తోడిదే తన తగులు

తవ్వు దరి యిటి గతి చిక్కనేదు తగులు "ప"

కన్నుల జూచినంతనే కలుగును దగులు

విన్నక మాటలాడితే వెగులా దగులు

పన్నుగా నవ్వితేను పాదు కొను దగులు

యిన్నియు నారకుండితే నేమి లేదు తగులు "దైవ"

వనులొగ్గి విన తోతే ఫిత్తమొల్ల దగులు

అనుక సహవాసాన నంటుకొను దగులు

పూని లోకుల పొందుల పొదిగొను తగులు

యీనాన నారకుండితే వెళ్ళిగియదా తగులు "దైవ"

కరుణించి యిమ్మినా గట్టియవును దగులు

దొరకవాన వింటితే తొడరును తగులు

ధరణి శ్రీ వేంకటేశు దలంచి యీ కాంతాన

నిర్మ పూరకుండితే ఎనయదు తగులు "ధవ"

||2-204||

<u>దేహము:</u>

-బౌళి-

ఇంతలోన మెచ్చేది ఇంతలో వోసపోయది

చెంత వలసినట్టు చేసుకొండ ||1|| దేహికి "ప"

నిమిషములోనేది నింగి దిరి గాడేది

జమళి లోను వెలికి సరిదూఁగేది

సమ్మె వుంటే ముందు చాలించి పోతే దొవ్వు

భ్రమవంటిది ప్రాణము పట్టరాదు దేహికి "ఇంత"

నీరు బుగ్గవంటిది నిప్పు కొత్తయైనది

పోరచి పంచ భూతాల పోరుగ్గైనది

తరితేవ తెరుము తెరతుండితే నిలుచు

నారు వంటిది మేను నమ్మరాదు దేహికి "ఇంత"

రప్పు పాప్పు లైనది రెండు పోకాల్చైనది

షి షి శ్రీవేంకటేశు భారమ్మైనది

రూపై దగ్గరి యుండురుమస్మై యెదుట నుండు

తప్పు వంటిది కాలము తెగదెందు దేహికి "ఇంత"

||3-399||

ద్వ వ వా:

-రామక్రియ-

మెచ్చు! మెచ్చుకుంటే మాను, మించి నే నాడక మాన
అచ్చుప నే సూత్రధారి నవధారు దేవ "ప"

వాక్కు డ నే చెప్పుఁడను వాహో వార
పెక్కు బహు రూపాల మెంచి యాడితి
తక్కిన యింద్రియముల తగు వేషము
అక్కజపు విద్య వాఁడ నవధారు దేవ "మెచ్చు"

సూటి కియవకంత వాఁడ జాడవ వార
వేటి సంసారపు బారి విద్యా లాడితి
పాటి నాకర్మమే క్రియా భాషాంగము
కిటువాఁడ వింతే నేను అవధారు దేవ "మెచ్చు"

మేరతో భక్త నే మొఖకు మే ద నాడెను
యీరాని పదవులు యిచ్చితి నాకు
ఆరి తేరి గెలిచితి నవధారు దేవ "మెచ్చు"
చేరి చిత్తగించు మీ శ్రీవేంకటేశ నేఁడు. ॥2-150॥

-శ్రీరవి-

ఎంత పాప కర్మ మాయ యెంత వింత చింతలాయ
వింత వారి తోడి పొందు మనసాయ శివమా "ప"

చూడఁ జూడ గొత్తలాయ చుట్టు మొకడు లేడాయ

వేడఁ బట్టు అలువాయ వేడుకలుడి వోయను

ఱోడు కోడు గూడదాయ చొక్కు దనము మానదాయ

యెడ కడ తలపోత యింత సేసెదె దైవమా "ఎంత"

నేరు లేని యుబు దాట నేర దింతే లోతాయ

వారి వేళ్ళ నే ద డాయ మే దిఁ జేరఁడాయను

తారుమ్మైన అసలుమ్మి తోవ గాని పియదాయ

కోరి రాకపోక చేత కొల్లఁ బోయ గాలము "ఎంత"

తల్లి దండ్రి దాత గురువు తాని య్యైన నాచారి

వల్లభుండు నాకు మేలు వంటి దాయుజన్మము

కల్లగాదు వేంకటేశు ఘనుని పాద సేవనాకు

మెల్ల మాయ నామనసు మోదమాయ దైవమా "ఎంత"

[1-186]

-శ్రీ-

ఏమి వలసిన నిచ్చు నెప్పుడైనను

యెమరక కొలిచిన నీతఁడె దైవము "ఏ"

ఘనముగా నెందరికిఁ గన్ను లిచ్చుఁ గాళ్ళిచ్చు

పని సేయ చేతు లిచ్చు బలియుఁడై

తనుఁ గొలువ మతి చిత్తము లిచ్చు గమనించి

వో నరలోకాన కెల్ల నొక్కఁడే దైవము "ఏమి"

వచ్చిక తను గొలువ మనసిచ్చు మాట లిచ్చు
కుచ్చితము లేని కొడుకుల నిచ్చును
చొచ్చిన చోటే చొచ్చె శుభమిచ్చు సుఖమిచ్చు
విచ్చలు లోకాన కెల్ల నిజమైన దైవము "ఏమి"

పంతమాడి కొలిచిన భాగ్యమిచ్చు ప్రాయమిచ్చు
యింతటి పదవులైన నిచ్చియిచ్చు
వింత వింత విభవాల వేంకటేశుఁ డిదివో
యింత రంగమైన నుండే అరవోరి దైవము "ఏమి"

(1-172)

<u>దే సా ళం</u>

-పాళి-

ఇంతలోన పెంపులేది ఇంతలో పొసపోయిది
చెంత వలసినట్టు చేసుకొంట (?) దేహికి "ఇ"

నిమిషములోనేది నింగిఁ దిరిగాడేది
ఊమెలోను వెలికి సరిదూఁగేది
సున్నై వుండే నందు చాలించి పోఁ బోవు
ధను వంటిది ప్రాణము పట్టరాదు దేహికి "ఇంత"

నెరు బుగ్గ వంటిది నిమ్మకొత్త మైనది

పొరచి పంచ భూతాల పొరుగ్గనది

తరితన తేరును తరకుండిత నిలువు

నారువంటిది మేను నవ్వరాదు దేహికి "ఇంత"

రేపు మాపు లైనది రెండు వెలికాలైనది

పె, షె శ్రీ వేంకటేశు భారమైనది

రూపై దగ్గరి యుండు రూపమై యెదుట నుండు

తిప్పవంటిది కాలము తెగదెందు దేహికి "ఇంత"

(3-399)

<u>బ్రదుకు:</u>

-వరాళి-

ఏమి సేయువార మింకను

అవని వేల పమ్మలాయ బ్రదుకు "ఏ"

దేపనవని యిడి తెరవి యాస

రేపుమాపు బెడ రే చ గా

కొప్పు సేయ గ రాక దురితపు తెరువుల

కాపడకు లోనాయ బ్రదుకు "ఏమి"

వేడుకనెడి పెద్ద విడువని తెరువు

వాడకెపుడు పొద్దు నుండ గా

జోడు విడువ రాక చలు క దేవంబున

కాడికెలకు లోనాయ బ్రదుకు "ఏమి"

వమమ కారుమని యిడి మాయ తర్వు
తిమిరి యెక్కించక తీయు గా
విమల మూరితియైన వేంకటగిరిపతి
అవుర నేరక యరవాయ బదుకు "ఏమి"

|1-250|

-గుండక్రియ-

దేహమిది యొకటే దేవు డ నే నొక( డనే
యీహల రెంట దెప్పర మిదివో నా బదుకు "దే"

రాతిరొక్క లోకము రమ్యపడ గలలోన
పూతల బగ లొక్క లోకము వేగితే
యీతల రెప్పవే మర గిందుకు నందుకు జూడ
యీతల రెంట దెప్పర మిదివో నా బదుకు "దేహ"

సతికాగి లోకటే జన్మనప్పు గా క ర చు
సుత కా గి లోక వేరే సుఖమ్మ తో చు
మతిలోని మర గింత మగుమలే యిద్దరును
ఇతమ్మె రెంట దెప్పర మిదివో నా బదుకు "దేహ"

దైవమా నిన్నాతుమలో దల చియు నందింతు
పూవుల నిన్ను బూజింతు పాయి వెలిని
శ్రీ వేంకటేశ నే సేవలోని మర గింతే
యీవల రెంట దెప్పర మిదివో నా బదుకు "దేహ"

|2-163|

<u>సుఖము:</u>

-కాంబోది-

ఏంది సుఖము మరి యేంది సుఖము మాక
మాట మాత్రమున నటమటమైన సుఖము "ప"

కొనసాగు దురితములె కొండ్లైన సుఖము
తను విచారములలో దాకొన్న సుఖము
పనిలేని యాసలకు బట్టయిన సుఖము
వెనక ముందర జూడ వెరగైన సుఖము "ఏది"

నిందలకు లోనైన నేరుపు సుఖము
బొందికిని లయంబు పుటి కేది సుఖము
కిందుపడి పరుల ముంగిలి గాచు సుఖము
పందివలె తను - దాని బందికేది సుఖము "ఏది"

ధృతి మాలి యిందరికి దీనుఁడగు సుఖము
మతిమాలి భంగములు మాటిపియు సుఖము
పతి వేంకటేశు కృప పగడసినది సుఖము
యితరంబు లన్నియును నే పాటి సుఖము "ఏది"

|1-135|

-ఆహిరి-

ఆసమీద విసుపా |వా| దో కయి
గాసి బరచు తన కపటమే సుఖము "ప"

ప్రకృతి కారణము దాను పరమాత్ముడాతడు
తకపికల్మి నమరియుఁ దనకేల
సకలము నాతఁడు సత్త్వ మాత్మము దాను
నాకటఁ గోరకఁ పూరకుండుటే సుఖము "జాలి"

సేవించఁ దనకుఁగర్మ శ్రీ వేంకటేశుఁ డాతడు
దావతిఁ గర్మపు బాటు తనకేల
శ్రీ విభుఁడాతడు దాను చేతన మాత్రమింత
కేవల మాతని వాఁడై గెలుచుటే సుఖము "జాలి"

[3-132]

<u>మా యు:</u>

-కేదార గౌళ-

పరమాత్ముని నోర బాడుదము యిరు
దరులు గొడ గ దోసి దంచే మాయ "ప"

కొలఁది బ్రహ్మాండపు కుండిన లోన
కులికి జీవులను కొలుమునించి
కలికి దురాశాపురో కలి వేసి
తలఁచి తనవులను దంచే మాయ "పర"

తొంగలి రెప్పలు రాత్రులుఁ బగలును
సంగడి కను గవ సరి దిప్పుచు

వెంగలించి వెస వేతలు విసరుము
దంగుడు బియ్యముగా దంచె మాయ "పర"

అనయము దిరు వేంకటాధీశురుని
పనుపడి తనలో బాడుమును
వానరి విన్నాణి శేవులపెడి బియ్యము
తవర నాతనికియ్య దంచె మాయ "పర"

{1-130}

వరాళి

ఏమని పొగడవచ్చు నిటువంటిది నీమాయ
కామించి బ్రహ్మాదులను గప్పినే మాయ "ఏ"

బొమ్మిన రూపులు పెక్కు పడచుల వేసినట్లు
నెమ్మెల నినమమ్మది నే మాయ
తమ్మి వారి వారి రతి తము తమకే తెలియు
నమ్మిగా భోగింపించే దంపతుల నీమాయ "ఏమ"

వంతలాలు నాటి భోగాలు మరునాటికి వింతగా
నెలవు గా దమకించే నీమాయ
వీడువరాని దుఃఖము వెసవిదపోయి తన
వలుపించి నవ్వించే వమోలో నీమాయ "ఏమ"

పట్టరాని జవ్వనము పరసిపోతె మదివొ
నెట్టుకొల్పి వృద్ధ దశ నే మాయ
గట్టిగా శ్రీ వేంకటేశ ఘను డన్న నేదాసుల
పట్టకుండా జేయుము బలిసె నే మాయ "ఏమ"
(2-180)

-దేసాక్షి

సాదెంవి చూప బోత చూచి మనుపు
వాదున దున వెంచె నాపో నే మాయ "ప"

వాక్కుది పదార్థము పూరి వారెల్లా జవిత
గుత్తికశ్చ వింగింది యాస కొలుపు చుండు
ముక్కళియందరిలోని మనసులు వేరు వేరో
వాక్కుటో యు మనవచ్చు నాపోన మాయ "సాదెం"

ధరలో బిడ్డ వాక్కుది తల్లి దండ్రులిద్దరు
తారలింపు వేడుకల్లో తో చుమండు
పెరిగది ప్రియ్యగులు భేదమా అభేదమా
వారుల కేమనవచ్చు నాపోన మాయ "సాదెం"

శ్రీరే వెంకన్నయొక్కడే కొలువే దిద్దరివట
వేరి నిన్ను లుమొల్లుంగ శ్రీవేంకటేశ
మీ రిద్దరు నేకమా మా భావాలు వింతలో
పూరక యుమన వచ్చు నాపోన మాయ "సాదెం"
(2-353)

-శోశి-

నీమాయ కల్లగాదు నిజము దెలియరాదు
కామించి హరి నీ వొక్కడవే నిజము "ప"

పుట్టెది దాకమాయ సరి బుద్ధి దాకమాయ
మమ్ము మెప్పుల సిరులు మాయలో మాయ
వచ్చేదిదాక మాయ పచ్చి పొయ్యేదాక మాయ
కట్టిపెట్టి హరి నీ వొక్కడవే నిజము "నీమా"

పొద్దు వొడచేది మాయ పొద్దు గుంకేదాక మాయ
నిద్దురయు మేల్కనేది నిండు మాయ
వొద్దనే సుఖము మాయ వొగి దుఃఖ మెఱుకమాయ
గద్దరి శ్రీహరి నీ వొక్కడవే నిజము "నీమా"

కూడేది వొక మాయ కూడిపోదాకమాయ
యీడ వెదకితి శ్రీవేంకటేశుడ నీవు
వేడుక నీ శరణంటి విడిపించు నీమాయ
వోడక వెదకితే వొక్కడవే నిజము "నీమా"

[2-438]

-శాశి-

హరి దగ్గరనే వున్నాడుండాంకా మారదు
కురువలోన మగుడు గోవిందు మాయ "ప"

వెనకి పంచేంద్రియపు వెరువు లేదింటికి
మనసనెడి దొకటి మహాప్రవాహము
దినముఁ బారుచునుండు దిగువదువెళ్ళలేదు
తనలోనె తానిగురు దైవమాయ "హరి"

తొలుత పంచభూతాల తోఁట వ్వెదింటికి
కాలమనె యిడె దొక్క కాలువ పారుచునుండు
నేలఁదడియదు నీరు దివియదు
తోలుఁదిత్తికి కొలఁది దొరకొన్నమాయ "హరి"

మట్టి పంచ ప్రాణముల మొలక లేదింటికి
పుట్టుగులన యిటి యిరు పొదరి పారుచునుండు
బెట్టుబెట్టుకె కొలఁది శ్రీ వేంకటేశ్వరుఁడుఁ
వట్టనడుమ నున్నాఁడు నాననేదు మాయ "హరి"

॥ 3-303 ॥

-రామక్రియ-

నేనా గెలువ లేను నీమాయ
శ్రీనాథ నవ్వు సేసే చేతల నీమాయ "నే"

తమకము గడు రేచు తలఁపు ఉబ్బి తలఁచు
నిమిష మూరకుండదు నీమాయ
తిమిరము బుద్ధిఁ గప్పు తెలివల వెంట దిప్పు
అమరి తోడు నీడ అయె చో నీమాయ "నేనా"

పట్టినందు కెల్లా దేసు పాపము చవులు సేసు
నెట్టి [టు?] పిడి కోనేదు నేమారయు
కొట్టు గొన కక్కుయము గోరి మొదలికి దియ్యు
మొట్టు లేదింతింతని మరియు నేమారయు "నేనా"

పలు లంపటాల మనంబు భావజుచే భ్రమయించు
నిలిచిన చోట నెల్లా నే మారయు
మెలుము శ్రీవేంకటేశయిటు నిన్ను గొలువ గా
మలసి పోలసి నన్ను మన్నించె నేమారయు "నేనా"

[3-540]

కన్నడ గౌళ

ష్మవమా నవె యిందు దయదల చటు గాక
కోవమ్ము జీవ్వులెట్టు కోసరు నేమారయు "ప"

పలుమ్ము లందు నెల్ల పాపము పిక్కిలి చవి
బలిమి తపులలోన బాణము తప్ప
యిలషె బాణ్యులలోన నింతవె కడు బాజ్యులు
తల చి చేవులు యిట్టు దా దెరు నేమారయు "ధ్యవ"

తగు చట్టురి కాలలో ధనము చుట్టురికము
జగతి గట్టి కట్టు సంసారము

వగలైన గుణాలలో వైరము నిజగుణము
తగిఁ బ్రాణు లెట్ల గెలిచేరు నీమాయ "ధ్రువ"

తమలో నెమ్మరిక్కైనా తమయారి తమ నేర్చు
తమరు నెక్కడ్క లో చు తక్కువ నరు
నెమకి శ్రీ వేంకటేశ నీదాసులకె కాని
భ్రమసిన జీవులెల్లాఁ బాయరు నీమాయ "ధ్రువ"

|3-551|

-సామంతం-

అణుమాత్రపు దేహ మంత నేను
మణి గద శేషెద మందర గానను "ప"

తగు సంసారపు తరఁగలు నీమాయ
నిగమము లయడలి నీమాయ
పగలు నిద్రలు పుష్ప ఫలములు నీమాయ
గగనపు నీమాయ గడవఁగ వశమా "అణు"

బయలు పందిలి కర్మ బంధములు నీమాయ
నియమపు బినాణి నీమాయ
క్రియ నిసుక పొ తర కల్పాత్తు నీమాయ
జయమంది వెడలఁగ జనులకు వశమా "అణు"

కుల ధనములతో జిగురు గండె నీమాయ

నిలుపు నీవు రగాయు ॥౨॥ నేవూయు
యిలమీతో శ్రీ వేంకటేశ నేదు శరణని
గెలుచేట గాక యిది గెలువ గ వశవా "అణు"
॥3-347॥

-ఆహిరి-

హరి నెఱగ నిపుణ్య మందేరు గాన
దురితాలే దురితాలే దురితాలే సుండే "హ"

దొడ్డ పుణ్యములు సేసి తుదలేని సంపదలు
అడ్డగింపుకొని రాసులగు గురుతు
విడ్డి లేని హరికథ చవిలే కుండిన నిట్టి
గొడ్డేర గొడ్డేర గొడ్డేర సుండే "హరి"

వలెనని మే వెట్టి వడిఁ జేసి కైవల్య
మలమే చేతికి లోనగు గురుతు
తల పు వైష్ణవ భక్తి దాసుల కుండిన నంతా
అలయికే అలయికే అలయికే సుండే "హరి"

తరమైన తీర్థాలు దిరిగి యందరిలోన
ధర బుణ్యుఁ డవుట యింతకు గురుతు
తిరు వేంకటపతి దెలియకుండిన నంతా
విరసాలే విరసాలే విరసాలే సుండే "హరి"
॥1-219॥

-దేసాక్షి

నమ్మలేము కానలేము నరులాల మన వింతే

నమ్మితివి యలే వాడు సర్వేశుడే సుండీ "ప"

కంటికి గంటి రెప్ప కాచుక వుండే న యట్లు

వొంటి దేహమెల్లా మోద్చు కొన్నట్లు

అంటుక దేహి నెపొద్దు అంతరాత్మయ్యి వుండీ

జంటయి కాచుకున్నా డు సర్వే శుడే సుండీ "నమ్మ"

చీకటి నోటికి గడిచేయు కొంటువ వచ్చినట్లు

ఆ కటికి గుక్కిళ్ళు ఆసయినట్లు

నీ కల జంతువులకు వెలుపలలోన నుండి

సా కు చున్నా డిదివో సర్వే శుడే సుండీ "నమ్మ"

తను దేహమెంతైనా తానే యిపయి పెంచినట్లు

తెమలి పాజ విమ్మిటా దీపయినట్లు

అమరిన భోగ మొకాల్కడిగిన వారికి చ్చే

సము డు శ్రీ వేంకటాద్రి సర్వేశుడే సుండీ "నమ్మ"

[2-96]

పాడి -

చూచే చూపొకటి సూటి గురి యొకటి

తాచి రెండు నొకట్నేత ధ్యానము సుండీ "ప"

యెనగ దలచితే యెనగ్గా పొడ చూపు
మానవు దల చిన నద్భుమాన పొడచూపు
పూని పెద్దకొండ దలపోయ గొండ్లై పొడచూపు
తాన మనోగోచరుండు దైవము సుండీ "చూచే"

బట్ట బయలు దలచిన బయలై పొడచూపు
అబ్ధి యంబుధి దలచిన నంబుధియై పొడచూపు
పట్టణము దలచిన పట్టణమై పొడచూపు
తట్టి మనోగోచరుడు దైవము సుండీ "చూచే"

శ్రీ వేంకటాద్రి మీంది శ్రీపతిం దలచి తేను
శ్రీ వేంకటాద్రి మీంది శ్రీ పతై పొడ చూపు
భావము జీవాత్మ ప్రత్యక్షము పరమాత్మ
తావు మనో గోచరుండు దైవము సుండీ "చూచే"

||2-141||

-లలిత-

శ్రీపతి యీత డుండగా చిక్కిన వారి నమ్ముట
తపని మమ్మల మీంది తెవ నాకుట సుండీ "ప"

తలచి నంతటి లోనె దైవ మెదుట గలడు
కొలువ నేరని యట్టి కొరతె కాని
ఇల నరుల గొలుచు చిందో కోకలు వేసి

బలు కొక్కెరలు వెంట బారాడుట సుండే "శ్రీప"

శరణన్న మాత్రమున సకల వరము లిచ్చు

నిరతి మరచినట్టి నరము కాని

హరి నితరోపాయాన బోరుట గాజు బాస

గరిమ మాణికమంటూ గట్టుకొంట సుండే "శ్రీప"

చేత మొక్కితే జాలు శ్రీ వేంకటేశుఁడు గాచు

కాతరాన సేవించని కడమ కాని

యీతల నిదిమాని మరెన్ని పుణ్యాలు సేసినా

రతి నడచి గాసిన రిత్త వెన్నెల సుండే "శ్రీప"

[3-169]

-దేసాక్షి-

అల్పనాడే యీదెర గ వెన్నతిమిగాని

యిప్పిడె దేవుని కృప యీడ నున్నది సుండే "ప"

చేరువనే మోక్షము శ్రీహరి భక్తికిని

ధారుణి గర్వమునకే దవ్వుగాని

యీరీతి నింద్రియముల నియమకంటే దా టిన

తీరముగాదు జ్ఞానపుతోవ వున్నది సుండి "అల"

ధర జేతిది వైకుంఠమంతని దాస్యమునకు

పరధర్మముల కగపడదు గాని

అరుదైన యాసల అయము వొడిచి తన
అరసి యాకంత గుండా నందవచ్చు( జుండే "అల"

తల పులో దక్కు వుక్కి, తగు శరణాగతి?
శిలుగు బాణవములకు( జిక్కుదుగాని
వెలిసి శ్రీవేంకటేశు తిరు మంత్రము నాలిక
బలికి నాడన దివ్యపద మబ్బు జుండి "అల"

{3-399}

# ఉపయుక్త గ్రంథ సూచి

## -: ఉపయుక్త గ్రంథ సూచిక :-

1) అన్నమాచార్యులు తాళ్ళపాక : తాళ్ళపాక వారి పద సాహిత్యము,
ఆధ్యాత్మ సంకీర్తనలు,
సంపుటాలు -
తి.తి.దే., తిరుపతి.

2) అప్పలస్వామి పురిపండ (సంపా) : సారంగపాణి పదములు,
ప్రాచీన గ్రంథావళి,
సరస్వతి పవర్ ప్రెస్,
రాజమండ్రి.

3) ఆంజనేయులు తాళ్ళూరి : రామదాసు,
తెలుగు వైతాళికులు,
తెలుగు విశ్వవిద్యాలయం,
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాదు.

4) ఎల్లోరా (గొడవర్తి భాస్కరరావు) : మధుర కవితలు,
విజయపబ్లిషింగ్ కంపెనీ
విజయవాడ -2.

5) కామేశ్వర రావు ఇలపావులూరి : త్యాగయ్య
తెలుగు వైతాళికులు,
తెలుగు విశ్వవిద్యాలయం,
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాదు.

6) గంగప్ప. ఎస్. : తెలుగులో పదకవిత,
ఎస్. పార్వతమ్మ,
శశి ప్రచురణలు,
సి.73, శ్రీనివాసనగర్,
గుంటూరు.

7) గంగప్ప. ఎస్. : సారంగపాణి పదసాహిత్యము,
శశి ప్రచురణలు,
సి.73, శ్రీనివాస నగర్,
గుంటూరు.

8) చిన్నన్న తాళ్ళపాక : అన్నమాచార్య చరిత్రము,
తి.తి.దే.,
తిరుపతి.

9) జగన్నాథరావు మంచాళ : రామదాసు కీర్తనలు,
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ
ప్రచురణలు,
కళాభవన్, హైదరాబాదు.

10) నన్నె చోడుడు : కుమార సంభవం

11) నారాయణరెడ్డి.సి : ఆధునికాంధ్ర కవిత్వము
సంప్రదాయములు - ప్రయోగములు.

12) నాగయ్య. జి : తెలుగు సాహిత్య సమీక్ష।
జి. లక్ష్మమ్మ, 18-1-699,
భవానీ నగర్
తిరుపతి-1.

13) పురుషోత్తం వాడేపు (సంపా) : త్యాగరాజ కీర్తనలు,
1, 3, 4, 6 సంపుటాలు,
తి.తి.దే,
తిరుపతి.

14) పోతన : భాగవతం

15) బాలకృష్ణ రెడ్డి. ఎన్ : జానపద పారమార్థిక గేయసాహిత్యం,
ఇ. శారద,
చైతన్య ప్రచురణలు,
ఎ.68, శ్రీశైలం ప్రాజెక్టు,
కర్నూలు జిల్లా.

16) రజనీకాంతరావు బాలాంత్రపు : ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము,
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరు రోడ్డు,
విజయవాడ - 2.

17) రఘుమారెడ్డి. ఎ : పల్లె పదాలు ప్రజాజీవనము

18) రామరాజు. బి : తెలుగు జానపద సాహిత్యము,
జానపద విజ్ఞాన ప్రచురణలు,
1-8-117/2, చిక్కడపల్లి,
హైదరాబాదు.

19) రామరాజు. బి (సంపా) : త్రివేణి,
శ్రీపాదగోపాల కృష్ణమూర్తి (సంపా) : ఆంధ్రదేశ జానపద గేయములు,
తెలుగు విశ్వవిద్యాలయం.

20) రాజమహల్ వారి కన్నెకంటి : పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి,
తెలుగు వైతాళికులు,
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాదు.

21) లీలావతమ్మ. హిమా : అన్నమాచార్యుల సంకీర్తనలో
జానపద గేయ ఫణితులు.
హిమా పబ్లికేషన్స్.

22) శ్రీనాథుడు : భీమ ఖండం.

23) సంగమేశం మొదల్యారి : అనుమాచార్య సాహిత కౌముది
తి.తి.దే. ప్రచురణలు.
తిరుపతి. 1981.

24) సర్వోత్తమరావ్. కె. : అన్నమయ్య - త్యాగయ్య,
పారిజాత ప్రచురణలు,
6-7-554, శ్రీపురం కాలనీ,
తిరుపతి.

25) సాంబశివరావు గుమ్మా : అన్నమాచార్య సంకీర్తనములలోని వర్ణనలు,
శశికళ, పత్రులకు
కళాసుషమా ప్రచురణలు,
భారతి నగర్,
విజయవాడ -8.

26) సీతాపతిరావు. వి.వి. : అన్నమాచార్యుల అమృత వర్షిణి,
అన్నమాచార్య ట్రస్టు,
1-1-214/ఎ, చిక్కడపల్లి,
హైదరాబాదు.

27) సుందరం ఆర్వియస్ : ఆంధ్రుల జానపద విజ్ఞానం,
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ,
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాద్.

28) సోమనాథుడు పాల్కురికి : పండితారాధ్య చరిత్ర.

-: ని ఘం టు వు లు :-

1) సీతారామాచార్యులు బహుజనపల్లి : శబ్దరత్నాకరము,
Asian Educational Services
NEW DELHI. (1989)

2) శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు : తెలుగు విశ్వవిద్యాలయం,
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాద్.

## II. వ్యాసాలు

1) రావూరెడ్డి, రవణ్ణ్యారి : కవికోకిల గ్రంథావళి - 4వ్యాసములు.

## III. అముద్రిత గ్రంథాలు

1) విజయవల్లి, దవి వేములకొండ : అన్నమాచార్యుల ఆధ్యాత్మ సంకీర్తనలో ఆత్మ నివేదన, ఎం.ఫిల్. డిగ్రీ కోసం. తెలుగు విశ్వవిద్యాలయానికి సమర్పించబడిన సిద్ధాంత వ్యాసం. 1988.